తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM నిజామాబాద్ : fb.com/vaartha Digital

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

10-2-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 10 పేజీలు: 10+4 వెల: 6.50




SHOWROOM: TELANGANA: RENAULT NIZAMABAD Ph: 9311700672.



పాట్నాలో సోమవారం బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ని గజమాలతో సన్మానిస్తున్న బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి

## 2 శాతం డిఏ పెంపు

>> 2026 నుండి అమలులోకి వస్తుంది. మార్చి నెల జీతంతో పాటు జనవరి, ఫిబ్రవరి నెలల బకాయిలు కూడా ఉద్యోగుల ఖాతాల్లో జమ కానున్నాయి. ఒక ఉద్యోగి కనీస వేతనం రూ. 50,000 అనుకుంటే, ఇప్పటివరకు 58 శాతం డీఏ కింద రూ. 29,000 పొందుతున్నారు. ఇప్పుడు అది 60 శాతానికి చేరడంతో ఆ మొత్తం రూ. 30,000 అవుతుంది. అంటే నెలకు రూ. 1,000 అదనంగా లబ్ధి చేకూరుతుంది. అరియర్స్ కూడా తోడవ్వడంతో హోలీ లోపే ఉద్యోగుల చేతికి భారీ నగదు అందనుంది. 7వ వేతన సంఘం గడువు ముగిసిన నేపథ్యంలో, ఈ డీఏ పెంపు ప్రాధాన్యత సంతరించుకుంది. త్వరలో ఏర్పాటు కానున్న 8వ వేతన సంఘం ద్వారా ఈ డీఏను బేసిక్ జీతంలో విలీనం చేసే అవకాశం ఉంది.

## 13మందిపై బిజెపి వేటు

>> వెలువడిన సోమవారం నుండి వారం రోజులోపు వేటుపడిన వారంతా తమ ప్రవర్తనపై రాష్ట్ర పార్టీకి వివరణ ఇవ్వాలని రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ కన్వీనర్ రవీందర్ విశ్వనాథ్ ఆదేశించారు.

## భారీ పోలీసు బందోబస్తు

>> గ్రేటర్ పరిధిలో లేని జిల్లాలే కావడం గమనార్హం. ఎన్నిక ల్లో ఎక్కడా దొంగ ఓట్లు పోలవకుండా చూడాలని క్షేత్రస్థాయి అధికారులను ఉన్నతాధికారులు ఆదేశించారు. ఎన్నికల్లో ఎక్కడా అక్రమాలు జరగకుం డా చూడాలని, ఓటర్ల నుంచి, ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని వారు ఆదేశించారు. నిబంధనల ప్రకారం పోలీసులు ఎన్నికల విధులను కఠినంగా నిర్వహించాలని, ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తగా వుండాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఎ న్నికల సందర్భంగా ఏ పార్టీ కూడా ఓటర్లను ప్రభావితం చేయకుండా చూడాలని, ఎక్కడా మద్యం పంపిణీ జరగకుండా చూడాలని, అక్రమ ఆయు ధాలపై కఠినంగా వుండాలని, లైసెన్స్ ఆయుధాలను పోలీసు స్టేషన్లలో సరెండర్ చేయని వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికా రులు ఆదేశించారు. పోలింగ్ తరువాత బ్యాలెట్ పత్రాలను కౌంటింగ్ కేంద్రాలకు తరలించే క్రమంలో కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని, ఈ నెల 13వ తేదీన కౌంటింగ్ వుండడంతో అప్పటి వరకు బందోబస్తు వుండాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. పోలింగ్ జరిగే సమయంలో రాజకీయ నాయకులు పరిమితికి మించి వాహనాలను వాడితే వెంటనే జప్తు చేయాలని, కౌంటింగ్ జరిగే కేంద్రాల వద్ద కూడా ఆయా పార్టీల నాయకుల హ డావిడి, హంగామా లేకుండా చూడాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఎన్నికల్లో గెలుపొందిన వారు బాణాసంచా కాల్చడం వంటివి చేయకుండా చూడాలని, సమస్యాత్మక గ్రామాలలో ఫలితాల తరువాత ఎలాంటి రాజకీయ గొడవలు లేకుండా ముందుగానే బందోబస్తు ఏర్పాటు చేయాలని ఉన్న తాధికారులు ఆదేశించారు. ఇదిలావుండగా ఎన్నికలు జరిగే ప్రాంతాలలో మంగళ, బుధవారాల్లో కల్లు దుకాణాలు, మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు మూసి వేయా లని పోలీసు, అబా ్కరీ అధికారులు ఆదేశించారు. దీంతో పాటు ఈ ప్రాంతంలో ఒకవేళ మిలటరీ క్యాన్‌టీలు వుంటే వాటిని కూడా మూసి వేయా లని ఆదేశించారు. కౌంటింగ్ జరిగే 13వ తేదీన కూడా వీటిని మూసివేస్తారు.

## ఇక జోరుగా 'తాయిలాలు'!

>> అలాగే 742 మంది జోనల్ అధికారులు, 279 ఫ్లయింగ్ స్క్వాడ్, 381 స్క్వాడ్ బృందాలు,1,370 రిటర్నింగ్ అధికారులు, 1,547 ఏఆర్‌వోలు, 9వేల 560 పోలింగ్ అధికారులు, 31 వేల 428 మంది సిబ్బందిని నియమించి శిక్షణ ఇచ్చారు. మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ సంస్థల ఎన్నికల కోసం సుమారు 25 వేల మంది పోలీసు సిబ్బందిని సిద్ధం చేశారు. పోలీసులతో పాటు ఎక్సైజ్, ఫారెస్టు సిబ్బందిని భద్రతలో వినియోగించనున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల నుంచి వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశారు. ఎక్కడైనా రీపోలింగ్ అవసరమైతే మరుసటి రోజున నిర్వహిస్తారు. ఈనెల 13వ తేదీ ఉదయం 8 గంటల నుంచి ఓట్లు లెక్కించి ఫలితాలను ప్రకటిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 2982 వార్డుల్లో 12,930 మంది భవితవ్యం తేలనుంది. రాష్ట్రవ్యాప్తంగా 22,519 మంది అభ్యర్థులు 29,742 నామినేషన్లు వేశారు. అయితే నామినేషన్ల పరిశీలన, ఉపసంహారణ తర్వాత 12,944 మంది బరిలో మిగిలారు. అందులో రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది మున్సిపాల్టీలు, రెండు కార్పొరేషన్లలో 14 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పన్నెండు మంది కాంగ్రెస్ ఇద్దరు బీఆర్‌ఎస్ అభ్యర్థులు ఏకగ్రీవాలు సాధించారు. కోదాడ మున్సిపాల్టీలో ముగ్గురు వికారాబాద్‌లో ఇద్దరు ఎన్నిక లేకుండానే కౌన్సిలర్లయ్యారు. మహబూబ్‌నగర్, కరీంనగర్ కార్పొరేషన్‌లలో ఒకరు చొప్పున ఏకగ్రీవమయ్యారు. ఆలంపూర్, వికారాబాద్ మున్సిపాల్టీల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులు గెలవగా మిగతా 12 చోట్ల కాంగ్రెస్ నాయకులకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లలోని 2,996 వార్డుల్లో కాంగ్రెస్ 2,948, బీఆర్‌ఎస్ 2,634, బీజేపీ 2,634 వార్డుల్లో పోటీలో ఉంది. రాష్ట్రంలోని అన్ని వార్డుల్లో కలిపి 2,786 మంది ఇండిపెండెంట్లు బరిలో నిలిచారు. ఆమ్ ఆద్మీ పార్టీ 38, బీఎస్పీ 213, సీపీఎం 128, ఎంఐఎం 282, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ 288, సీపీఐ 168, జనసేన 332 స్థానాల్లో పోటీలో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు యాభైరెండున్నర లక్షల మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో పురుషుల కంటే మహిళ ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. 32 జిల్లాల్లోని 7 కార్పొరేషన్లు, 116 కార్పొరేషన్లలోని 2,996 వార్డుల్లో కలిపి పురుష ఓటర్లు 25 లక్షల62 వేల 369 ఉండగా మహిళలు 26లక్షల 80వేల 014 మంది, థర్డ్‌జెండర్లు 640 ఓటర్లు ఉన్నట్లు ఎస్ఈసీ వెల్లడించింది. మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో 52 లక్షల 43,023 మంది ఓటర్లు ఉన్నారు.

## ఎన్నికల జిల్లాల్లో స్కూళ్లకు సెలవులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి9:** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పలు జిల్లాల్లో ఈ వారంలో నాలుగు రోజులు సెలవులు ఉండనున్నాయి. ఈ నెల 11న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ జరిగే ప్రాంతాల్లో సెలవులు ప్రకటించాలని ఇప్పటికే అధికారులు ఆదేశాలు జారీ చేశారు. లెక్కింపు రోజైన 13వ తేదీన కూడా ఆయా స్కూళ్లు, కార్యాలయాలకు సెలవు ఉండనుంది. మరుసటి రోజు రెండో శనివారం కాగా, తదుపరి ఆదివారం కావడంతో వరుసగా నాలుగు రోజులు సెలవులు రానున్నాయి.

### భారత్- సీషెల్స్ బంధం
## మరింత బలోపేతం

>> పూర్తి సభ్యదేశంగా స్వాగతించారు. దీని వల్ల హిందూ మహాసముద్రంలో శాంతి, స్థిరత్వం మరింత బలపడుతుందని అభిప్రాయ పడ్డారు. భారత్- సెషెల్స్ భాగస్వామ్యానికి మార్గదర్శకం ప్రజల మధ్య సంబంధాలే ఇరు దేశాల బలమని మోదీ అన్నారు. సెషెల్స్‌లో నివసిస్తున్న భారతీయులు అక్కడి సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. తరతరాలుగా స్నేహబంధాన్ని వారు మరింత బలపరుస్తున్నారని తెలిపారు. అ సందర్భంగా సెషెల్స్‌కు 175 మిలియన్ డాలర్ల ఆర్థిక ప్యాకేజీని ప్రధాని మోడీ ప్రకటిం చారు. ఈ ప్యాకేజీ ద్వారా సామాజిక గృహ నిర్మాణం, ఈమొబిలిటీ, వృత్తి శిక్షణ, ఆరోగ్య సేవలు,రక్షణ, సముద్ర భద్రత రంగాల్లో ప్రాజె క్టులు అమలు చేయనున్నట్లు ప్రధాని వివరిం చారు.ప్రధాని మోడీతో భేటీకి ముందు సెషె ల్స్ అధ్యక్షుడు హెర్మినీ రాజ్‌ఘాట్‌ని సంద ర్శించి మహాత్మ గాంధీకి నివాళి అర్పించారు.

## మీ సంగతి తేలుస్తా!

>> కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు.

ప్రచార పర్వంలో ప్రత్యర్థుల తీరుపై మంత్రి నిప్పులు చెరిగారు. "ఎవరైనా కారుకూతలు కూస్తే చట్టరీత్యా ఉక్కుపాదం మోపుతాం. మీ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరు. మీ దందాలకు, దౌర్జన్యాలకు ప్రజలు ఈ ఎన్నికలతో ఫుల్ స్టాప్ పెట్టబోతున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలి.. అశాంతి సృష్టించాలని చూస్తే ఉక్కుపాదం మోపుతాం" అని స్పష్టం చేశారు.రంగురంగుల కండువాలు వేసుకుని వస్తున్న నాయకులను మంత్రి సూటిగా నిలదీశారు. "అభివృద్ధి చేయాలంటే ప్రభుత్వ సాయం ఉండాలి. అధికారంలో ఉన్న మేమే పనులు చేయగలం. ఏ అధికారం ఉందని మీరు మేలు చేస్తామంటూ ప్రజల వద్దకు వస్తున్నారు? పదేళ్లు అధికారంలో ఉన్న ఆ ఖిదొరఖిలకు పేదలకు ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం లేదు" అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్త రేషన్ కార్డులు, హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు వంటి ఎన్నో సంక్షేమ ఫలాలను అందించామని గుర్తుచేశారు.

### వారం - వర్జ్యం

10-02-2026, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, కృష్ణపక్షం, ధనిష్ఠ కార్తె
అష్టమి ఉ7.27
విశాఖ ఉ.7.55
వర్జ్యం : మ.12.24-2.12
దు.ఉ.8.55-9.41, 2) రా.10.46-11.32
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం :** కోర్టు వ్యవహారములు, రాజకీయ వ్యవహారములు అనుకూలము. శుభ కార్యాలకు హాజరవుతారు.శ్రమ అధికం.

**వృషభం:** కుటుంబములోని వారి ఆరోగ్య విషయమై ప్రత్యేక శ్రద్ధ కనబరచవలసి ఉంటుంది.క్రయ విక్రయాలలో లాభాలు.

**మిథునం:** ఏదైనా ఒక విషయాన్ని అమలు పరిచే ముందు పూర్వాపరాల పూర్తిగా తెలుసుకొని రంగంలోకి దిగండి.

**కర్కాటకం:**నిర్మాణాత్మకమైన నిర్ణయాలను అమలుచేయుటకు తగిన వ్యక్తులను కలుస్తారు.నూతన విద్యావకాశాలు కలవు.

**సింహం:** వెనువెంటనే కాకపోయినా మీ నిజాయితీ, శ్రమ గుర్తింపుకు వస్తాయి. విందు, వినోదాలు.ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం.

**కన్య :** వ్యాపార పరముగా చెప్పుకోదగిన లాభాలు రాకపోయినా నష్టాలు వుండవు. ఇతరుల విషయంలో జోక్యం వద్దు.

**తుల :**ఆర్థిక సర్దుబాటులో మీ వ్యూహాలు ఫలిస్తాయి. ప్రజానంబంధాలు మెరుగుపడుతాయి..శ్రమ అధికం.

**వృశ్చికం:**తనఖాలలో ఉంచిన డాక్యుమెంట్లను విడుదల చేసుకుంటారు. ఇతరుకు సాయం అందిస్తారు.

**ధనుస్సు:** వీసా, పాస్పోర్ట్ అంశాలు కలిసి వస్తాయి. రాజకీయ విభేదములకు ఆస్కార మున్నది జాగ్రత్త.ఖర్చులు అధికంగా ఉంటాయి.

**మకరం:**స్వంత విషయాలలో ఇతరుల జోక్యమును రానీయకండి. ప్రముఖులతో పరిచయాలు.కొత్త మిత్రులు పరిచయమవుతారు.

**కుంభం:** పంచాయితీలు మధ్యవర్తిత్వములు చోటుచేసుకుంటాయి. నష్టం రావలసిన చోట నష్టం రాదు.క్రయ విక్రయాలలో లాభాలు.

**మీనం :** వ్యతిరేక వాతావరణంలో అనుకూల ఫలితాలు సాధించడానికి విశేషంగా కృషి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# భవిష్యత్ దృష్టితో ఓటు వేయండి

>> ప్రజలు 50 మంది బిజెపి కార్పొరేటర్లను గెలిపించారని, ఎన్నికలయ్యాక అడిగితే వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాట మార్చారని, సత్రం భోజనానికి నెల్లూరు పెద్దారెడ్డి రెకమెండేషన్ ఇచ్చినట్లు బండి సంజయ్ తీరు ఉందని విమర్శించారు.కేంద్రం నుంచి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఇది తెలంగాణ ప్రజలను,ఓటర్లను అవమానించడం కాదా? అని ప్రశ్నించారు. కేంద్రం నుంచి ఏ మంత్రి వచ్చినా లక్షల కోట్లు మంజూరు చేశామని చెబుతున్నారు, తెలంగాణ నుంచి కేంద్రానికి పన్నుల రూపంలో చెల్లించిన వాటానే రాష్ట్రానికి ఇస్తున్నారు రాష్ట్రం నుంచి కేంద్రానికి రూ.1 ఇస్తే..42 పైసలే తెలంగాణకు ఇస్తున్నారు అని చెప్పారు. కర్ణాటకకు 16 పైసలు, తమిళనాడుకు 26 పైసలు ఇస్తున్నారు కేరళకు 49 పైసలు మాత్రమే ఇస్తున్నారు దక్షి ణాది రాష్ట్రాలకు బీజేపీ తీరని అన్యాయం చేస్తోందని, మనకు రావాల్సిన వాటా ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని లెక్కలు చెబుతున్నాయన్నారు. ఉత్తరాది రాష్ట్రాలలో బీహార్ ఒక్క రూపాయి పన్ను చెల్లిస్తే రూ.6.6 పైసలు, మధ్యప్రదేశ్ కు 2 రూపాయల 9 పైసలు యూపీకి 2 రూపాయల 90 పైసలు కేంద్రం తిరిగి చెల్లిస్తుందని విమర్శించారు. కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిని అడుగుతున్నా.. ఈ వివక్షపై మోదీని కానీ, కేంద్ర ప్రభుత్వాన్నిగానీ, నీతి అయోగ్‌ను ఏ రోజైనా మీరు అడిగారా? అని ప్రశ్నించారు. అది వదిలేసి తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టినట్లుగా మాట్లాడటం మీకు న్యాయమా? రాజ్యాంగబద్ధంగా ఆటో మోడ్ లో రాష్ట్రాలకు వచ్చే నిధులు అవే వస్తాయి దీనికి వీళ్ల చేసిందేం లేదు.. వీళ్ల రికమెండేషన్లు అవసరం లేదు అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ విచక్షణ అధికారంతో తెలంగాణకు ఏ ఒక్కటీ ఇవ్వలేదు ఏ ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురాలేదు మూసీకి అదనంగా గ్రాంటు తీసుకురాలేదు మెట్రోకు నిధులు తీసుకురాలేదు సమ్మక్క సారక్క జాతరకు ప్రత్యేక నిధులు తేలేదు అని పేర్కొన్నారు. తెలంగాణకు కేటాయించిన సెమీకండక్టర్ ప్రాజెక్ట్‌ను చివరి నిమిషంలో ప్రధాని నరేంద్ర మోడీ ఒత్తిడితో పొరుగునున్న ఆంధ్రప్రదేశ్‌కు తరలించారంటూ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి,బండి సంజయ్‌లపై సిఎం రేవంత్ నిప్పులు చెరిగారు. పన్నెండేళ్లలో రాష్ట్రానికి ప్రత్యేకంగా ఏదైనా నిధులు తెచ్చారా? కనీసం మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలకు నిధులు తెచ్చారా అని ప్రశ్నించారు.వరంగల్ ఎయిర్ పోర్టు భూసేకరణ నిధులు కూడా రాష్ట్రం నుంచే చెల్లించాం అని పేర్కొన్నారు. ఇప్పుడు మోదీని చూసి ఓటు వేయాలని అంటున్నారు. గల్లీ ఎలక్షన్ కు మోదీకి ఏం సంబంధం.. మోదీ వచ్చి మోరీ తీస్తారా? ఓట్లు వేయించుకోవడం.. సీట్లు తెచ్చుకోవడం తప్ప బీజేపీ తెలంగాణకు ఇచ్చిందేం లేదు అని పేర్కొన్నారు. బీజేపీ నేతలకు దేవుడు అసదుద్దీన్ ఓవైసీ అని, బీజేపీ నేతలు రాముడి పేరు చెబుతారు కానీ వాళ్లు దండం పెట్టుకునేది అసదుద్దీన్‌కేనని, అసదుద్దీన్ పేరు లేకుండా బీజేపీ నేతల ప్రచారం ఉండదని, రాముడి పేరు ఎన్నిసార్లు తలుచుకుంటారో అసదుద్దీన్ పేర్లు అన్నిసార్లు తలుచుకున్నారని ఎద్దేవా చేశారు. అసదుద్దీన్ దుర్మార్గుడు అయితే మీ ప్రభుత్వమే ఉంది కదా చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. బీజేపీకి అసదుద్దీన్ ఒవైసీని బూతంగా చూపి ఎంతకాలం మత రాజకీయాలు చేస్తారు? రాజకీయ మనుగడకోసం మత విద్వేషాలు రెచ్చగొట్టడం వాళ్ల భావదారిద్ర్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు.తెలంగాణలో గత పదేళ్లు బీఆరెస్‌నే అధికారంలో ఉంది.. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు సమస్యల పరిష్కారానికి బీఆరెస్ కు ఓటు వేయాలని అడుగుతున్నారు సర్పంచ్ నుంచి మున్సిపల్ వరకు పెత్తనం మీరే చెలాయించారు ఇవాళ సమస్యలకు ప్రధాన కారణం కేసీఆర్, కేటీఆర్, హరీష్ కాదా? ఏ ముఖం పెట్టుకుని ఇపుడు మళ్లీ ఓట్లు అడుగుతున్నారు? అని ప్రశ్నించారు. అహంకారం, విద్వేష ప్రసంగాలతో గంజాయి, కొకైన్ తీసుకున్న వారిలా మాట్లాడుతున్నారు. దోపిడీకి అలవాటు పడ్డ ఇలాంటి వాళ్లకి ఓటు వేస్తే పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ఒక ఉన్మాదంతో మానసిక రోగంతో టెలిఫోన్ ట్యాపింగ్ ద్వారా వందల కోట్లు వసూలు చేశారు విచారణకు పిలిస్తే ముసుగు తొడుక్కుని వెళ్లకుండా బరితెగించి ఏదో యుద్ధానికి వెళ్లినట్టు వెళుతున్నారు మూడోసారి మళ్లీ ప్రజలను మోసం చేయాలని ప్రయత్నిస్తున్నారు అని పేర్కొన్నారు. బీజేపీ, బీఆరెస్‌లది 2023 వరకు విడదీయలేని అనుబంధం నోట్ల రద్దు, రైతు వ్యతిరేక నల్లచట్టాలు, ట్రిపుల్ తలాక్ కు మద్దతునిచ్చారుమీ ప్రేమ ఉంటే చాలు.. ఇంకేమీ అవసరం లేదని మోదీతో కేసీఆర్ అన్నారు అని పేర్కొన్నారు. ఈ బంధాన్ని తెలంగాణకు నిధులు తేవడానికి మాత్రం ఉపయోగించలేదు అందుకే ఇప్పుడు కేసీఆర్, కేటీఆర్, హరీష్ అరెస్టు కాకుండా బీజేపీ కాపాడుతోంది అని చెప్పారు. బీఆరెస్ ను యాసిడ్ పోసి కడిగితే తప్ప రాష్ట్రానికి పట్టిన పీడ వదలదు మళ్లీ బీఆరెస్ మొక్కను మొలవనివ్వద్దు అని ప్రజలకు సూచించారు. మేం అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు మొదటి తారీఖునే వచ్చేలా చేసింది మేమే కదా ఆరోగ్యశ్రీ పరిమితి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం ఆర్టీసీని లాభాల బాటలోకి తీసుకొచ్చాం రేషన్ కార్డులు అందించి పేదలకు సన్నబియ్యం అందిస్తున్నాం అని చెప్పారు. మహిళల ఉచిత ప్రయాణం కోసం రూ.9 వేల కోట్లు ఆర్టీసీకి చెల్లించాం రైతు రుణమాఫీ చేసి, 9 రోజుల్లో 9 వేల కోట్లు బరితో భరోసా చెల్లించాం అని చెప్పారు. సన్నాలకు రూ.500 బోనస్ అందించి పండించిన ప్రతీ గింజ కొంటున్నాం పేదలకు నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం ఇల్లు కట్టుకునే పేదలకు రూ. 5 లక్షలు అందిస్తున్నాం అని చెప్పారు. మేం అధికారంలోకి వచ్చాక 70 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశాం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకున్నాం యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నాం అని చెప్పారు. ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నాం వందేళ్ళలో ఎప్పుడూ లేని విధంగా బీసీ కులగణన చేసి చూపించాం నలభై ఏళ్ల ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాం అని పేర్కొన్నారు. పన్నెండేళ్ళ మోడీ పాలన, పదేళ్ల బీఆరెస్, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుని ఓటు వేయండి, తెలంగాణ సమాజానికి ఏది మేలు చేస్తుందో ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోండి అని చెప్పారు. ఈ ప్రభుత్వం మీది.. మీ కోసం పనిచేస్తుంది తెలంగాణ ప్రయోజనాల కోసం మోదీని కలిసి అడుగుతాం.. అవసరమైతే కేంద్రంతో కొట్లాడుతాం అని స్పష్టం చేశారు. మరో ఎనిమిదేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది. ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసే బాధ్యత ముఖ్యమంత్రిగా, మున్సిపల్ మంత్రిగా నాది హామీ ఇచ్చారు. పదేళ్ల బీఆర్‌ఎస్ హయాంలో ఏం చేయకుండా ఇప్పుడు మళ్లీ గెలిపిస్తే పొడుస్తాం అంటున్నారని, కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారని, సభకు వచ్చి సమస్యలు ప్రస్తావించారా?, ప్రభుత్వం ఇచ్చే అన్ని సదుపాయాలు తీసుకుంటూ సభకు రారా? అని ప్రశ్నించారు. ఒకవేళ రేపు మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నేతలు గెలిస్తే వాళ్ల అభివృద్ధి చేస్తారా? అడిగారు. ఓటు అడిగేందుకు బీఆర్‌ఎస్‌కు అధికారం ఉందా? అని, బీఆర్‌ఎస్ నేతలది అహంకారం, విషం, రెచ్చగొట్టే ప్రసంగాలని విమర్శించారు.



సోమవారం న్యూఢిల్లీలో పరీక్షా పే చర్చ 2026 కార్యక్రమంలో విద్యార్థులతో సంభాషిస్తున్న ప్రధాని మోడీ

## ప్రపంచ దేశాలతో పోటీ

>> పట్టణాల్లో ఆసుపత్రులు, విద్యావ్యవస్థ, ఎలక్ట్రిసిటీ ఈ రంగాల్లో ప్రపంచంలో వస్తున్న పరిణామాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.యువతకు ఉద్యోగాలు రావాలంటే స్కిల్స్ ఉన్న కోర్సులు నేర్పించాలి అందుకే రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ఐటిఐ లను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దుతున్నామని, ఇవన్నీ కార్పొరేషన్లు, మున్సిపల్ కేంద్రాల్లోనే ఉన్నాయని తెలిపారు. రాబోయే 50 సంవత్సరాలకు మధిర పట్టణ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం వివరించారు. 2047 విజన్ డాక్యుమెంట్ ను ఇటీవల గ్లోబల్ సమీట్లో విడుదల చేశాం. మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాం ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తెలంగాణ రాష్ట్రం చేరుకుందని తెలిపారు. రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పరిపాలించిన వారు పట్టణాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులు, మహిళలు అన్ని రంగాలను గాలికి వదిలేసారని ఆరోపించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగింపుగా కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలవాలని కోరిన ఆయన, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ప్రతి నెల 1న వారి బ్యాంకు ఖాతాల్లో జీతాలు జమ చేస్తున్నామని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం కోటి రూపాయల ప్రమాద బీమా కార్యక్రమాన్ని అమలు చేయబోతున్నాం ఇవన్నీ నిరంతరం కొనసాగాలి, ఉద్యోగులు ప్రభుత్వంతో కలిసి నడవాలి ఉద్యోగ వర్గాలు కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని డిప్యూటీ సీఎం కోరారు. అర్హత కలిగిన పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చామని, 1.03 కోట్ల కుటుంబాలకు సన్నబియ్యాన్ని అందజేస్తున్నామని తెలిపారు అలాగే 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. మహిళల ఉచిత బస్సు సౌకర్యాలు కల్పించామని,తెలిపారు. ఆధునిక స్మశాన వాటిక, మురుగునీరు కనబడకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, భారీ వర్షాలు వరదలు వచ్చిన విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా అండర్ గ్రౌండ్ కేబుల్ ద్వారా విద్యుత్ సరఫరా ఒంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మురుగునీరు, వరద నీరు కలిసి పారకుండా శుద్ధి చేసి బయటకి వదిలేందుకు ఎస్టిపి నిర్మాణం చేస్తున్నట్టు తెలిపారు. మధిర పట్టణానికి ప్రవేశించే మార్గాల్లో ఆహ్లాదకర వాతావరణ ఉండేందుకు పార్కులు నిర్మిస్తున్నామని తెలిపారు. మై మధిర క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తా ఉన్నారు.

## ముందే ఓటమి ఒప్పుకున్న సిఎం

>> బండారం బయటపడిందన్నారు. ఆ పార్టీ సంగతి అర్థమైనందునే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని ప్రజలంతా డిసైడ్ అయ్యారని చెప్పారు. ఈ విషయం తెలిసే సీఎం ఫ్రస్టేషన్‌కు లోనై బీజేపీపై అడ్డగోలుగా మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. ఒవైసీని తాను దేవుడిలా తలుస్తున్నట్లు సీఎం చెప్పడంపై స్పందిస్తూ...సీఎం, ఒవైసీ మాట్లాడుతున్న స్క్రిప్ట్ ఒకటేనని స్పష్టం చేశారు. బహుశా ఇద్దరి స్క్రిప్ట్ దారుస్సలాంలోనో లేక గాంధీభవన్‌లోనో సిద్ధమవుతున్నట్టుగా ఉందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, ఎంఐఎం మధ్య రూ.100 డీల్ కుదిరిందా? లేదా?, కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థులకు డబ్బులు ఇవ్వకుండా ఎంఐఎం అభ్యర్థులకు ఎందుకు పంపిస్తోంది? ఈ విషయంపై కాంగ్రెస్ అభ్యర్థులే కోపంగా ఉన్నారు కదా?, దీనికి ఎందుకు సమాధానం చెప్పడం లేదు... అని ప్రశ్నించారు. ఎవరు నాగుపాము? ఎవరు జెర్రిపోతో ప్రజలే నిర్ణయిస్తారని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో సరైన వాదనలు విన్పించే దమ్ములేదని, . సీఎంగా రేవంత్ ఉండగానే ప్రభాకర్‌రావు విదేశాలకు పారిపోయారని, మరి అలా పారిపోతుంటే సీఎం ఏం చేశారు? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్‌ను అరెస్టు చేయడం తన వల్ల కాదని సీఎం రేవంత్ కేంద్రానికి లేఖ రాస్తే.. అప్పుడు కేంద్రం ఏం చేస్తుందో చూస్తారని వ్యాఖ్యానించారు.

## మిర్యాలగూడ పోలీసులపై డిజిపికి బిజెపి ఫిర్యాదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలంగా రాష్ట్రంలోని కొన్ని చోట్ల పోలీసులు వ్యవహరిస్తున్నారని బీజేపీ ఆరోపించింది.ఈ విషయమై మిర్యాలగూడ పోలీసులపై రాష్ట్ర డీజీపి శివధర్‌రెడ్డికి ఫిర్యాదు చేసింది. ఈ నెల 8న ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడలో సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగసభ సందర్భంగా అక్కడి పోలీసులు బీజేపీ నేతలు, కార్యకర్తలను హౌజ్ అరెస్టు చేశారని, ఎన్నికల ప్రచారం నిర్వహించనీయకుండా ఉద్ధేశ్యపూర్వకంగా అడ్డుకున్నారని బీజేపీ నేతలు గౌతంరావు, ఎంపీ, మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి రేఖాశర్మ, వీ. పవన్ సోమవారం డీజీపికి ఫిర్యాదు అందజేశారు. మిర్యాలగూడ పోలీసుల తీరు పూర్తిగా ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధిత పోలీసులపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపికి విన్నవించారు.

## 2029లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు

### దేవాలయాల్లో విజయ డెయిరీ నెయ్యినే ఉపయోగిస్తున్నాం

### ప్రభాకర్‌రావును 20 నెలలు దాచిపెట్టడం వల్లే అరెస్టులు ఆలస్యం

### మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ చేసిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి9:** దేశంలో నియోజకవర్గాల పునరవిభజన తర్వాతే జమిలీ ఎన్నికలు ఉంటాయని, ఈ క్రమంలో 2029లోనే పార్లమెంట్‌తో పాటు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్ కూడా ఉంటుందని పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే మనకు నష్టం వాటిల్లుతుందని, దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సీరియస్‌గానే ఫాలో అయ్యాయని ముఖ్యమంత్రి అన్నారు.సోమవారం సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జరిగిన విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు.ప్రస్తుతానికి జిల్లాల కుదింపు, కొత్త జిల్లాలు ఇచ్చే ఆలోచన లేదని ముందు జనగణన ఆ తర్వాత పునర్విభజన ఉంటుందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు గురించి సిఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు కీలక వ్యక్తి, ఆయనను 20 నెలలు అమెరికాలో దాచిపెట్టడం వల్లే ఈ కేసులో అరెస్టులు జరగలేదన్నారు.

ప్రభాకర్‌రావును అమెరికా నుంచి భారత్‌కు తీసుకురావడానికి కేంద్రం సహకరించలేదని ఆరోపించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రభాకర్ రావును స్వదేశానికి తీసుకు వచ్చామని అన్నారు. ఆ తర్వాతే కేసు విచారణ వేగవంతమైందని పేర్కొన్నారు. కల్వకుంట్ల కుటుంబం గురించి విలేకరులు ప్రశ్నించగా అరెస్టుల కోసం బావబావమరిది పోటీ పడుతున్నారని,జైలుకు వెళ్తే మేమూ సిఎం అవుతామని కేటీఆర్, హరీశ్ రావు అనుకుంటున్నారని, ఇదివరకే కవిత జైలుకు వెళ్లొచ్చారని,. అధికారం ఉన్నంత సేపు కెసిఆర్ ఫ్యామిలీ కలిసి ఉంటుందని, అధికారం కోల్పోయాక విడిపోయారన్నారు. అందరు కలిసి ఉన్నప్పుడే వాళ్లని బొందపెట్టి సిఎం కుర్చీలోకి వచ్చానని, కవిత ఇష్యూతో నాకు సంబంధం లేదన్నారు. మన ఇంటి బిడ్డను బాగా చూసుకుంటే ఏ సమస్య ఉండదని అన్నారు.

ఇంటి సమస్యను కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. కలిసి సంపాదించారు, పంపకాల్లో తేడా రావడంతో ఇప్పుడు కొట్టుకుంటున్నారని విమర్శించారు.తిరుమల శ్రీవారి లడ్డూ వ్యవహారంపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, అది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యవహారమని ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారు. కానీ తెలంగాణలోని అన్ని దేవాలయాలలో విజయ డెయిరీ నెయ్యినే ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. తాను ఏ ఎన్నికైనా సీరియస్‌గానే తీసుకుంటానని, గతంలో తాను చెప్పిన మేరకే ఫలితాలు వచ్చాయని, మున్సిపల్ ఎన్నికలపై నేను చెప్పడం కాదు మీరే చూస్తారన్నారు.

కిషన్‌రెడ్డిని పట్టుకుని ఇదే కెసిఆర్ రండ అన్నారని, ఎవరు చేసుకున్నది వాళ్లకే తిరిగి వస్తుందన్నారు. మనిషి వికృతంగా మారినప్పుడు ప్రకృతి బ్యాలెన్స్ చేస్తుందన్నారు. రంజిత్‌రెడ్డిని మంత్రిని చేస్తా అని నేను చెప్పలేదని నా వ్యాఖ్యల్ని తప్పుగా అర్థం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ మంత్రిగా నిధులు ఇచ్చి అభివృద్ధి బాధ్యత రంజిత్‌రెడ్డికి ఇస్తాను అని చెప్పానని స్పష్టత ఇచ్చారు. అజారుద్దీన్‌కు సంబంధించిన ఎమ్మెల్సీ ఫైలను గవర్నర్ ఎందుకు ఆమోదించలేదో చెప్పాలన్నారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు ఎవరు సహకరించకపోయినా మేమే చేస్తామన్నారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com  WWW.VAARTHA.COM  హైదరాబాద్  : fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

10-2-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 10 పేజీలు: 10+4 వెల: 6.50



2029లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు: సీఎం 2

స్పీకర్‌పై అవిశ్వాసానికి విపక్షాల యత్నం 8







భారత్- సీషెల్స్ బంధం
## మరింత బలోపేతం

### ప్రధాని మోడీతో ఆ దేశ అధ్యక్షుడు హెర్మినీ చర్చలు

రక్షణ, ఆరోగ్యం, సముద్ర భద్రత తదితర అంశాలపై కీలక ఒప్పందాలు

సీషెల్స్‌కు ఆర్థిక సాయం ప్రకటించిన మోడీ


న్యూఢిల్లీలో సోమవారం ప్రధాని మోడీతో భేటీ అయిన సీషెల్స్ అధ్యక్షుడు హెర్మినీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** భారత పర్యటనకొచ్చిన సెషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి, సముద్ర భద్రత, సస్టైనబిలిటీ, వాతావరణ మార్పులకు అనుగుణ చర్యలు వంటి అంశాల్లో సహకారాన్ని పెంచుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. రక్షణ, ఆరోగ్యం, సముద్ర భద్రత తదితర అంశాలపై కీలక ఒప్పందాలు జరిగాయి. అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోడీ, సెషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ సంయుక్త ప్రకటన చేశారు. సెషెల్స్ భారత్‌కు కీలక సముద్ర పొరుగుదేశమని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. "భారత్ సెషెల్స్ బంధం భౌగోళిక సంబంధమే కాదు, చరిత్ర, విశ్వాసం, భవిష్యత్ దృష్టితో కూడిన భాగస్వామ్యం. సెషెల్స్ అవసరాల ప్రకారం అభివృద్ధి సహకారం అందిస్తున్నాం" అని మోడీ తెలిపారు. రక్షణ సహకారం, సముద్ర భద్రత ఇరు దేశాల సంబంధాల్లో ప్రధాన స్తంభాలని మోడీ స్పష్టం చేశారు. సెషెల్స్‌ను కొలంబో సెక్యూరిటీ కాన్క్లేవ్‌లో >>2

# భవిష్యత్ దృష్టితో ఓటు వేయండి

### మూడు పార్టీల మధ్యే మునిసిపల్ పోటీ

### ఈ ఎన్నికలకు, ప్రధాని మోడీకి ఏం సంబంధం?

### రాష్ట్రంలో సకల దరిద్రాలకు బిఆర్ఎస్సే కారణం

### మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి


సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న సిఎం రేవంత్‌రెడ్డి

**దప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి9:** భవిష్యత్‌ను ఆలోచించుకొని మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ పార్టీల మధ్య త్రిముఖ పోటీ జరుగుతుందని తెలిపారు. 12ఏళ్లుగా కేంద్రంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేశారా?అడిగారు. హామీలు అమలు గురించి చెప్పట్లేదని, మోదీని చూసి ఓటేయాలని బీజేపీ నేతలు అడుగుతున్నారని వ్యాఖ్యానించారు.సోమవారం సాయంత్రం జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో తెలంగాణ పట్టణ ప్రాంత ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారని పేర్కొన్నారు. కళ్ళముందు ఉన్న గతం, భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని తీర్పు ఇవ్వాలని కోరారు. 2014 పాలమూరు సభలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తామని, మొన్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ ఈ అంశాన్ని ప్రస్తావించి జాతీయ హోదా ప్రకటిస్తారనుకున్నాం, మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ ఆదిలాబాద్‌కు ప్రచారానికి వచ్చారు..ఆదిలాబాద్ జిల్లాకు 2 లక్షల సాగు నీరు, తాగునీరు అందించే ప్రాణహిత చేవెళ్ల పూర్తి చేసేందుకు సహకరిస్తామని ప్రకటిస్తారని అనుకున్నాం కానీ ఫడ్నవీస్ మమ్మల్ని అవమానించి ప్రజలను ఓట్లు వేయాలని కోరారు అని పేర్కొన్నారు. హైదరాబాద్ వరదల సమయంలో ముంపునకు గురైన సందర్భంలో కారుకు కారు, బైకుకు బైకు ఇస్తామని జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ ప్రచారం చేశారు కిషన్‌రెడ్డి ఆ హామీలకు ఆమోదం చెప్పారు ఆమాట నమ్మి జీహెచ్ఎంసీలో >>2

## కేంద్ర ఉద్యోగులకు 2 శాతం డిఏ పెంపు




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండుశాతం డిఎను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు సిద్ధం చేసింది తాజా గణాంకాల ప్రకారం డీఏ 2 శాతం పెరిగి, మొత్తంగా 60 శాతానికి చేరుకోనుంది. ప్రస్తుతం కేంద్ర ఉద్యోగులకు 58 శాతంగా ఉన్న డీఏ, తాజా పెంపుతో 60 శాతానికి చేరుతుంది. కార్మిక శాఖ విడుదల చేసిన డిసెంబర్ 2025 నాటి ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సిపిఐ) డేటా ప్రకారం ఈ పెరుగుదల ఖాయం చేసారు. మార్చి మొదటి వారంలో జరిగే కేంద్ర క్యాబినెట్ భేటీలో దీనిపై అధికారిక ముద్ర పడనుంది. ఈ పెంపు జనవరి 1, >>2

## ఇక జోరుగా 'తాయిలాలు'!

### ముగిసిన మున్సిపల్ ప్రచార పర్వం

### రేపు పోలింగ్, 13న ఓట్ల లెక్కింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి9:** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. సోమవారం సాయంత్రం 5 గంటలకు ప్రచార పర్వం ముగిసిన వెంటనే నగదు, మద్యం, తాయిలాల పంపిణీ జోరందుకుంది. మరోవైపు పోలీసులు, ఎన్నికల బృందాలు మరింత అప్రమత్తమయ్యాయి. పోలింగ్‌కు రాష్ట్ర ఎన్నికల సంఘం తుది సన్నాహాలు చేస్తోంది. పోలింగ్ సిబ్బంది, పోలీసు అధికారులతో ఎస్ఈసీ రాణికుముదిని సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓట్ల లెక్కింపు ముగిసే వరకు పకడ్బందీగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు.ఈ నెల 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అనివార్యమైతే ఈ నెల 12న రీపోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13 ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు. గెలిచిన వారు మరుసటి రోజు వార్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగనుంది. ఇప్పటికే 14మంది పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా 12,930 మంది అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 2,982 వార్డుల్లో ఓట్లు వేసేందుకు 8,203 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు.గత నెల 27న ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటికే పోలీసులు రూ.2 కోట్లకు పైగా సొత్తు జప్తుచేశారు. నగలు, నగదు, మద్యం, మత్తు పదార్థాలు, ట్యాబ్‌లు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈనెల 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగనుంది. పోలింగ్ కోసం 16,031 బ్యాలెట్ బాక్సులు, 137 స్ట్రాంగ్‌రూమ్‌లు, 136 ఓట్ల లెక్కింపు కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. >>2


సోమవారం కోస్గీ, మద్దూరులో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

## భారీ పోలీసు బందోబస్తు

### ఎన్నికలు జరిగే ప్రాంతాలలో రెండు రోజుల పాటు కల్లు, మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్ల బంద్

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికలు సాఫీగా, ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు శాఖ భారీ బందోబస్తు చేబట్టింది. ఈ ఎన్నికల కోసం ఇప్పటికే ఉన్నతాధికారులు పలుమార్లు పలుమార్లు నేరుగా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశాలు నిర్వహించగా సోమవారం నాడు మరోసారి క్షేత్రస్థాయి అధికారులకు ఎన్నికల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఏడు కార్పొరే షన్లతో పాటు 116 మున్సిపాలిటీలకు బుధవారం నాడు ఎన్నికలు జరగనుండగా ఇవన్నీ >>2



## ముందే ఓటమి ఒప్పుకున్న సిఎం

### కెసిఆర్‌ను అరెస్టు చేసే దమ్ములేదని సిఎం రాసిస్తే కేంద్రం చూసుకొంటుంది: కేంద్ర మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్‌కు ముందే కాంగ్రెస్ ఓటమి ఖాయమైందని వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, మున్సిపాలిటీలకు నిధులివ్వకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని ప్రజలంతా డిసైడ్ అయ్యారని వ్యాఖ్యానించారు. ఇంటెలిజెన్స్, సర్వేల ద్వారాసమాచారం తెప్పించుకున్నముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మున్సిపోల్స్‌లో ఓటమి ఖాయమనే ఫ్రస్ట్రేషన్‌తో బీజేపీపై అడ్డగోలుగా మాట్లాడుతున్నారని చెప్పారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి విచ్చేసిన బండి సంజయ్ తనను కలిసిన మీడియాతో మాట్లాడారు.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు, గ్రామపంచాయతీలకు నిధులిచ్చారా? అని నిలదీశారు. కేంద్రం నిధులు మంజూరు చేసిందే తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదు? అని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయడంలేదని అడిగారు. ఉద్యోగులబకాయిలు, రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెన్ ఫిట్స్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌పై కోపంతో కాంగ్రెస్‌కుఓటేసి గెలిపిస్తే..రెండేళ్లలో కాంగ్రెస్ >>2

## 11వ తేదీ తర్వాత మీ సంగతి తేలుస్తా!

### చందాలు.. దందాలు చేస్తే జాగ్రత్త!

### మంత్రి పొంగులేటి స్ట్రాంగ్ వార్నింగ్



**ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం:** 11వ తేదీ ఎన్నికలు ముగియని వ్వండి.. హద్దులు దాటిన ప్రతి ఒక్కరి లెక్క తేలుస్తా. చందాలు, దందాలు చేస్తేకింద పడుద్ది జాగ్ర! తింగరి వేషాలువేస్తే ఊరుకోం.. చట్టప్ర కారం మీఅందరినీ బొక్కలో వేయించడం ఖాయం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యర్థులను హెచ్చరించారు. ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద సోమవారం నిర్వహించిన >>2

## 13మందిపై బిజెపి వేటు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారిపై బీజేపీ వేటు వేసింది. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా పోటీ చేస్తున్నందున రాష్ట్ర క్రమశిక్షణ సంఘం పలువురిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. క్రమశిక్షణా కమిటీ నిర్ణయానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు ఒకే చెప్పారు. దీంతో సోమవారం పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా పోటీ చేస్తున్న వారిని పార్టీ నుండి బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సస్పెండ్ చేసింది. జగిత్యాల మున్సిపాలిటీలో సాంబారి కళావతి, అరవ లక్ష్మి, ముద్దం రాము, రావతి రాజు, కొక్కుల ధర్మేంద్ర, సిరికొండ భారతి, పులి శ్రీధర్... మెట్‌పల్లిలో మరిసంద కిశోర్, ఆర్మూర్ ప్రశాంత్,బొండ్ల నరేష్, కోరుట్లనుంచి ఇందూరి సత్యం, అయిలాపూర్ పద్మ, తోట రాజేశంను సస్పెండ్ చేశారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలుల్లోకి వస్తాయని బీజేపీ క్రమశిక్షణా కమిటీ స్పష్టంచేసింది.సస్పెన్షన్ ఉత్తర్వులు >>2

### మెజారిటీ మునిసిపాలిటీలపై
## బిజెపి కన్ను



### ప్రతి 20 మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జి నియామకం

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** అత్యధిక మున్సిపాలిటీలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా బీజేపీ సుడిగాలి ప్రచారం నిర్వహించింది. మున్సిపల్ ఎన్నికల్లో సత్తాచాటి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో సులువుగా అధికారాన్ని దక్కించుకోవాలన్న లక్ష్యంతో రంగంలోకి దిగింది. ఈ ఎన్నికల్లో 7 కార్పోరేషన్లకు గాను అయిదింటిలో , 116 మున్సిపాలిటీలకు గాను ఏడింటిలో గెలుపే లక్ష్యంగా బీజేపీ అధిష్టానం పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని ముందుండి నడిపించింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలోని కరీంనగర్, నిజామాబాద్, రామగుండం, మహబూబ్‌నగర్ కార్పోరేషన్లలో గెలుపుపై బీజేపీ ధీమాతో ఉంది. వాస్తవానికి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నా వాటిని పక్కనపెట్టి మరీ బీజేపీ ఎంపీలు తమ ఎంపీ సెగ్మెంట్లలోని మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచించి ప్రచారపర్వాన్ని కొనసాగించారు. అదేవిధంగా ఆదిలాబాద్, భైంసా, కోరుట్ల, గద్వాల, మక్తల్, నారాయణ్‌పేట, భూత్పూర్, ఆమనగల్లు, ఆత్మకూరు, కామారెడ్డి, భువనగిరి, వేములవాడ, జనగామ, సూర్యాపేట, నిర్మల్ తదితర మున్సిపల్ ఛైర్మన్ పీఠాలను సొంతం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఇలాఖలోని కరీంనగర్ కార్పోరేషన్‌తోపాటు ఆ ఎంపీ సెగ్మెంట్ పరిధిలోని మున్సిపాలిటీల్లో గెలుపుపై బీజేపీ పూర్తి ధీమాతో ఉంది. నిజామాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో కాంగ్రెస్, ఎంఐఎం, బీజేపీల మధ్య త్రిముఖ పోరు ఉండగా ఎక్స్‌అఫీషియో సభ్యుల బలంతో మేయర్ స్థానాన్ని దక్కించుకోవాలని ఎంపీ ధర్మపురి అరవింద్ వ్యూహాత్మకంగా ముందుకుసాగుతున్నారు. మహబూబ్‌నగర్ కార్పోరేషన్‌నూ కైవసం చేసుకోవాలన్న పట్టుదలతో ఎంపీ డీకే. అరుణ ఉన్నారు. ఇన్నిరోజులు ఆమె మహబూబ్‌నగర్‌లోనే మకాం వేశారు.ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యంవహిస్తున్న కార్పోరేషన్లు, మున్సిపాలిటీలపై కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా బీజేపీ ప్రచారాన్ని హోరెత్తించింది.

## ప్రపంచ దేశాలతో పోటీ

### ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

### మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు

### ప్రశాంత వాతావరణంలో పట్టణాలు

### మధిరలో మీడియాతో డి.సిఎం భట్టి



**మధిర, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** రెండేళ్ల ప్రజా ప్రభుత్వ కాలంలో రాష్ట్రం ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల తో పోటీ పడే స్థాయికి ఎదుగుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు ఒడి ఒడిగా ముందుకు సాగడానికి, సంక్షేమ ఫలాలు అన్ని వర్గాలకు చేరడానికి ఎన్నికలు జరుగుతున్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర ప్రజలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు విజ్ఞప్తిచేశారు. సోమవారం ఆయన మధిరలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మున్సిపల్, విద్యా రెండు శాఖలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్నాయని, ఈ రెండు శాఖలపై ప్రత్యేకంగా దృష్టి సారించి ముందుకు తీసుకు వెళ్తున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ నగరాలు పట్టణాలన్నిటిలో సాధ్యమైనంత మేరకు మౌలిక సదుపాయాలను, మెరుగైన వసతులు కల్పిస్తూ ముందుకు పోతుందని తెలిపారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు జవాబుదారీగా ఉండాలని శాంతియుత వాతావరణంలో పట్టణాలు అభివృద్ధి చెందాలని అధికారులను ఆదేశించమన్నారు.అంతటా ప్రశాంత వాతావరణం నెలకొందని తెలిపారు. మురుగు నీటిని శుద్ధి చేసేందుకు రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఎస్టీపీలు మంజూరు చేశారని, >>2

వార్త

నైతిక విలువలు విడిచిపెట్టి పూజ చేసినా, జపం చేసినా, ధ్యానం చేసినా అది భక్తి కాదు రాక్షసభక్తి.

-బెర్నార్డ్ షా

# 'ఆర్డర్లీ' వ్యవస్థకు మంగళం ఎప్పుడు?

రాజ్యాలు అంతరించినా, రాజులు పోయినా,ఆ అవశేషాలు ఎంతోకొంత ఏదో ఒక రూపంలో కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా అంతకంతకు పెరిగిపోతున్న విఐపి సంస్కృతి అటుసాధారణ ప్రజలతోపాటు, ఇటు అధికార వర్గాలను కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. వాహనాలకు ఎర్ర బుగ్గ, నీలి బుగ్గ పెట్టుకోడానికి వీలు కల్పించే నిబంధనలు రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం దాదాపు ఎనిమిది సంవత్సరాల క్రితమే ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆబుగ్గ సంస్కృతికిమంగళం పాడినట్లేనని, ఆవాహనాలు కనుమరుగుఅవుతాయని అందరూ భావించారు. అత్యవసర సేవలు అందించే అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు, కొన్ని పోలీసు వాహనాలు లాంటి వాటికి మాత్రమే నీలిదీపాన్ని వాడేందుకు మినహాయింపు ఇచ్చారు. ఎర్ర, నీలిదీపాలు తొలగింపునకు వీలుగా కేంద్రం మోటారు వాహనాల నిబంధనల 1989కి సవరణ చేస్తున్నట్లు అప్పట్లో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఉన్నత స్థాయిలో ఉన్న కొందరు వ్యక్తులు వాడే వాహనాలపై ఈ బుగ్గలు ఏర్పర్చ డానికి వీలు లేదని, సైరన్లు కూడా రద్దుచేస్తున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి ఆనాడే ప్రకటించారు. ఈ వాహనాలపై ప్రత్యేక దీపాలను ఎప్పుడో తొలగించాల్సి ఉందని, ప్రధాని మోడీ కూడా అభిప్రాయపడ్డారు. 2017మే ఒకటో తేదీ నుండి అమలు అవుతున్నట్లు చెప్పన్నా ఇప్పటికీ కొందరు విఐపిలు,ఆ సంస్కృతిని కొనసాగిస్తూనే ఉన్నాయి. కొందరు సీనియర్ అధికారులు కూడా సైరన్ మోగిస్తున్నారు. ఇంకా ఇది పూర్తిగా సమిసిపోలేదనే చెప్పొచ్చు. బుగ్గకార్లే కాదు వెట్టిచాకిరికి అద్దంపడుతూ ఆర్డర్లీవ్యవస్థ కూడా నేటికీ ప్రజాస్వామ్యంలో కొనసాగుతుండడం దురదృష్టకరం. ప్రధానంగా పోలీసు శాఖలో దశాబ్దాల తరబడిసాగుతున్న ఈ వెట్టిచాకిరిని అంతమొందించేందుకు ఎన్నిసార్లు ప్రయత్నాలు చేస్తున్నా అది ఏదో ఒకరూపంలో కొనసాగుతూనే ఉన్నది.ఆర్డర్లీవ్యవస్థ అన్నా, మరో పేరుతో పిలిచినా బ్రిటిష్ కాలం నుండే మొదలైన ఈ దుస్సంప్రదాయాన్ని స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా పారద్రోలలేకపోతున్నారు. గతంలో ఈ విషయం ఎన్నోసార్లు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి పాలకుల దృష్టికి వచ్చింది. 1979లో ఆనాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి ఈ వ్యవస్థను రద్దుచేస్తూ సెప్టెంబరు 19వ తేదీన జీవో నెం.612 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు.ప్రత్యామ్నాయంగా అప్పటివరకు ఈ ఆర్డర్లీ వ్యవస్థను ఉపయోగించుకుంటున్న అధికారులకు కాంపెన్సెటరీ అలవెన్సు కింద రూ.120నుంచి రూ.250 వరకు అదనంగా చెల్లించాలని ఆదేశించారు. అయితే ఒకటి, రెండు నెలలు తాత్కాలికంగా ఈ వ్యవస్థ ఆగిపోయినా ఆతర్వాత యధా తథంగా కొనసాగింది.అటు ప్రభుత్వం ఇచ్చేకాంపెన్సె టరీ అలవెన్సు తీసుకుంటూనే మరొకపక్క ఆర్డర్లీని నియ మించుకోవడంతో అటు డబ్బుపోతున్నది, ఇటు వ్యవస్థను నియంత్రించలేకపోతున్నామనే భావనతో1988 అక్టోబరు 31న కాంపెన్సెటరీ అలవెన్సును నిలిపివేస్తూ ఉత్తర్వును జారీచేశారు. అలవెన్సు రద్దు కావడంతో తిరిగి వారిని నియమించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లయింది. దీంతో ఈవ్యవస్థవల్ల ముఖ్యంగా హోంగార్డులు, మరికొందరు కానిస్టేబుల్స్ కూడా తీవ్రఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. మళ్లీ ఇదే విషయం ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ దృష్టికిరావడంతో ఆయన తీవ్రంగా స్పందించి రద్దుకు చర్యలుతీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఇలా ఎన్నిసార్లుపాలకులు పదేపదే ప్రకటించినా అధికారులనుహెచ్చరించినా ఆర్డర్లీవ్యవస్థ మాత్రం దూరం కాలేదు. అప్పుడప్పుడు అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు తాము తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నామని ఆర్డర్లీగా పని చేస్తున్న వారు తమ గోడు వెల్లబోసుకున్నప్పుడు విచారణ చేసి పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చి చర్యలు తీసుకున్నట్లుచెప్పి ఆ తర్వాత మరచిపోతున్నారు.గతంలో అంత చదువుకున్న వారు హోంగార్డ్లు, కానిస్టేబుల్ ఉద్యోగాలకు రావడానికి పెద్దగా ఇష్టపడేవారుకాదు. ప్రస్తుతం నిరుద్యోగ రక్కసి ప్రబలిపోయింది. జీవనాధారం లేక మరో దిక్కులేక అదే పదివేలు అనుకుంటూ హోంగార్డు ఉద్యోగాలకుసైతండిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ చదివినవారు క్యూకడుతున్నారు.ఇటువంటి వారితో ఇంటి పనులు చేయించడం ఎంతవరకు సమంజసమో ఒక్కసారి ఆలోచించాలి.కొందరు కానిస్టేబుల్స్ కూడా ఆర్డర్లీగానే మగ్గిపోతున్నారు.వేలాది రూపాయలు ప్రజా ధనం వెచ్చించి నెలలతరబడి శిక్షణలు ఇచ్చి శాంతిభద్రతలను కాపాడాల్సిన చేతులతో ఇంటి పనులు చేయించడం అత్యంత దురదృష్టకరం,బాధాకరం. ఇక భద్రతకోసం ఇచ్చిన సిబ్బందిని కూడా కొందరు రాజకీయ నేతలు,మరికొందరు అధికారులు వ్యక్తిగత పనులకువాడుకోవడం జరుగుతున్నది. అసలు బాడీగార్డు అనేది ఒక స్టేటస్ సింబల్గా మారిపోయింది. రక్షణకోసం పెట్టిన ఈ కానిస్టేబుల్స్ ఏళ్లతరబడి ఒకేచోట ఉండడం,తూపాకివాడే పద్ధతులు, విధానాలు మరిచిపోయి అటెండర్లుగా కొనసాగుతున్నారు. మొత్తం మీద ప్రభుత్వం జీతాలు ఇస్తూ వారితో ఆర్డర్లీ పేరుతోనో, రక్షణ పేరుతోనో వ్యక్తిగత పనులు చేయించుకునే సంప్రదాయం రానురాను పెరిగిపోతున్నది. ఆర్డర్లీ అని పేరు అన్నిశాఖల్లో లేకపోయినా, ఏ రూపంలో ఉన్నా కూకటివేళ్లతో పెరికివేయాలి. వారూ ప్రభుత్వ ఉద్యోగులు,సాటి మానవులు అన్న విష యాన్ని ఎప్పుడూవిస్మరించకూడదు. అందరిలాగే వారికి ఆత్మగౌరవం ఉంటుంది. దానికి భంగం వాటిల్లకుండా చూడాల్సిన బాధ్యత పాలకుల కనీస కర్తవ్యం.

అభ్యుదయాన్ని సాధించాలి అంటే చరిత్రను పునరావృతం చేయడం కాదు. కొత్త చరిత్రను సృష్టించాలి.



మహాత్మాగాంధీ

విజయం వల్ల లాభాలు ఆశించేవారు ఆ విజయాన్ని పొందేందుకు తిప్పలు పడక తప్పదు.



డబ్ల్యు ఎమర్సన్

# ప్రజావాక్కు



### టికెట్లలో రాయితీ పునరుద్ధరించాలి

మోడీ ప్రధానిగా అయిన తరువాత రైల్వే ప్రయాణాలు అధ్వాన్నంగా తయారయ్యాయి. కరోనా పేరుతో ఆర్థిక ఇబ్బంది అనిసినీయర్ ప్రయాణికులకు టికెట్లలో రాయితీ తీసివేశాడు.పాసెంజర్ రైళ్ళను ఎక్స్‌ప్రెస్ రైళ్లుగా మార్చాడు.చిన్నచిన్న రైల్వేస్టేషన్లలో గబ్బిలాలు కాపురంచేస్తున్నాయి. నిజంగా ఆర్థికఇబ్బంది వలన రాయితీ తీసివేయటం నిజమయితే, ప్రయాణికులకు ఎసి రైళ్లు ఎందుకు?వందే భారత్, వందేమాతరం రైళ్లవేయమని ఎవడు అడిగాడు? ఈరైళ్లు వస్తుంటే మిగతారైళ్లు పక్కకు తప్పుకోవాలి.రాజు గారు వస్తుంటే సేవకులు పక్కకు తప్పుకున్నట్లు.ఒక్కొక్క ఎక్స్‌ప్రెస్ రైలుకు ఒకటో,రెండో జనరల్ బోగీలు తగిలిస్తారు. సామన్యుడు ఎక్కాలంటే యుద్ధంచేయాలి.మా కొద్దు బాబోయ్ ఈ రైళ్లు అని జనం అనుకుంటున్నారు.

- నార్నెవెంకట సుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### వైద్య కళాశాలల విస్తరణ అవసరం

వైద్య విద్యను,ఆరోగ్యసేవలను సామాన్య ప్రజలకు మరింత చేరువ చేయడంలో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ప్రభుత్వ వైద్యకళాశాలల విస్తరణ అవసరంగా మారింది. ప్రస్తుతం లభ్యమవుతున్న గణాంకాల ప్రకారం రెండు తెలుగురాష్ట్రాలలో ప్రైవేటు వైద్యకళాశాలల సంఖ్య ప్రభుత్వ కళాశాలలకంటే ఎక్కువగాఉంది. ఉదాహరణకు, ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 18 ప్రభుత్వ వైద్య కళాశాలలు ఉంటే, తెలంగాణలో ఇటీవల 8 కొత్త కళాశాలలు మంజూరు కావడంతో ప్రభుత్వ కళాశాలల సంఖ్య 34కి పెరిగింది.అయినప్పటికీ విద్యార్థులపెరుగుతున్న డిమాండ్‌కి, జనాభాకు తగిన వైద్యుల నిష్పత్తి దృష్ట్యా ఈ సంఖ్య పరిమితంగా ఉంది.

-కె.రామారావు, నల్గొండ

### బలూచి వనరులే పాక్‌కు కావాలి

పాక్ ఆర్థిక పరిస్థితి అడ్డగోలుగా ఉన్న నేపథ్యంలో పాక్ కన్ను బెలూచిస్తాన్ మీదపడింది. బాలూచిలో ఉన్న విలువైనవనరులే పాక్‌కుకావాలి.ఇప్పుడు చైనాబలంతో బెలూచిపైఆధిపత్య భావనలకుపోతున్నది.చైనా,పాకిస్థాన్ ఆర్థిక నడవ బెలూచి గుండా పోతుండటం వల్ల పెట్టుబడి, ఆర్థిక మహమ్మారి ఎంత ప్రభావం చూపుతుందో అని బెలూచి పౌరులు భయపడుతున్నారు.

- భారత అవినాష్, జనగామ

### ఈ పాపం ఎవరిది?

తిరుపతి లడ్డూలో కల్తీ నిజమే. కానీ ఆ పని ఎవరు చేసారో తెలియదని మాజీ తితిదే ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి గారు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. అలాగే ఓ వీడియోలో వైసిపి నాయకురాలు తాము ఆ దేవుడితో పెట్టుకున్నాం ఏం చేస్తాడో ఆస్వామి అనిభయంగా ఉందని మాట్లాడుకున్నారు. ఈ రెండు ఆధారాలు చాలు నెయ్యి కల్తీ చేయబడిందనేందుకు. అదీకాక నేతిని పెద్ద పెద్ద మూకుళ్ళలో పోసి కాస్తున్నప్పుడు కల్తీ వాసన వేయాలి. మరి అలా అనిపించలేదా వంటల వారికి, లేదా వారి నోళ్ళనుకట్టివేశారా?ఎక్కడచూసినాకల్తీ,అంతామోసాల మయం. ఎవర్ని నమ్మాలో నమ్మకూడదో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ నేరాలు, ఘోరాలు చూస్తూ ఆ దేవుడు ఇంకా కళ్ళు మూసుకునిఉన్నాడెందుకు?'ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి' ఇంకా ఎన్నాళ్లకో,ఇంకాపాపం పరిపూర్ణంగాపండలేదేమొ.ఇంకా మనం కలియుగంలో ప్రథమ పాదంలో ఉన్నాము. యుగాంతానికి యింకా మూడు లక్షల సంవత్సరాల పైగా సమయం ఉంది.

- ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

### కాలానికి రైతు బంధు?

వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో రామాలయం వెనక కాలనీకీ ఒక రైతుపేరిట రైతుబంధు, రైతు భీమా, రైతు పంట నష్టం రాష్ట్ర వ్యవసాయశాఖ, రెవిన్యూ రికార్డ్ల ప్రకారం రావడంగత 20సంవత్సరాల నుండి వస్తుంది. ఆ రైతు కాలనీ ఏర్పాటు కోసం ప్రభుత్వానికి భూమిఅమ్మడం జరిగింది. ప్రభుత్వం నుండి కూడా ఆ సమయంలో భూమి అమ్మినందుకు గానుడబ్బులు కూడాతీసుకోవడం జరిగింది. అధికారులు, ప్రజా ప్రతినిధుల జోక్యంతో రికార్డులుమార్చలేదు. ఇప్పుడు అట్టి కాలనీలోభూమి కబ్జాలు జరుగుతున్నాయి. కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి కాలనీలలో విచారణ జరిపి కాలనీవాసులకు న్యాయం చేయాలి. భూ కబ్జాలు, అక్రమ నిర్మాణాలను ఆపి ఎస్సీ ఎస్టీ వికలాంగులకు న్యాయం చేయాలి.

- కదురు శ్రీనివాస్, వరంగల్

### చర్యలు తీసుకోవాలి

స్వతంత్ర భారత తొలి నాళ్ళలోనే సంపన్నులు తప్ప సామాన్యులెవరూ అడుగు పెట్టలేనంతగా మన ఎన్నికల ప్రక్రియ భ్రష్టు పట్టింది. ఈ తీరు మార్చాలి. సామాన్యులు అడుగు పెట్టేలా చర్యలు తీసుకోవాలి. ఎన్నికల్లో అందరూ పాల్గొనేలా, అందరికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.

- మా. శ్రీ. రాజు, పాల్వంచ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పట్టణ 'పీఠాల' కోసం త్రిముఖ సమరం

**ఈ ఎన్నికల్లో యువకులు, మహిళలు, శ్రీమంతులు, పోటీ చేసిన వారు తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. కానీ అసలు కీలకపాత్ర మాత్రం ఓటర్లదే. ప్రచార ఆర్భాటాలు, హామీల వర్షం, వ్యక్తిగత ప్రలోభాలకు లోనుకాకుండా,తమ నగరాలపట్టణాల అభివృద్ధికి నిజంగా పని చేసే వారిని ఎంపిక చేయాల్సిన బాధ్యత ఓటర్లపై ఉంది. నేటి ఓటు రేపటి ఐదేళ్ల పట్టణాల అభివృద్ధికి తోడ్పడుతూ..ప్రజలకు సేవకులుగా, పాలకుల ఒప్పందం లాంటిదని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. మంచి నాయకత్వాన్ని ఎంచుకున్నప్పుడే పట్టణాలు, నగరాలు అభివృద్ధి చెందుతాయి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి.అందుకే విచక్షణతో, స్వేచ్ఛగా మీ ఓటును వినియోగించండి.ప్రజా గెలుపే ప్రజాస్వామ్యానికి నిజమైన గెలుపు.**



మేకిరి దామోదర్

ప్రజాస్వామ్య వ్యవస్థలో పట్టణ, నగర పాలక(స్థానిక సంస్థల) ఎన్నికలు ప్రజల జీవన ప్రమాణాలను నేరుగా ప్రభావితం చేసేఅత్యంత కీలక ఘట్టాలు. ఈ పాలకవర్గాలు ప్రజల దైనందిన అవసరాలుతాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, కాలుష్య రహిత పట్టణ, నగరాల అభివృద్ధి తదితరాలన్నీ స్థానిక పాలనతోనే ముడిపడి ఉంటాయి. ఇలాంటి నేపథ్యంలో రాష్ట్రంలో ఫిబ్రవరి 11న జరగనున్న పుర(నగర)పాలక ఎన్నికలు రాజకీయంగానే కాదు, సామాజికంగా కూడా విశేష ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 7 నగరపాలక సంస్థలకు,116 పురపాలక సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల తేదీ సమీపిస్తున్న కొద్దీ ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారాన్ని ఉధృతం చేశాయి. విమర్శలు, ప్రతివిమర్శలతో పట్టణ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. పార్టీగుర్తులపై ఎన్నికలు జరుగుతున్నందున, అన్ని రాజకీయ పార్టీలు ఈ పోరును ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆధిపత్యం కోసం పోటీపడుతున్నాయి. అగ్రనేతలను రంగంలోకి దించి, బహిరంగ సభలు, రోడ్‌షోలు, సమావేశాలతో పట్టణాలన్నీ రాజకీయ ఎన్నికల రంగస్థలాలుగా మారాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీగా కాంగ్రెస్ ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.అన్ని నగరపాలక సంస్థలు, అధిక శాతం పురపాలక సంఘాలను దక్కించుకోవడమే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తూ ప్రజల ముందుకెళ్తుంది. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా మంత్రులకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించి, పార్టీని సంఘటితంగా ముందుకు నడిపిస్తున్నారు. గత రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు,అలాగే వచ్చే మూడేళ్లలో అమలు చేయబోయే ప్రణాళికలనుప్రజలకు వివరించడం కాంగ్రెస్ ప్రచారంలో ప్రధాన అస్త్రంగా మారింది. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన నిధులు అందకపోవడాన్ని ప్రస్తావిస్తూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను గుర్తుచేస్తూ ప్రచారం కొనసాగిస్తోంది. అభివృద్ధి కావాలంటే స్థానిక సంస్థలలోనూ కాంగ్రెస్‌కే అధికారం ఇవ్వాలి అన్న నినాదంతో ముందుకు వెళ్తోంది. 'కేంద్ర అధికారంతో పట్టణాలపై దృష్టి కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ, తెలంగాణలో జరుగుతున్న ఈ అర్బన్ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించాలన్న లక్ష్యంతో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఏడు నగరపాలక సంస్థలలో మూడు చోట్ల బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహించడం ఈపార్టీకి అదనపు బలంగా మారింది. నిజామాబాద్‌లో ఎంపీతోపాటు ఎమ్మెల్యేఉండగా, కరీంనగర్ నుంచి కేంద్రమంత్రి, మహబూబ్‌నగర్ నుంచి పార్టీ జాతీయ అధ్యక్షురాలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.మూడునగరాలపై బీజేపీ ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించింది. జాతీయ అధ్యక్షుడితోపాటు కేంద్ర మంత్రులు, రాష్ట్ర నాయకత్వం ప్రచారంలో పాల్గొంటూ రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలనే ప్రధానఅస్త్రంగా చేసుకున్నారు. నెరవేరని హామీలు, మోసపూరిత వాగ్దానాలంటూ కాంగ్రెస్‌పై విమర్శలు ఎక్కుపెట్టడంతో పాటు, బీఆర్ఎస్ ఓటు బ్యాంక్‌ను చీల్చే ప్రయత్నాలు కూడా సాగిస్తున్నట్లు రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గత పాలనపై నమ్మకంతో ముందడుగు ప్రతిపక్షంగా ఉన్నభారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) గత పదేళ్లపాలనలో తాము చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలనే ప్రధాన ఆయుధంగాప్రచారం




చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ల గడిచినా ఇచ్చిన హామీలు అమలు కాలేదని, ప్రజలు నిరాశ చెందుతున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. నగరపాలక,పుర పాలక సంఘాల వారీగా ఇన్‌చార్జ్‌లను నియమించి, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులుముమ్మరంగా ప్రచారంలో పాల్గొంటున్నారు.పార్టీ ప్రధాన నేతలు వ్యూహాత్మక దిశానిర్దేశం చేస్తూ, ఎక్కువ స్థానాలు దక్కించుకోవాలనే లక్ష్యంతో ముందుకుసాగుతున్నారు.రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల మధ్య ఉన్న విభేదాలు, అలాగే గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన పనులు ప్రజలకు ఇంకా గుర్తున్నాయన్న నమ్మకంతో ఈ ప్రభావం ఫలితాలపై పడుతుందని పార్టీ నేతలు భావిస్తున్నారు. రాష్ట్రంలో ఏడు(7)నగర పాలక సంస్థలు, 116 పురపాలక సంఘాల ఎన్నికల్లో మొత్తం 12,944 (ఏకగ్రీవలతో కలిపి)మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఎన్నికల్లో పార్టీలవారీగా పోటీచేస్తున్న స్థానాలు గమనిస్తే రాజకీయ ఉత్సాహం ఏస్థాయిలో ఉందో అర్థమవుతుంది. కాంగ్రెస్: 2,948 స్థానాలు (98.3 శాతం), బీఆర్ఎస్: 2,878 స్థానాల (96శాతం), బీజేపీ: 2,634 స్థానాలు (87.3శాతం), స్వతంత్రులు: 2,786 స్థానాలు (94శాతం), జనసేన: 332 (11.1 శాతం),మజ్లిస్: 282 (9.4 శాతం), ఆల్ఇండియా ఫార్వర్డ్ బ్లాక్: 288 (11.1 శాతం ),బీఎస్పీ: 213 (7.1 శాతం), సీపీఐ:168(5.6 శాతం), సీపీఎం: 108 (4.2 శాతం), ఐయూఎంఎల్:9 (0.3శాతం ). 7, కార్పొరేషన్లు, పురపాలక వారీగా ఏడు కార్పోరేషన్ల పరిధిలో 414 డివిజన్ ఉండగా 2,225 మంది పోటీలో ఉన్నారు. పురపాలికల వారీగా చూస్తే 116లో 10,719 మంది పోటీ చేస్తున్నారు. ఈ గణాంకాలు పట్టణ,నగర రాజకీయాల్లో ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్రుల ప్రభావం కూడా గణనీయంగా ఉందని స్పష్టం చేస్తున్నాయి. శ్రీమంతుల ఆధిపత్యం ఖర్చుతో కూడిన రాజకీయాలు పుర(నగర)పాలక పోరులో మరో ముఖ్యమైన అంశంధనం ప్రభావం. గతంలో ప్రజాసేవ చేయాలన్న భావనతో సామాన్యులు, సామాజిక కార్యకర్తలు రాజకీయాల్లోకి వచ్చేవారు. కానీ ప్రస్తుతం ఎన్ని కలు ఖర్చుతో కూడిన వ్యవహారంగా మారడంతో, సమాజంపై అవగాహన, సేవాభావన ఉన్న చాలామంది పోటీకి వెనుకడుగు వేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రధాన పార్టీలు ఆర్థికంగా బలమైన శ్రీమంతులకు, వ్యాపారవేత్తలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాయన్నది నిర్వివాదాంశం. వ్యాపారాలు, మైనింగ్, కాంట్రాక్టులు, రియల్ ఎస్టేట్ రంగాల్లో ఉన్నవారు పెద్ద సంఖ్యలో రాజకీయాల్లోకి వస్తున్నారు. కొన్నిచోట్ల పార్టీ టిక్కెట్లు దక్కకపోయినా, స్వతంత్రులుగా బరిలోకి దిగినరు. వార్డు కౌన్సిలర్ పదవికన్నా, భవిష్యత్తులో చైర్మన్,అధ్యక్ష స్థానాలపై కన్నేసిన వారే ఎక్కువగా కనిపిస్తున్నారు.ఈ పోటీతో ఎన్నికల ఖర్చు క్రమంగా పెరుగుతూ,సామాన్యులకు అందని స్థాయికి చేరుతోంది. యువత,మహిళలు పాల్గొనడం ఆశాజనక సంకేతం.ఈసారి పుర(నగర)పాలక ఎన్నికల్లో యువరక్తం పెద్ద ఎత్తున ముందుకొచ్చింది. మొత్తం12,944 మంది అభ్యర్థుల్లో 56.1శాతం మంది 40ఏళ్లలోపుయువత ఉండటం విశేషం. వీరిలో దాదాపు70శాతం మంది గ్రాడ్యుయేట్లు,అండర్ గ్రాడ్యుయేట్లు కావడం పట్టణ పాలనపై చదువుకున్న యువత ఆసక్తి పెరుగుతున్నదానికి నిదర్శనం. అలాగే మహిళల భాగస్వామ్యం కూడా గణనీయంగా ఉంది. ఈ ఎన్నికల్లో యువకులు, మహిళలు, శ్రీమంతులు, పోటీ చేసిన వారు తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. కానీ అసలు కీలకపాత్ర మాత్రం ఓటర్లదే. ప్రచార ఆర్భాటాలు, హామీల వర్షం, వ్యక్తిగత ప్రలోభాలకు లోనుకాకుండా, తమ నగరాలపట్టణాల అభివృద్ధికి నిజంగా పని చేసే వారిని ఎంపిక చేయాల్సిన బాధ్యత ఓటర్లపై ఉంది. నేటి ఓటు రేపటి ఐదేళ్ల పట్టణాల (నగరాల) అభివృద్ధికి తోడ్పడుతూ.. ప్రజలకు సేవకులుగా, పాలకుల ఒప్పందం లాంటిదని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. మంచి నాయకత్వాన్ని ఎంచుకున్నప్పుడే పట్టణాలు, నగరాలు అభివృద్ధి చెందుతాయి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి.అందుకే విచక్షణతో, స్వేచ్ఛగా మీ ఓటును వినియోగించండి.ప్రజా గెలుపే ప్రజాస్వామ్యానికి నిజమైన గెలుపు. ●

# విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ సమర్థనీయమా?

సి.హెచ్.ప్రతాప్

భారతదేశ ఇంధన రంగంలో విద్యుత్ పంపిణీ సంస్థల ప్రైవేటీకరణ అంశం ప్రస్తుతం ఒక కీలక చర్చనీయాంశంగా మారింది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ డిస్కంలు తీవ్రమైన ఆర్థిక నష్టాల్లో ఉండటం, పెరుగుతున్న బకాయిలు, సాంకేతిక లోపాల కారణంగా కేంద్ర ప్రభుత్వం ఈ ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తోంది.ప్రస్తుతం దేశంలోని డిస్కంల మొత్తం అప్పులు దాదాపు 6లక్షల కోట్ల రూపాయలకు పైగా ఉండటం ఈ సంస్కరణల ఆవశ్యకతను తెలియజేస్తోంది.ప్రభుత్వరంగ సంస్థల ఆర్థిక స్థితిగతులు నానాటికీ దిగజారుతుండటంతో వ్యవస్థలో సమూల మార్పులుతీసుకురావాలని పాలకులు నిర్ణయించారు. డిస్కంల ప్రైవేటీకరణకు సంబంధించిన ఇటీవలి ప్రతిపాదనను 16వ ఆర్థిక సంఘం ముందుకు తెచ్చింది. పార్లమెంటులో సమర్పించిన తన నివేదికలో, దీర్ఘకాలిక ఆర్థిక నష్టాలను అధిగమించడానికి నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి విద్యుత్ పంపిణీ సంస్థలప్రైవేటీకరణను ప్రోత్సహించాలని కమిషన్ సిఫార్సు చేసింది. డిస్కంలను ప్రైవేట్ పెట్టుబడిదారులకు మరింత ఆకర్షణీయంగా మార్చడానికి ప్రత్యేక యంత్రాంగాలను రూపొందించాలని,ఆర్థిక పునర్నిర్మాణ మద్దతు ద్వారా ప్రైవేటీకరణను ప్రోత్సహించాలని సూచించింది. నీతి ఆయోగ్ కూడా విద్యుత్ రంగంలో సామర్థ్యాన్ని పెంచడానికి ప్రైవేట్ భాగస్వామ్యం అవసరమని బలంగా సిఫార్సు చేయగా, విద్యుత్ చట్ట సవరణ బిల్లు ద్వారా ఈ సంస్కరణలను అమలు చేయాలని కేంద్రప్రభుత్వం భావిస్తోంది.డిస్కంల ప్రైవేటీకరణ వల్ల అనేక అవకాశాలు ఉన్నాయి. ప్రధానంగా ప్రైవేట్ సంస్థల ప్రవేశంతో ఈ రంగంలోకి అత్యాధునిక సాంకేతికత, భారీ పెట్టుబడులు వస్తాయి. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, విద్యుత్ చౌర్యం నివారణ, పంపిణీ వ్యవస్థల ఆధునికీకరణ వేగవంతం అవుతుంది. ఉదాహరణకు ఢిల్లీలో విద్యుత్ పంపిణీని ప్రైవేటీకరించిన తర్వాత 'అగ్రిగేట్ టెక్నికల్ అండ్ కమర్షియల్' నష్టాలు 50 శాతం నుండి కేవలం 8శాతానికి తగ్గాయి. ప్రైవేట్ యాజమాన్యంలో జవాబుదారీతనం పెరగడం వల్ల నిర్వహణ సామర్థ్యం మెరుగుపడుతుంది. విద్యుత్ కోతలు తగ్గడం, నాణ్యమైన విద్యుత్ సరఫరా జరగడం వల్ల పారిశ్రామిక,వాణిజ్య రంగాలు మరింత వృద్ధి చెందుతాయి. పోటీ పెరగడంవల్ల వినియోగదారులకు మెరుగైన సేవలు అందుతాయి. ప్రభుత్వంపై పడుతున్న ఆర్థిక భారం తగ్గి, ఆ నిధులను ఇతర సంక్షేమ పథకాలకు మళ్లించే అవకాశం ఉంటుంది. అయితే ఈప్రక్రియలో అనేక సవాళ్లు కూడా దాగిఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలకువిద్యుత్ సరఫరా చేయడం ప్రైవేట్ సంస్థలకు భారంగా అనిపిస్తే, ఆప్రాంతాల అభివృద్ధి కుంటు పడే ప్రమాదం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం రైతులకు, పేద వర్గాలకు ఇస్తున్న విద్యుత్ సబ్సిడీల భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఒడిశాలో మొదట చేపట్టిన ప్రైవేటీకరణ ప్రయోగం ఆశించిన ఫలితాలను ఇవ్వకపోవడం,ప్రైవేట్ సం స్థలుమధ్యలోనే తప్పుకోవడం వంటి ఉదాహరణలు భయాం దోళనలకు కారణమవుతున్నాయి. ప్రైవేటీకరణ వల్ల ప్రభుత్వ ఉద్యోగుల భద్రత దెబ్బతింటుందనే వాదనతో కార్మిక సంఘాలు ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ అంశంపై కేంద్రం నిర్ణయాలు తీసుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని కేరళ, తెలంగాణ వంటి రాష్ట్రాలు వాదిస్తున్నాయి. ●

# పార్టీ కార్యకర్తలు కూరలో కరివేపాకులా!

కైలసాని శివప్రసాద్

రాజకీయ పార్టీల మనుగడ వెనుక ఆపార్టీ కార్యకర్తల శ్రమ, త్యాగం ఆధారపడి ఉన్నాయనేది నిర్వివాదాంశం. అదే రాజకీయ పార్టీలు ఇటీవలి కాలంలో కార్యకర్తల పట్ల అనుసరిస్తున్న వైఖరి అవకాశవాదాన్ని బట్టబయలు చేస్తూ ఉండడం గమనార్హం. ముఖ్యంగా ఈ పరిణామంప్రాంతీయ పార్టీలలో నూటికి నూరు శాతం కనిపిస్తూ ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాలలోని రాజకీయాలు క్షుణ్ణంగా పరిశీలిస్తే ఈ విషయం సామాన్య మానవునికి సైతం సులభంగా అర్థమవుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం, వై.యస్.ఆర్.కాంగ్రెస్, జనసేన పార్టీలు, తెలంగాణా రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రధానంగా ప్రాంతీయ పార్టీలగా మనుగడ సాగిస్తున్నాయి. 1982 లో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ22సంవత్సరాల 302 రోజులు,2001లో ఆవిర్భవించిన తెలంగాణా(భారత)రాష్ట్ర సమితి పార్టీ 9 సంవత్సరాల 187 రోజులు,2011లో ఆవిర్భవించిన వై.యస్.ఆర్.కాంగ్రెస్స్ పార్టీ 5సంవత్సరాలు అధికారం అనుభవించాయి. 2014లో ఆవిర్భవించిన జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత 17 నెలల నుంచి ప్రధాన భాగస్వామిగా అధికారంలో ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన పార్టీల కూటమి ఇంకా 3 సంవత్సరాలకు పైగా కచ్చితంగా అధికారంలో ఉంటాయి. కార్యకర్తల సమయం, డబ్బు,కుటుంబాల త్యాగ ఫలితంగానే ఈ విధంగా ప్రాంతీయ పార్టీలు అధికారాన్ని అనుభవిస్తూ సుదీర్ఘ కాలం నుంచి మనుగడ సాగిస్తున్నాయనడంలో ఎటువంటి సందేహంలేదు. కానీ కార్యకర్తలు చనిపోయినప్పుడు సంబంధిత కుటుంబానికి పార్టీ తరపున ఇన్సూరెన్సు చెక్, కార్యకర్తకు లేదా వారి కుటుంబంలో ఎవరికైనా అనారోగ్యం కలిగితే వారికి సి.ఎం రిలీఫ్ ఫండ్ తప్ప కార్యకర్తలకు ఇతర లబ్ధి చేకూరుతున్నట్లు ఏమీ కనిపించడం లేదు. వాస్తవంగా రాజకీయ చదరంగంలో పావులుగా మారి చురుకుగా ఉండేకార్యకర్తలు అనేకమంది కేసులలో ఇరుక్కుంటున్నారు. వారిని పట్టించుకునే నాథుడేలేక వారు అష్టకష్టాలు అనుభవిస్తున్నారు. మరి కొంత మంది ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. రాజకీయ వైరంలో ప్రాణాలు కోల్పోయిన కార్యకర్త కుటుంబ సభ్యులను సంబంధిత పార్టీ స్థానిక నాయకులు కలిసి తాత్కాలిక ఖర్చులకు కొద్దిగా డబ్బులు ఆ కుటుంబానికి ఇచ్చి పార్టీ మీకు అండగా ఉంటుందని సమయానుకూల హామీలు గుప్పిస్తారు. తరువాత ఎవరి దారి వారిదే. ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలు మాత్రం రోడ్ల పాలే. కార్యకర్తలు తమ పార్టీలను అధికారంలోకి తీసుకు వచ్చేందుకు ప్రాణాలు సైతం పణంగా పెడుతున్నారు. కానీ రాజకీయ పార్టీలు అందుకు పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తూ ఉండడం గమనార్హం. అధికారంలో లేనప్పుడు కుటుంబ సభ్యులుగా, అధికారంలో ఉన్నప్పుడు అంటరాని వారుగా చూస్తూ కార్యకర్తల జీవితాలతో రాజకీయ పార్టీలు ఆడుకుంటున్నాయని కచ్చితంగా చెప్పవచ్చు. ఈ పరిణామం అన్ని ప్రాంతీయ పార్టీలలో కనిపిస్తూ ఉంది. ప్రాంతీయ పార్టీలు అన్నీ వ్యక్తిగత పార్టీలు. అందువలన ఆ పార్టీలన్నీ వాటి అధినేతలైన ఏక వ్యక్తి నిర్ణయాలపైన ఆధారపడి వ్యవహారాలు నడిపిస్తూ ఉంటాయి. గత కొద్దికాలంగా ఈ పార్టీల



లో సిద్ధాంతాలు, విలువలు ఏమీ కనిపించడం లేదు. అధికారమే ధ్యేయంగా పార్టీలు రాజకీయ కార్యకలాపాలు నిర్వహిస్తూ ఉండడం గమనార్హం. అధికారం లేనప్పుడు క్షేత్ర స్థాయిలో అంకితభావంతో కష్టపడి పార్టీకి పని చేసినవారికే టికెట్లు ఇస్తామని కార్యకర్తలకు, పార్టీ నాయకులకు పార్టీల అధిష్టానం తెలియచేస్తూ ఉంటుంది. పార్టీల అధిష్టానం మాటలను నమ్మి కార్యకర్తలు, నాయకులు ఇల్లూ, వళ్లూ గుల్ల చేసుకుని పార్టీకి కష్టపడుతూ ఉంటారు. కానీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ గెలుపు గుర్రాలకే టికెట్లు అంటూ పార్టీల అధిష్టానం స్వరంలో మార్పు కనిపిస్తూ ఉండడం నిత్యకృత్యంగా మారింది. అందుకు అనుగుణంగా డబ్బు, కులం, పరపతి కలిగిన వ్యక్తులను ఎక్కడెక్కడినుంచో తెచ్చుకుని వారికి ఎం.ఎల్.ఏ, ఎం.పి. టికెట్లు కేటాయిస్తున్నారు. మరికొన్ని పార్టీలైతే అప్పటి వరకు తమ పార్టీ కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురిచేసిన ప్రత్యర్థి పార్టీ నాయకులను స్థానిక కార్యకర్తలు, నాయకుల అభీష్టానికి వ్యతిరేకంగా పార్టీలో చేర్చుకుని వారికి టికెట్లు ఇస్తూ ఉన్నాయి. అయినా అధికారం కొరకు కార్యకర్తలు, నాయకులు అధినేత నిర్ణయాన్ని గౌరవించి తమ అభ్యర్థి విజయానికి కష్టపడుతున్నారు. అధికారం లభించాకయినా రాజకీయ పార్టీలు కార్యకర్తలకు న్యాయం చేస్తున్నాయా? అంటే అదీ లేదు. అధికారం లభించాక డబ్బు, కులం, పరపతి అవసరం లేని శాసనసభ్యుల కోటాలో, గవర్నర్ కోటాలో శాసన మండలి స్థానాలు, రాజ్యసభ స్థానాలు ప్రతిపార్టీకీ అనేకం లభిస్తాయి. క్షేత్ర స్థాయిలో పార్టీ కొరకు కష్టపడే కార్యకర్తలను నాయకులుగా తయారుచేసి వారికి న్యాయం చేయాలని ఈ ప్రాంతీయ పార్టీలకు నిజంగా ఉంటే ఈ పదవులువారికి ఇవ్వవచ్చు. కానీ ఇప్పటి వరకు ఏపార్టీ అయినా సామాన్య కార్యకర్తకు ఎం.ఎల్.ఏ కోటా, గవర్నర్ కోటాలోని శాసన మండలిలో స్థానం లేదా రాజ్యసభలో స్థానం కల్పించాయా? కార్యకర్తల చేత జీవితాంతం జెండా మోపిస్తారు. ఇటీవలి కాలంలో గ్రామ స్థాయి నాయకునికి రాష్ట్ర స్థాయి పదవులు, ఎం.ఎల్.ఏ స్థాయి, రాష్ట్ర స్థాయి నాయకునికి చిన్న,చిన్న డైరెక్టర్ పదవులుకేటాయించడం అన్ని పార్టీలలో కనిపిస్తూ ఉంది. ఈ పరిణామాలు ఎందుకు జరుగుతున్నాయో? ఆపార్టీల అధిష్టానానికే తెలియాలి. సాంకేతికత, సలహాదారులపై ఎక్కు వగా ఆధారపడుతూ ఉండడంతో పార్టీల అధినేతలకు, క్షేత్ర స్థాయిలో పార్టీకి చిత్తశుద్ధితో పనిచేసే కార్యకర్తకు మధ్య తీవ్ర అగాధం ఏర్పడింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. కార్యకర్తలతో సమావేశమై వారిని స్వేచ్ఛగా మాట్లాడ నిచ్చేపరిస్థితి ఏఅధినేత చేయడం లేదు. కార్యకర్తను స్వేచ్ఛగా మాట్లాడనిస్తేనే కదా పార్టీలోటుపాట్లు అధినేతకు తెలిసేది. కార్యకర్త దగ్గర తాము చేసే తప్పులను చెప్పించుకు నేందుకు ఏ పార్టీ అధినేత సాహసించడం లేదు. తాము చెప్పిందే కార్యకర్తలు వినాలి అనే ధోరణితో ప్రతి పార్టీ అధి నేత వ్యవహరిస్తూ ఉన్నారు. ఒక వేళ ఏ కార్యకర్త అయినా అధినేతలు చేసే తప్పులు ఎత్తిచూపితే ఆ కార్యకర్త బ్రతుకు బస్టాండే. అదేవిధంగా క్షేత్రస్థాయిలో అష్టకష్టాలు అనుభవిస్తూ పార్టీకి కష్టపడి పనిచేసే కార్యకర్తను మించి సోషల్ మీడియాలో ప్రత్యర్థులపై పోస్టులు పెట్టే వారికి, ప్రత్యర్థి పార్టీల నేతలను తిట్టేవారికి, భజనపరులకు ఇటీ వల అన్నిపార్టీలు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ఉండడం స్పష్టంగా కని పిస్తూ ఉంది. పార్టీలు చేసేమంచి పనులను గ్రామస్థాయిలో ప్రజలకు తెలియచేసేది అధినేతలు ఇచ్చేఅలివికాని హామీలను క్షేత్రస్థాయిలో ఇంటింటికీ తీసుకుపోయేది, అధినేతలు ప్రత్యర్థిపార్టీలపై రాజకీయ అవసరాలకొరకు చేసే విమర్శలకు క్షేత్రస్థాయిలోఅండగా నిలబడేది కార్యకర్తలే. ●

## చెట్టుకు ఉరేసుకొని ప్రేమ జంట ఆత్మహత్య

**సిద్ధిపేట రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ప్రేమ జంట చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం పెద్ద లింగారెడ్డిపల్లి శివారులో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామస్తులు, రూరల్ పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. నారాయణ రావుపేట మండల కేంద్రానికి చెందిన శ్రవణ్(24), చిన్నకోడూరు మండలం పెద్దకోడూరుకు చెందిన బోనల నవ్య(18) ఇద్దరు ప్రేమించుకొని పెళ్లి చేసుకోవడానికి సిద్దమయ్యారని తెలిపారు. వరసకు స్వంత బావ, మరదలైన ప్రేమ జంటకు ఏమైందో ఏమో కానీ పెద్ద లింగారెడ్డి శివారులో ఒకే చెట్టుకు ఇద్దరు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. వీరి ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది. ఈ విషయం తెలుసుకున్న సిద్దిపేట ర రూరల్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని వివ రాలను సేకరించి బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కెవైసి మోసాలపై ఉద్యోగులకు అప్రమత్తత అవసరం

## ఆర్‌బిఐ అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆర్‌టిసి ఎండి నాగిరెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** కెవైసీ మోసాలపై ఉద్యోగులకు అప్ర మత్తత ఎంతో అవసరమని ఆర్‌టిసి విసి, ఎండీ వై.నాగిరెడ్డి అన్నారు. ఆర్‌టిసి సౌజన్యంతో ఆర్‌టిసి బస్సులు, టికెట్లపై అవగాహన కల్పించ నున్నట్టు తెలిపారు. ఆర్‌బిఐ బ్యాంకు ఖాతాదారులు తమ కెవైసీ వివరాలను సకాలంలో అప్డేట్ చేసుకోవాలని కోరుతూ ఆర్‌బిఐ రూపొందించిన ప్రజా అవగాహన ప్రచార పోస్టర్‌ను ఎండీ వై. నాగిరెడ్డి సోమవారం బస్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆర్‌బిఐ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ కెవైసీ అప్ డేట్ చేసుకోవడం చాలా ముఖ్యమన్నారు. ఆర్‌బిఐ నిబంధనలకు అనుగుణంగా ఖాతాదారులలో ప్రతి ఒక్కరూ అప్డేట్ చేసుకోవడం ఎంతో అవససరమని, లావాదేవీలు ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగుతాయనే విషయాన్ని ఉద్యోగులు మరవకూడద న్నారు. కె.వై.సి ప్రాధాన్యతను ఆర్‌బిఐ అధికారులు వివరిస్తూ.. ఆన్‌లైన్, ఏటీఎం, బ్యాంక్ బిజినెస్ కరెస్పాండెంట్, బ్యాంకు శాఖ ద్వారా కెవైసీ అప్డేట్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆధార్, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్ వంటి చెల్లుబాటు అయ్యే డాక్యుమెంట్లు సమర్పించవచ్చన్నారు. ఈ నెల 9 నుంచి 13 వరకు ఆర్‌బిఐ "కెవైసి -సురక్షి త బ్యాంకింగ్‌కు మీ తొలి అడుగు" అనే థీమ్‌తో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను నిర్వహిస్తోందని తెలిపారు. బస్సు టిక్కెట్ల వెనుక భాగంలో ఎఫ్ఎల్‌డబ్ల్యూ థీమ్ సందేశాలను ముద్రించడం ద్వారా రోజుకు సుమారు 20 లక్షల మంది ప్రయాణికులకు, వారం పాటు మొత్తం సుమారు 1.4 కోట్ల మందికి ఈ సందేశం చేరుతోంది. అదనంగా సుమారు 120 ఆర్‌టిసి బస్సుల వెనుక భాగంలో ఎఫ్ఎల్‌డబ్ల్యూ థీమ్ పోస్టర్లను ప్రదర్శించడం ద్వారా విస్తృత ప్రచారం, పునరావృత అవగాహన కల్పించబడుతోందని ఆర్‌బిఐ అధికారులు వెల్లడించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అర్‌బిఐ జనరల్ మేనేజర్ ముత్యాల జ్ఞాన సుప్రభాత్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు యశ్వంత్ సాయి చిట్టెంశెట్టి, రాములు సభావత్ పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వము
స్పెషల్ కలెక్టర్ వారి కార్యాలయం (భూ.సే.) & కమీషనర్
జి.హెచ్.ఎం.సి., హైదరాబాద్.

గెజిట్ నెం. GHMC-09 తేది: 27.01.2026
నెం. C/288/2025 తేది: 27.01.2026

**సరిదిద్దుకోవాల్సినది**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, కొత్తగూడ, కొండాపూర్ మరియు గచ్చిబౌలి గ్రామాలలో ఉన్న కొత్తగూడ క్రాస్ రోడ్ మీదుగా గచ్చిబౌలి ఫ్లైఓవర్ నుండి కొండాపూర్ ఆర్‌టిఏ కార్యాలయం వరకు ప్రతిపాదిత 200 అడుగుల వెడల్పు గల రహదారి (అంజయ్య నగర్ నుండి రాఘ్మి టవర్ రోడ్ వరకు హెచ్-సిటీ కార్యక్రమం కింద) ద్వారా ప్రభావితమైన, కొత్తగూడ గ్రామంలోని సర్వే నెం.37/A/2, 37/A/3, 37/A/4, 37/A/5, మరియు 37/A/6 లలో వరుసగా 455.33 చదరపు గజాలు, 400.00 చదరపు గజాలు, 400.00 చదరపు గజాలు, 399.78 చదరపు గజాలు, మరియు 400.00 చదరపు గజాల విస్తీర్ణంలో గల భూమికి మరియు కొండాపూర్ గ్రామంలోని సర్వే నెం.6/7లో 202.44 చదరపు గజాల విస్తీర్ణంలో గల భూమికి సంబంధించి, 2013వ సంవత్సరం చట్టం 30లోని సెక్షన్ 19 (1) ప్రకారం జారీ చేయబడిన ప్రకటన గెజిట్ నెం.GHMC-31, తేది: 03.09.2025లో ప్రచురించబడినది.

అయితే, సదరు ప్రకటనలో (05) ఆస్తులకు సంబంధించిన సర్వే నంబర్లు మరియు గ్రామం పేరు, అలాగే (01) ఆస్తికి సంబంధించిన విస్తీర్ణం పొరపాటుగా పేర్కొనబడ్డాయి. కావున, సదరు ప్రకటనకు సవరణ (ఎర్రాటా) ఈ క్రింది విధంగా ఉంది:

| క్ర. సం. | కొరకు: బాధిత యజమాని / ఆసక్తి గల వ్యక్తి పేరు మరియు చిరునామా | ప్రకటించిన విస్తీర్ణం చదరపు గజాలలో | సర్వే నెం. & గ్రామం | చదవండి: విస్తీర్ణం చదరపు గజాలలో, సర్వే నెం. మరియు సరిచేయబడ్డ గ్రామం |
|---|---|---|---|---|
| 1 | శ్రీ ఎన్. వేణు గోపాల్ తండ్రి ఎన్. గోవింద స్వామి ప్లాట్ నెం.01 | 455.33 | 37/A/2 కొత్తగూడ | 6/2 కొండాపూర్ |
| 2 | శ్రీమతి చలసాని రజని తండ్రి శ్రీ సిహెచ్.సత్యనారాయణ, ప్లాట్ నెం.04 | 400.00 | 37/A/3 కొత్తగూడ | 6/3 కొండాపూర్ |
| 3 | శ్రీ కాజా వెంకట అనిల్ కుమార్ తండ్రి కె.ఎస్. మూర్తి ప్లాట్ నెం.05 | 400.00 | 37/A/4 కొత్తగూడ | 6/4 కొండాపూర్ |
| 4 | 1. డా॥ వి. చంద్ర మోహన్ తండ్రి వి. శ్రీ వి. సీతా సత్యనారాయణ 2. డా॥ పి. రూప భర్త డా॥ వి. చంద్ర మోహన్ ప్లాట్ నెం.06 | 399.78 | 37/A/5 కొత్తగూడ | 6/5 కొండాపూర్ |
| 5 | 1. శ్రీ ఏవిఎస్ఆర్ హరి హర కుమార్ రెడ్డి 2. శ్రీ వి. రిషి కాంత్ 3. శ్రీ ఎస్. జవహర్ రెడ్డి ప్లాట్ నెం.08 | 400.00 | 37/A/6 కొత్తగూడ | 6/6 కొండాపూర్ |
| 6 | శ్రీ రాజేంద్ర ప్రసాద్ ప్లాట్ నెం.9 | 202.44 | 6/7 కొండాపూర్ | 204.77 |

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, భూ.సే., జి.హెచ్.ఎం.సి., హైదరాబాద్.
సం/- స్పెషల్ కలెక్టర్ (భూ.సే.) & కమీషనర్, జి.హెచ్.ఎం.సి., హైదరాబాద్.
DIPR No. 1113/LA/PP-Advt/Agency/2025-26


## మనసు మార్చుకున్న ఎమ్మెల్యే రాజాసింగ్!

### మున్సిపోల్స్‌లో బిజెపికి ఓటు వేయాలని పిలుపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజకీయాల్లో సంచలనాలకు కేరాఫ్ అడ్రస్ అయిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌లో అనూహ్య మార్పు వచ్చింది. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కొంతకాలంగా తెలంగాణ బీజేపీ నేతలపై ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్రవిమర్శలు గుప్పిస్తున్నారు. కొద్ది నెలల కిందట ఆయన బీజేపీకి రాజీనామా కూడా చేశారు. అయినప్పటికీ పలు సందర్భాల్లో బీజేపీ తెలంగాణ నాయకత్వంపై రాజాసింగ్ పలు విమర్శలు గుప్పిస్తూ వస్తున్నారు. బీజేపీకి దూరంగా ఉంటూ వస్తున్న రాజాసింగ్ ఉన్నట్టుండి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని ఓటర్లకు పిలుపునిస్తూ వీడియో సందే శాన్ని విడుదల చేయడం ప్రాధాన్యత సంత రించుకుంది. ప్రధాని మోడీ ముఖం చూసి ప్రజలు బీజేపీకి ఓటు వేయాలని రాజాసింగ్ పిలుపునిచ్చారు.

# అసోం సిఎం హిమంతబిశ్వపై సిపికి అసదుద్దీన్ ఒవైసీ ఫిర్యాదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వపై మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ హైదరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఓ వర్గం వ్యక్తులను తుపాకీతో కాలుస్తున్నట్లుగా ఉన్న వీడియోను హిమంత సోషల్ మీడియాలో షేర్ చేశారు. సోషల్ మీడియాలో విమర్శలు రావడంతో ఈ వీడియోను బీజేపీ తొలగించింది. ఈ వీడియోపై అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా స్పందించారు. ముస్లింలను కాల్చుతున్నట్లుగా ఉన్న హింసాత్మక వీడియో నేపథ్యంలో హిమంతపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని అసదుద్దీన్ ఒవైసీ డిమాండ్ చేశారు.

ముస్లింలను రెచ్చగొట్టేలా దురుద్దేశపూర్వకంగా ఈ వీడియోను పోస్టు చేసినందుకు చర్యలు తీసుకోవాలని, అసోం ముఖ్యమంత్రి రెండు మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అసదుద్దీన్ ఒవైసీ విమర్శించారు. ఆయన తీరు జాతీయ సమైక్యతకు విఘాతం కలిగించేలా ఉందని మండిపడ్డారు.

ఈ మేరకు ఈ విడియోను పోస్టు చేసిన హిమంత బిశ్వపై చర్యలు తీసుకోవాలని పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. దురదృష్టవశాత్తు, జాతి విద్వేష ప్రసంగం కొందరికి అల వాటుగా మారిందని పేర్కొన్నారు. కొన్నేళ్లుగా హిమంత బిశ్వశర్మకు సామాజిక మాధ్యమాల్లో, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, బహిరంగ సభలు, ఇతర వేదికలలో ఒక వర్గానికి వ్యతిరేకంగా ప్రకటనలు చేస్తున్నారని కమిషనర్‌కు ఇచ్చిన ఫిర్యాదు లేఖలో పేర్కొన్నారు.

ఆయన చేసిన ప్రసంగాలు అన్ని వేదికల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ముస్లింలను రెచ్చగొట్టేలా మాట్లాడుతూ, రెండు వర్గాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

## స్థానిక నాయకత్వం ఓటర్లకు అందుబాటులో ఉండాలి

### పోల్ మేనేజ్‌మెంట్‌పై సిఎం రేవంత్ జూమ్ మీటింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 9:** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పార్టీ ముఖ్య నేతలతో జూమ్‌లో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి పార్లమెంటు నియోజక వర్గాల వారీగా తాజా రాజకీయ పరిణామాలపై ఆరా తీశారు. సోమవారం కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, డీసీసీ అధ్యక్షులు, ప్రభుత్వ సలహాదారులు మున్సిపల్ ఎన్నికలపై సంబంధించి జరిగిన జూమ్ సమావేశంలో పాల్గొన్నారు. ప్రతి ఓటరు పోలింగ్ స్టేషన్‌కు వచ్చి ఓటు వేసేటట్లు స్థానిక నాయకత్వం చొరవ చూపాలని సీఎం దిశానిర్దేశం చేశారు. దాదాపు రెండుగంటలు కొనసాగిన జూమ్ సమావేశంలో పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి సారించారు. రెండు రోజుల పాటు స్థానిక నాయకత్వం ఓటర్లకు అందుబాటులో ఉండాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



## హాంకాంగ్ మీడియా టైకూన్‌కు

# 20 యేళ్ల జైలు!

**హాంకాంగ్, ఫిబ్రవరి 9:** హాంకాంగ్‌లో ప్రజాస్వామ్య ఉద్యమానికి మద్దతుగా నిలిచిన మీడియా దిగ్గజం, యాపిల్ డైలీ పత్రిక వ్యవస్థాపకుడు జిమ్మీ లాయ్‌కు స్థానిక కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. 78 ఏళ్ల జిమ్మీ లాయ్‌పై జాతీయ భద్రతా చట్టం కింద ఈ తీర్పునిచ్చింది. హాంకాంగ్‌లో ఈ చట్టం కింద విధించిన అత్యంత కఠినమైన శిక్ష ఇదే కావడం గమనార్హం. విదేశీ శక్తులతో కుమ్మక్కై చైనా, హాంకాంగ్‌లపై ఆంక్షలు విధించేలా కుట్ర పన్నారని, దేశద్రోహపూరిత కథనాలను ప్రచురించారని జిమ్మీ లాయ్‌పై అభియోగాలు నమోదయ్యాయి. ఈ ఆరోపణలపై విచారణ జరిపిన ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం ఆయనను దోషిగా నిర్ధారించింది. 2019 నాటి ప్రజాస్వామ్య అనుకూల నిరసనల తర్వాత ఈ కుట్రలకు జిమ్మీ లాయ్ 'మాస్టర్‌మైండ్'గా వ్యవహరించారని కోర్టు పేర్కొంది. 2020లో బీజింగ్ ప్రభుత్వం హాంకాంగ్‌లో వివాదాస్పద జాతీయ భద్రతా చట్టాన్ని అమలులోకి తెచ్చింది.

ఈ చట్టం కిందనే జిమ్మీ లాయ్‌ను అరెస్టు చేసి విచారించారు. మరో కేసులో గత రెండేళ్ల నుంచి ఆయన జైలు శిక్ష అనుభవిస్తుండడంతో, ఈ తాజా తీర్పుతో ఆయన మరో 18 ఏళ్లు జైల్లోనే గడపాల్సి ఉంటుందని జడ్జి పేర్కొన్నారు. ఈ తీర్పుపై జిమ్మీ లాయ్ కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది అత్యంత కఠోరమైన, క్రూరమైన శిక్ష అని ఆయన కుమారుడు సెబాస్టియన్ అన్నారు. ఈ వయసులో ఈ శిక్ష ఆయన ప్రాణాలకు ముప్పుఅని పేర్కొన్నారు. తన తండ్రి ఆరోగ్యం క్షీణిస్తోందని, ఈ శిక్షతో ఆయన జైల్లోనే అమరుడవుతారని కుమార్తె ఆవేదన వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో కొత్త మద్యం బ్రాండ్లు

## పలు విదేశీ బ్రాండ్లకు గ్రీన్ సిగ్నల్?

### 604 కొత్త బ్రాండ్లు అందుబాటులోకి వచ్చే అవకాశం

### ప్రస్తుతం అందుబాటులో 1,956 రకాల మద్యం

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో నూతన మద్యం బ్రాండ్లు అందుబాటులోకి వచ్చే అవకాశాలున్నాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోనూ కొన్ని మద్యం బ్రాండ్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. కొత్త బ్రాండ్లు, విదేశీ బ్రాండ్లు కావాలని చాలా మంది కోరుకుంటుంటారు. అయితే వారి కోరిక ఫలించేలా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొత్త బ్రాండ్లకు అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. ఈ దిశగా గతంలో ప్రభుత్వం కసరత్తు చేయగా విమర్శలు రావడంతో తాత్కాలికంగా వెనక్కు తగ్గింది. అయితే రాబడిని పెంచుకునేందుకు కస రత్తులో భాగంగా మరోమారు మరిన్ని కొత్త మద్యం బ్రాండ్లను రాష్ట్రంలో అనుమతించాలని నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 1,956 బ్రాండ్లు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తే మరో 604 మద్యం బ్రాండ్లు రాష్ట్రంలోకి అడుగుపెట్టేందుకు ఎదురు చూస్తున్నాయి. వీటి అనుమతి కోసం సుమారు 92 కంపెనీలు ఉండగా ఇందులో బ్లెండర్స్ ప్రైడ్, రాయల్ ఛాలెంజ్, సులావైన్ వంటివి ఇక్కడ ఎక్కువగా అమ్ముడయ్యే బ్రాండ్లు ఉన్నాయి. కొత్తగా రాబోతున్న వాటిలో 15 విదేశీ బ్రాండ్లు, 15 దేశీయ లిక్కర్, 7 బీర్ బ్రాండ్లు, 37 కొత్త బ్రాండ్లు ఉన్నాయని తెలుస్తోంది.

ఇటీవల ఎక్సైజ్‌శాఖ అధికారులకు భారీగా నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ (ఎన్డీపీఎల్) పట్టుబడింది. ఆ మద్యం సీసాల్లో లోకల్ బ్రాండ్లు లేక పోవడం, విదేశీ బ్రాండ్ మద్యం అక్రమ తరలింపు గుర్తించారు. ఈ ఎన్డీపీఎల్‌లో అత్యధికశాతం రాష్ట్రంలో అందుబాటులో లేని జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్‌లు ఉంటున్నాయని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం దగ్గర పెండింగ్‌లో ఉన్న బ్రాండ్లకు అనుమతి లభిస్తే ఈ ఎన్డీపీఎల్ సమస్య తగ్గుతుందని కొందరు అధికారులు పేర్కొంటున్నారు.

కొత్తవాటికి అనుమతిస్తే ఒక్కో బ్రాండు రూ.15 వేల చొప్పున అనుమతి ఫీజును వసూలు చేయనున్నారు. తద్వారా రూ.90,45,000లు ప్రభు త్వానికి రాబడి రానుంది. ఈ నేపథ్యంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిశాక కొత్త బ్రాండ్లకు గేట్లు తెరవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఏడాది మార్చి లేదా ఏప్రిల్‌లో కొత్త మద్యం బ్రాండ్లు తెలంగాణలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

## పోలీసులకు చిక్కిన 'నేపాలీ దోపిడీ ముఠా

### చోరీ సమయంలో చిక్కిన ముఠా సభ్యుడి సెల్‌ఫోన్!

### నేపాల్ హద్దులో ఇద్దరు, ముంబైలో ఒకరు

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్‌లో చోరీకి పాల్పడిన నేపాలి దోపిడీ ముఠా పోలీసులకు చిక్కినట్లు సమాచారం. ఇద్దరిని నేపాల్ హద్దులో అదుపులోకి తీసుకోగా మరొకరిని ముంబైలో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 5న జూబ్లీహిల్స్ నందగిరిహిల్స్‌కు చెందిన వ్యాపారి రవీంద్రశర్మ కుటుంబసభ్యులు బంజారాహిల్స్‌లో శుభకార్యానికి వెళ్లగా ఇంట్లో పనిచేసే నేపాలి పనిమనిషి భూపేందర్‌షాహి ఇంట్లో ఉన్న మిగిలిన పని మనుషులకు మత్తుమందు కలిపిన కూల్‌డ్రింగ్ తాగించి తన నేపాలి స్నేహి తులతో కలిసి దోపిడీకి పాల్పడిన విషయం విదితమే. కాగా, దోపిడీ ముఠాను పట్టుకొనేందుకు 9కిపైగా పోలీసుల బృందాలు నేపాల్ సరిహద్దుతోపాటు ముంబై, కోల్‌కతా, ఢిల్లీ తదితర ప్రాంతాలకు వెళ్లాయి. దోపిడీ తర్వాత ముఠా సభ్యులు పరిగెత్తే సమయంలో ఒకరి సెల్‌ఫోన్ కిందపడిపోయింది. ఆ సెల్‌ఫోన్‌ను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసు కుని పూర్తిగా విశ్లేషించారు. ఈ క్రమంలోనే నిందితులు బస్సులో నేపాల్ వైపు వెళ్తారని అనుమానించిన పోలీసులు ముందునే నేపాల్ సరిహద్దులోకి మూడు బృందాలుగా విమానాల్లో వెళ్లి భారత్-నేపాల్ సరిహద్దులో అక్కడ ఉన్న సశస్త్ర సీమా బల్(ఎస్ఎస్‌బి) బృందాలతో కలిసి దృష్టి పెట్టారు. కాగా నేపాల్ హద్దుల్లోకి వచ్చిన ప్రధాన నిందితుడు భూపేందర్ షాహితోపాటు మరొకరిని అక్కడున్న నగర పోలీసులు గుర్తించారు. వారిని పట్టుకొనే క్రమంలో ముఠా సభ్యులు పోలీసులపై దాడికి పాల్పడేందుకు యత్నించగా వారిని అడ్డుకొని అదుపులోకి తీసుకొన్నట్లు సమాచారం. చిక్కిన ముఠా సభ్యులను పోలీసులు నగరానికి తరలిస్తున్నట్లు సమాచారం. వారి వద్ద నుంచి వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

## విధి నిర్వహణలో మరణించిన హోంగార్డు కుటుంబానికి

# రూ.34 లక్షల చెక్కు అందజేత

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మల్కాజిగిరి కమిషనరేట్ (పూర్వపు రాచకొండ)లో పనిచేస్తూ మరణించిన హోంగార్డు ఎం. వెంకటేష్ 2025 ఏప్రిల్ 27వ తేదీన మరణించగా ఆయన కుటుంబానికి యాక్సిస్ బ్యాంకు అందించిన బీమా సొమ్ము 34 లక్షల రూపాయల చెక్కును మృతుడి కుటుంబానికి హోంగార్డుల విభాగం అదనపు డిజి స్వాతి లక్రా సోమవారం నాడు అందించారు. డిజిపి కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమ ంలో వెంకటేష్ భార్య, తల్లి రాగా వారికి ఈ చెక్కును స్వాతి లక్రా అందించారు. యాక్సిస్ బ్యాంకులో ఖాతాలు కలిగిన హోంగార్డులు విధి నిర్వహ ణలో చనిపోతే బ్యాంకు తరపున బీమా కింద 34 లక్షల రూపాయల నగదును అందించే విధంగా పోలీసు శాఖతో ఆ బ్యాంకు ఒప్పందం చేసుకుం ది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు విధుల్లో వుండి చనిపోయిన పలువురు హోంగార్డులకు ఆ బ్యాంకు నుంచి 34 లక్షల రూపాయల బీమా సొమ్ము అందింది. ఈ సందర్భంగా హోంగార్డుల విభాగం అదనపు డిజి స్వాతి లక్రా యాక్సిస్ బ్యాంకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో యాక్సిస్ బ్యాంకు ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, హోంగార్డుల కమాండంట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



విధినిర్వహణలో మరణించిన హోంగార్డు వెంకటేష్ కుటుంబానికి రూ.34 లక్షల చెక్కు అందజేస్తున్న హోంగార్డుల విభాగం అదనపు డిజి స్వాతిలక్రా. చిత్రంలో యాక్సిస్ బ్యాంకు అధికారులు

# నేటి నుంచి లాసెట్, పిజి లాసెట్ దరఖాస్తుల స్వీకరణ

### మే 13 తుది గడువు, మే 18న పరీక్ష, జూన్ 5న ఫలితాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు లా కాలేజీల్లో 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోర్సులో చేరడానికి నిర్వ హించే లాసెట్-2026కి సంబంధించిన దరఖాస్తులను నేటి (మంగళవారం) నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ ఈ నెల 8(ఆదివారం)న జారీ చేసిన విషయం తెలిసిందే. ఎల్ఎల్ఎంలో చేరడానికి నిర్వహించే పీజీ లాసెట్-2026 దరఖాస్తులను కూడా నేటి(మంగళవారం) నుంచే స్వీకరించనున్నారు. ఆదివారం నోటిఫికేషన్‌ను జారీ చేయగా.. నేటి నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 1 వరకు దరఖాస్తులను స్వీకరించనుండగా.. అపరాధ రుసుంతో మే 13 వరకు స్వీకరించనున్నారు. లా సెట్‌కి దరఖాస్తు ఫీజును జనరల్ అభ్యర్థులకు రూ. 900గా నిర్ణయించగా, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ. 600గా నిర్ణయించారు. ఇక పీజీ లాసెట్ ఫీజును జనరల్ వారికి రూ 1100గా నిర్ణయించగా.. ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ. 900గా నిర్ణయించారు. మే 3 నుంచి 8 వరకు దరఖాస్తుల్లో ఉన్న తప్పులను సరిచేసుకోవడానికి ఎడిట్ సౌకర్యం కల్పించారు. మే 12 నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. మే 18న ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు, తిరిగి 12.30 గంటల నుంచి 2 గంటల వరకు 3 సంవత్సరాల లా కోర్సులో చేరడానికి పరీక్షను నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటల నుంచి 5.30 గంటల వరకు 5 సంవత్సరాల లా కోర్సుతోపాటు, ఎల్ఎల్ఎంలో చేరడానికి పరీక్షను నిర్వహిస్తారు. మే 23న ప్రాథమిక కీని విడుదల చేస్తారు. మే 25 వరకు ప్రాథమిక కీపై అభ్యంతరాలను స్వీకరించి.. జూన్ 5న ఫలితాలను విడుదల చేయనున్నారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

ఇ-టెండర్ ప్రకటన నం. CAO/Con/RSP/SC/01/2026-క్యాపిటల్ (పనులు) తేది : 06.02.2026

భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారుడు 26.02.2026న 11.00 గం. వరకు క్రింది పనులు ఓపెనింగ్ కొరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.: 01 ఇ-టెండర్ నెం.: CONST-CAO-RSP-26-001 పని పేరు: HYB డివిజన్: SC-MUE సెక్షన్: మేడ్చల్ మరియు గుండ్ల పోచంపల్లి స్టేషన్‌ల మధ్య రైల్వే కి.మీ.599/02-04 వద్ద LC.No.246Aకు బదులుగా 4 లేన్ ROB నిర్మాణం. సుమారు టెండర్ విలువ (రూ): 65,63,09,867.10 బయానా (రూ): 34,41,600.00 పూర్తి చేయు కాలం (నెలలలో): 18, డిఫెక్ట్ ఎబిలిటీ కాలం (నెలలలో): 48. నాణ్యతా ప్రామాణిక అర్హత దృష్ట్యా ఇదే స్వభావ పనుల పరిగణన. "సూపర్ స్ట్రక్చర్ PSC గర్డర్ లేదా/మరియు పోస్టింగ్ గర్డర్/స్టీల్ కాంపోజిట్ కలిగిన రోడ్ బ్రిడ్జి పని/మెట్రో/రైల్వే" ఏదైనా.

క్ర.సం.: 02 ఇ-టెండర్ నెం.: CONST-CAO-RSP-26-002 పని పేరు: GNT డివిజన్: GNT-KCC సెక్షన్: నంబూరు-మంగళగిరి స్టేషన్‌ల మధ్య కి.మీ.19/7-9 వద్ద LC.No. 14కు బదులుగా 4 లేన్ ROB నిర్మాణం. సుమారు టెండర్ విలువ (రూ): 90,57,86,152.50 బయానా (రూ): 46,78,900.00 పూర్తి చేయు కాలం (నెలలలో): 18, డిఫెక్ట్ ఎబిలిటీ కాలం (నెలలలో): 48. నాణ్యతా ప్రామాణిక అర్హత దృష్ట్యా ఇదే స్వభావ పనుల పరిగణన. "సూపర్ స్ట్రక్చర్ PSC గర్డర్ లేదా/మరియు పోస్టింగ్ గర్డర్/స్టీల్ కాంపోజిట్ కలిగిన రోడ్ బ్రిడ్జి పని/మెట్రో/రైల్వే" ఏదైనా.

1. టెండర్‌దారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను. మరియు మాన్యుయల్ ఆఫర్ పరిగణింపబడదు.
2. టెండర్ నిబంధన/ఇతర వివరాలు IREPS వెబ్‌సైట్ www.ireps.gov.in వద్ద టెండర్ డాక్యుమెంట్‌లో అందుబాటులో ఉన్నాయి వాటిని డౌన్‌లోడ్ చేసుకొని ఏదైనా మార్పులు చూసి పేర్కొన్న విధంగా వెబ్‌సైట్ ద్వారా పాల్గొనవచ్చును.

డిప్యూటీ చీఫ్ ఇంజనీర్/CON/RSP/ సికింద్రాబాద్

ఇ-టెండర్ నోటీసు నం. GEM/2026/B/7197249

కింది పనుల కోసం కాంట్రాక్టర్ల నుండి ఇ-టెండర్లను దిగువ సంతకందారు 02.03.2026వ తేదీన ఉదయం 10.00 గంటల వరకు ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 01 టెండర్ టైటిల్: GNT డివిజన్: TRD డిపో NLPD & VKN TRD డిపోలో TRD ఆస్తుల యొక్క సాధారణ నిర్వహణ మరియు బ్రేక్‌డౌన్ పనులను నిర్వహించడానికి, కనీసం 6.0 టన్నుల సామర్థ్యం గల మరియు క్యారియర్ కొలతలు 19L x 7W x 7H అడుగుల కంటే తక్కువ లేని 2 భారీ డ్యూటీ లారీలను రెండు సంవత్సరాల కాలానికి అద్దెకు తీసుకోవడం. టెండర్ రిఫరెన్స్ నెం: GEM/2026/B/7197249 తేది. 05.02.2026. సుమారు విలువ (రూ): 49,74,068.16/- బయానా (రూ): 99,500/- టెండర్ ఫారం ధర (వాపసు చేయబడదు) (రూ): ఏమీ లేదు

ఆన్‌లైన్‌లో ఇ-బిడ్లను సమర్పించడానికి చివరి తేదీ మరియు సమయం: 02.03.2026 ఉదయం 10.00 గంటల వరకు.

టెండర్లను తెరిచే చివరి తేదీ తర్వాత ఏదైనా తేదీన సెలవు దినంగా ప్రకటిస్తే, టెండర్లు తదుపరి పని దినాన తెరవబడతాయి.

ఏదైనా వివరణాత్మక సమాచారం కోసం 06.02.2026వ తేదీన లేదా ఆ తర్వాత 02.03.2026వ తేదీన ఉదయం 10.00 గంటల వరకు www.GeM.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి. తదుపరి ఏదైనా సమాచారాలు / సవరణలు కేవలం ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా మాత్రమే తెలియజేయబడతాయి.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, TRD, గుంటూరు

టెండర్ నోటీసు నం. M247-CBC-04- తేది : 07.02.26

భారత రాష్ట్రపతి తరఫున, డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్/ఆర్‌వైపిఎస్, దక్షిణ మధ్య రైల్వే, వ్యాగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి - 521 241 ఇ-టెండర్‌ను ఆహ్వానిస్తున్నారు.

టెండర్ నెం.: M247-CBC -04-Dt07-02-26 పని పేరు: రాయనపాడు వ్యాగన్ వర్క్‌షాప్ ప్రాంగణంలో CBC కాంపోనెంట్‌లను CBC విభాగానికి ట్రాలింగ్ మరియు రవాణా చేయడం పరిమాణం: టెండర్ పత్రంలో పేర్కొన్న విధంగా పని పూర్తి చేయు కాలం: 24 నెలలు టెండర్ విలువ (రూ): 1,34,34,321.56/- (రూపాయలు ఒక కోటి ముప్పై నాలుగు లక్షల ముప్పై నాలుగు వేల మూడు వందల ఇరవై ఒకటి మరియు యాభై ఆరు పైసలు మాత్రమే). డిపాజిట్ చేయవలసిన బిడ్ సెక్యూరిటీ/బయానా (రూ): 2,17,200/- (రూపాయలు రెండు లక్షల పదిహేడు వేల రెండు వందలు మాత్రమే). టెండర్ పత్రం ధర (రూ): ఉచితం ఆఫర్ చెల్లుబాటు: టెండర్ తెరిచిన తేదీ నుండి 60 రోజులు టెండర్ రకం: IRGCC-2022 ద్వారా నియంత్రించబడే పనుల టెండర్. టెండర్ల విధానం: ఓపెన్ టెండర్ - సింగిల్ ప్యాకెట్ టెండర్ ముగింపు సమయం మరియు తేదీ: 05.03.2026 తేదీన 15-00 గంటలకు టెండర్ పత్రం మరియు సవరణలు: http://www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి ఉత్తర ప్రత్యుత్తరాల కోసం పోస్టల్ చిరునామా: చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, వ్యాగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి-521241, ఆంధ్రప్రదేశ్

డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్, WWS, గుంటుపల్లి

ఇ-టెండర్ ప్రకటన నం. DRM/Works/BZA/05/2026 తేది : 06.02.2026

భారత రాష్ట్రపతి తరఫున మరియు వారి ఆదేశానుసారం, దిగువ సంతకం చేసిన వారు ఈ క్రింది పనుల కోసం, ప్రతి పనికి ఎదురుగా పేర్కొన్న తేదీన సాయంత్రం 15-00 గంటల వరకు ఈ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 01 టెండర్ నెం.: E-02-North-BZA-2026 పని పేరు: BZA-VSKP సెక్షన్: SW I: ADEN/TUNI సబ్-డివిజన్ పరిధిలోని SSE/Works/TUNI సెక్షన్‌లో అనకాపల్లి స్టేషన్‌లో అమృత్ భారత్ స్టేషన్ కోసం అదనపు లిఫ్ట్‌ల ఏర్పాటు (ప్లాట్‌ఫారమ్ నెం.1-1 నెం & ప్లాట్‌ఫారమ్ నెం.2 1 నెం, మొత్తం: 2 నెం.). SW II: ADEN/TUNI సబ్-డివిజన్ పరిధిలోని SSE/Works/TUNI సెక్షన్‌లో తుని స్టేషన్‌లో అమృత్ భారత్ స్టేషన్ కోసం అదనపు లిఫ్ట్‌ల ఏర్పాటు (ప్లాట్‌ఫారమ్ నెం.1-1 నెం & ప్లాట్‌ఫారమ్ నెం.2&3-1 నెం, మొత్తం: 2 నెం.). SW III: ADEN/SLO సబ్-డివిజన్ పరిధిలోని SSE/Works/SLO సెక్షన్‌లో CCT స్టేషన్‌లో అమృత్ భారత్ స్టేషన్ కోసం అదనపు లిఫ్ట్‌ల ఏర్పాటు (ప్లాట్‌ఫారమ్ నెం.1- 1 నెం & ప్లాట్‌ఫారమ్ నెం.2&3 - 1 నెం, మొత్తం: 2 నెం.). SW IV: ADEN/SLO సబ్-డివిజన్ పరిధిలోని SSE/Works/SLO సెక్షన్‌లో SLO స్టేషన్‌లో అమృత్ భారత్ స్టేషన్ కోసం అదనపు లిఫ్ట్‌ల ఏర్పాటు (ప్లాట్‌ఫారమ్ నెం.1- 1 నెం & ప్లాట్‌ఫారమ్ నెం.2&3 - 1 నెం, మొత్తం: 2 నెం.). SW V: ADEN/SLO సబ్-డివిజన్ పరిధిలోని SSE/Works/SLO సెక్షన్‌లో APT స్టేషన్‌లో అమృత్ భారత్ స్టేషన్ కోసం అదనపు లిఫ్ట్‌ల ఏర్పాటు (ప్లాట్‌ఫారమ్ నెం.1- 1 నెం & ప్లాట్‌ఫారమ్ నెం.2&3 - 1 నెం, మొత్తం: 2 నెం.). SW VI: ADEN/RJY సబ్-డివిజన్ పరిధిలోని SSE/Works/NDD సెక్షన్‌లో NDD స్టేషన్‌లో అమృత్ భారత్ స్టేషన్ కోసం అదనపు లిఫ్ట్‌ల ఏర్పాటు (ప్లాట్‌ఫారమ్ నెం.4&5-1 నెం, మొత్తం: 1 నెం.). (SW I to VI వరకు గల ప్రాజెక్టుల కోసం అంబ్రెల్లా వర్క్ (ప్రాజెక్ట్ ID: 2024-25 యొక్క 11.06.53.24.3.55.021). BZA-VSKP సెక్షన్: SW VII: ADEN/SLO సబ్-డివిజన్ పరిధిలోని SSE/Works/SLO సెక్షన్‌లో CCT స్టేషన్‌లో అమృత్ భారత్ స్టేషన్ కోసం ఎస్కలేటర్ల ఏర్పాటు (ప్లాట్‌ఫారమ్ నెం.1, ప్లాట్‌ఫారమ్ నెం.2&3-1 నెం & ప్లాట్‌ఫారమ్ నెం.4-1 నెం, మొత్తం: 3 నెం.). SW VIII: ADEN/TUNI సబ్-డివిజన్ పరిధిలోని SSE/Works/TUNI సెక్షన్‌లో AKP స్టేషన్‌లో అమృత్ భారత్ స్టేషన్ కోసం ఎస్కలేటర్ల ఏర్పాటు (ప్లాట్‌ఫారమ్ నెం.1, ప్లాట్‌ఫారమ్ నెం.2-1 నెం, మొత్తం: 2 నెం.). (SW VII నుండి VIII వరకు గల ప్రాజెక్టుల కోసం అంబ్రెల్లా వర్క్ (ప్రాజెక్ట్ ID: 2024-25 యొక్క 11.06.53.24.3.00.056). టెండర్ విలువ (రూ): 5,78,95,095/- బయానా (రూ): 4,39,500/- పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు నెలలు) ముగింపు తేదీ: 04/03/2026

క్ర.సం.: 02 టెండర్ నెం.: E-03-North-BZA-2026 పని పేరు: BZA డివిజన్: BZA-VSKP సెక్షన్: తాడేపల్లిగూడెం: ADEN/RJY సబ్ డివిజన్‌లోని SSE/P.Way/TDD సెక్షన్‌లో TDD యార్డ్‌లో 720 మీటర్ల CSRతో గూడ్స్ షెడ్ సైడింగ్‌ను రన్నింగ్ లైన్‌గా మార్చడానికి ప్రతిపాదన. (ప్రాజెక్ట్ ఐడి: 11.06.16.23.1.55.011) - ప్రతిపాదిత RBG గదుల నిర్మాణం. టెండర్ విలువ (రూ): 1,12,72,643/- బయానా (రూ): 2,06,400/- పూర్తి చేయు కాలం: 09 (తొమ్మిది నెలలు) ముగింపు తేదీ: 04/03/2026

క్ర.సం.: 03 టెండర్ నెం.: E-04-EAST-BZA-2026 పని పేరు: SW-I : RYPS - బాడీ మరమ్మతుల కోసం 2 నెం.ల 20T EOT క్రేన్ సౌకర్యంతో 120మీ X 20మీ షెడ్ నిర్మాణం. SW-II : RYPS - ఫేజ్-II వర్క్‌షాప్‌లో నిర్వహణ సౌకర్యాల పెంపుదల కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధి SW-II (i) : RYPS: వీల్ షాప్‌లోని బే 1, 2 మరియు 3 లను 60మీ (ప్రతి బే వెడల్పు 20మీ) x 50మీ పొడవు (ప్రతి బే) వరకు ప్రతి బే మధ్యలో ట్రాక్‌తో విస్తరించడం. SW-II (ii) : RYPS : వీల్ షాప్ కార్యకలాపాల కోసం 1.5మీ కారిడార్‌తో 30M x 6M RCC భవనం నిర్మాణం. టెండర్ విలువ (రూ): 13,00,83,480/- బయానా (రూ): 8,00,400/- పూర్తి చేయు కాలం: 18 (పద్దెనిమిదినెలలు) ముగింపు తేదీ: 05/03/2026

క్ర.సం.: 04 టెండర్ నెం.: E-05-EAST-BZA-2026 పని పేరు: ADEN/Bldgs/BZA అధికార పరిధిలోని SSE/Works/RYP సెక్షన్‌లో రోడ్లు, పైకప్పులు, డిప్యూటీ CMM కార్యాలయం మరియు సేవా భవనాలకు సంబంధించిన ఇతర మరమ్మతులు. టెండర్ విలువ (రూ): 3,43,44,477/- బయానా (రూ): 3,21,700/- పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు నెలలు) ముగింపు తేదీ: 05/03/2026

1) టెండర్ షరతులు/పని యొక్క పూర్తి పేరు, పైన పేర్కొన్న పనుల యొక్క సారూప్య స్వభావం, అర్హత ప్రమాణాలు మొదలైన ఇతర వివరాలు "www.ireps.gov.in" వెబ్‌సైట్‌లో ప్రచురించిన టెండర్ పత్రాలలో అందుబాటులో ఉన్నాయి.
2) టెండర్‌కు సంబంధించిన ఏవైనా మార్పులు/సవరణలను గమనించడానికి, టెండర్ ముగింపు తేదీకి ముందు కాబోయే టెండరర్లు "www.ireps.gov.in" వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించడమైనది.
3) ఈ టెండర్ నోటీసు విజయవాడలోని డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), దక్షిణ మధ్య రైల్వే కార్యాలయంలోని మరియు విజయవాడ డివిజన్‌లోని ADEN సబ్ డివిజనల్ కార్యాలయాల నోటీసు బోర్డులో కూడా ప్రదర్శించబడింది, దీనిని చూడవచ్చు.
4) ఎటువంటి కారణం చెప్పకుండానే టెండర్‌ను రద్దు చేసే హక్కు రైల్వేకు రిజర్వ్ చేయబడింది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు), విజయవాడ
A2409

తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ

# రాష్ట్రంలో ఖజానా ఖాళీ

### కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపుల కోసం

### ఆర్ఆర్ ట్యాక్సులు పెంచే ఛాన్స్

### మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ : ఎంపి డికె అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఖజానా ఖాళీ అయిందని స్వయంగా సిఎం చెప్పున్నారని, పన్నులు పెంచి ప్రజలను బాధ అవకాశం ఉందని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. ఏదైనా పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలన్న తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ కట్టాల్సి వస్తుందని మహబూబ్‌నగర్ ఎంపీ ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆమె మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ మోసం చేసిందని, వృద్ధులకు 4000 పెన్షన్, డిగ్రీ చదివే యువతులకు ఎలక్ట్రికల్ స్కూటీ, మహిళలకు నెలకు రూ. 2500 లాంటి ఎన్నో పథకాలను అమలు చేయకుండా మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు. వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్న మోదీకి అండగా నిలవాలని, మోడీ పాలన స్ఫూర్తితో మహబూబ్‌నగర్ కార్పొరేషన్ కు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో బిజెపి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 24న చలో సెక్రటేరియట్


### టిజిఎస్ఆర్టీసీ జెఎసి తీర్మానం

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఆర్టిసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్టిసి జేఏసీ ఈ నెల 24న ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఇందుకు సంబంధించి సోమవారం హైదరాబాద్‌లోని ఎంప్లాయీస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జెఎసి అత్యవసర సమావేశం నిర్వహించింది. సమావేశానికి జెఎసి ఛైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి.మౌలానా, కోకన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బి.యాదగిరి హాజరయ్యారు. ఆర్టిసి కార్మికులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సుమారు రెండున్నర సంవత్సరాల నుండి జెఎసి ఆధ్వర్యంలో పలు ఉద్యమాల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి, మంత్రుల దృష్టికి, యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్ళినప్పటికీ హామీల అమలుకు నోచుకోలేదని జెఎసి నేతలు మండిపడ్డారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ప్రధానంగా ఆర్టిసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని, యూనియన్లపై ఆంక్షలను ఎత్తివేస్తామని, 2021 వేతన సవరణ అమలు చేస్తామని, ఆర్టిసిని విస్తరిస్తామని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారన్నారు. ఉద్యోగులు, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి ఏ ఒక్కటీ అమలు చేయకుండా వాటిని ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. కార్మికులపై ఈ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పెట్టి విపరీతమైన పనిభారాలు మోపిందని, రోజుకు 16 గంటలు బలవంతంగా డ్యూటీలు చేయిస్తూ కార్మికుల నడ్డి విరుస్తున్నారని, ఇంకా ఎంతకాలం ఈ బాధలు, కష్టాలు కార్మికులు అనుభవించాలని ప్రభుత్వాన్ని జెఎసి నేతలు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో జెఎసి నాయకత్వం ఈ నెల 24న 'చలో సెక్రటేరియట్' కార్యక్రమానికి పిలుపు నిస్తున్నట్టు తెలిపారు.

# ఫలితాలు వెలువడిన 45 రోజుల్లో ఖర్చు వివరాలను సమర్పించాల్సిందే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఫిబ్రవరి9:** తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రచారం కోసం అభ్యర్థులు చేసే ఖర్చులకు ఎన్నికల సంఘం ఓ రేటును నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల పాలనాధికారులు మున్సిపల్, పట్టణ పాలక కమిషనర్లకు వివరాలు పంపించారు. వీటిని అభ్యర్థులకు సరఫరా చేసి ధరల పట్టిక ప్రకారంగానే ఎన్నికల ఖర్చు వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. ప్రచారంలో ఉపయోగించే 63 అంశాలతో ప్రతిదానికో ధరను నిర్ణయించారు. వాటి సైజు, విస్తీర్ణం ప్రకారంగా రేట్లను నిర్ణయించారు. ఒక్కో అభ్యర్థి మున్సిపాలిటీలో రూ.లక్ష, కార్పొరేషన్లలో రూ.1.5 లక్షల్లోపు ఖర్చు చేయాల్సి ఉంటుంది. జిల్లా పాలనాధికారులు పేర్కొన్న ధరల ప్రకారం అభ్యర్థులు ఖర్చుల వివరాలను ఎన్నికల సంఘానికి సమర్పించాల్సి ఉంటుంది.

ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక బృందాలు వాడవాడలా తిరుగుతూ ప్రచారాలను వీడియోల్లో చిత్రీకరించి ఖర్చులను అభ్యర్థుల ఎన్నికల ఖర్చు జాబితాలో చేరుస్తున్నారు. అభ్యర్థులు లెక్కలు తక్కువగా చూపించినా, ఎన్నికల అధికారులు తీయించిన వీడియోల ప్రకారం వ్యయం నిర్ధారించనున్నారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థులు గెలిచినా, ఓడినా ఎన్నికల ఫలితాలు వెలువడినప్పటి నుంచి 45 రోజుల్లో పూర్తిస్థాయిలో ఖర్చు వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. లేదంటే గెలుపొందిన అభ్యర్థి ఎన్నికను రద్దు చేస్తారు. ఓడిన అభ్యర్థులు రానున్న మూడేళ్ల పాటు ఎలాంటి ఎన్నికల్లోనైనా పోటీకి అనర్హులుగా ఎన్నికల సంఘం ప్రకటిస్తుంది.




ధర్నా నిర్వహిస్తున్న ఇపిఎస్ పెన్షనర్లు

# ఇపిఎస్ పెన్షనర్ల పెన్షన్ 9 వేలకు పెంచాలి

### తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కృష్ణమూర్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఇపిఎస్ పెన్షనర్ల పెన్షన్ 9 వేలకు పెంచాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బర్కత్‌పురాలోని పిఎఫ్ కార్యాలయం వద్ద తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇపిఎస్ పెన్షనర్ల ఆకలి కేకలు పేరుతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వెయ్యి రూపాయల పెన్షన్ పొందుతున్న ఇపిఎస్‌నపెన్షనర్లు ఫిబ్రవరి 9, 10 తేదీల్లో దేశవ్యాప్తంగా తమ కనీస డిమాండ్ల సాధనకై ఆందోళలు చేపట్టామని, అందులో భాగంగా సోమవారం పెన్షనర్లందరూ బర్కత్‌పురాలోని పిఎఫ్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టామని వివరించారు. 30 సంవత్సరాలుగా పెన్షనర్లు పోరాడుతున్నా కేంద్రప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆరోపించారు. పెన్షనర్లు అందరూ కనీస పెన్షన్ సాధించేవరకు ఐక్యంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ఎం.ఎన్.రెడ్డి ప్రారంభించగా, ఉపాధ్యక్షులు, ఇపిఎస్ సబ్‌కమిటీ కన్వీనర్ ఎం.జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య సంపదతో పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు

### ఫిషరీస్ డిపార్ట్‌మెంట్‌ను మరింత బలోపేతం చేయాలి

### రాంనగర్ చేపల మార్కెట్‌ను అజామాబాద్‌కు తరలించే అంశాన్ని పరిశీలించండి

### ఉన్నతాధికారులతో రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి సమావేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** చేపలు, రొయ్యల పెంపకం, అమ్మకాల ద్వారా రాష్ట్రంలో చాలామంది ఉపాధి పొందుతున్నందున మత్స్య శాఖను మరింత బలోపేతం చేయాలని, ఆ బాధ్యత అధికారులదేనని రాష్ట్ర రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయమై సోమవారం ఆయన బీఆర్‌కే భవన్‌లోని రైతు కమిషన్ కార్యాలయంలో మత్స్యశాఖ అధికారులతో భేటీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక సూచనలు చేశారు. కల్తీ లేని ఆహారం చేపలు అని గుర్తు చేశారు. రాంనగర్‌లో చేపల మార్కెట్‌ను అజామాబాద్‌కు తరలించాలని మత్స్య శాఖకు రైతు కమిషన్ సూచించింది. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మార్కెట్‌ను తరలించేందుకు కృషి చశానని ఈ సందర్భంగా ఛైర్మన్ కోదండరెడ్డి గుర్తు చేశారు. ఫిష్ మార్కెట్‌ను అజామాబాద్‌కు తరలిస్తే ట్రాఫిక్ సమస్యలు ఉండవని, క్రయవిక్రయాలు కూడా పెరుగుతాయని చెప్పారు. మత్స్యశాఖ డైరెక్టర్ నిఖిల శాఖాపరంగా చేపట్టిన కార్యక్రమాలను కమిషన్‌కు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఫిష్ స్టాల్స్ వాహనాలను అందజేసిన విషయాన్ని వివరించారు. ఈసారి చేపపిల్లలు, రొయ్యల సీడ్ చెరువుల్లో వేసే సమయంలో జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. గతంలో అక్రమాలు జరిగిన విషయం పై విజిలెన్సు ఎక్వయిరీ వేశామని, ఈసారి పూర్తి స్థాయిలో నిఘా నీడలో చెరువుల్లోకి చేపపిల్లలను వదిలామని చెప్పారు. గతంలో ఎక్కువగా చేప పిల్లల విత్తనాలు ఆంధ్ర నుండి వచ్చేవని, ఈసారి తెలంగాణ నుండి సమకూర్చుకుంటున్నామని వివరించారు. అవసరమైతే ఏపీ నుండి కూడా తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో రైతు కమిషన్ సభ్యులు గోపాల్‌రెడ్డి, భవానీరెడ్డి, భూమి సునీల్, జాయింట్ డైరెక్టర్ మురళి కృష్ణా, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, కమిషన్ సభ్యకార్యదర్శి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీల అధ్యాపకులకు గైడ్‌షిప్ కల్పించాలి

### ఒయు రిజిస్ట్రార్‌కు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులకు గైడ్ షిప్ కల్పించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ఉస్మానియా విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి నరేష్ రెడ్డికి అసోసియేషన్ నేతలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఈ బ్రిజేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం అటు పరిశోధనలో ఇటు బోధనా సేవల్లో అత్యంత ప్రముఖమైనదని, ప్రస్తుత పరిస్థితులలో ఓయూ పరిశోధనా రంగంలో మరింతగా వృద్ధిలోకి తీసుకెళ్లా లంటే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్హత గల బోధన పరిశోధన అభిరుచి గల అధ్యాపకులకు గైడ్ షిప్ కల్పించాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు సైతం ఉత్తమ, మేలైన పరిశోధన వ్యాసాలను ప్రచురిస్తూ అంతర్జాతీయ ప్రామాణిక జర్నల్స్‌లో వివిధ వ్యాసాలను ప్రచురింపజేస్తూ జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పాల్గొంటూ తమ పరిశోధన అభిరుచిని చాటుతున్నారన్నారు. గైడ్ షిప్ సదుపాయం కల్పించినట్లయితే గ్రామీణ, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తమ, మేలైన పరిశోధనలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. యూనివర్సిటీలకు ప్రమాణాలకు అనుగుణంగా అర్హత గల అధ్యాపకులు అందరికీ అవకాశం కల్పించాలన్నారు. రాష్ట్రంలోని శాతవాహన, కాకతీయ విశ్వవిద్యాలయాలు ఈ దిశగా ఇప్పటికే అడుగులు వేశాయన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నత విద్యా ప్రమాణాలు, అర్హత గల అధ్యాపకులకు పిహెచ్‌డి గైడ్ షిప్ కల్పించి ఉత్తమమైన మేలైన పరిశోధనలకు బాటలు వేశాయన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా, కమిషనర్ కళాశాల విద్య ఏ దేవసేన, అటు విశ్వవిద్యాలయాలకు ఇటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు ప్రయోజనం చేకూరేలా పరిశోధన రంగాన్ని మరింత వృద్ధిపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు డాక్టర్ బి శ్రీనివాస్ గౌడ్, మహిళా కార్యదర్శి డాక్టర్ భవాని, ఉస్మానియా విశ్వవిద్యాలయ కార్యదర్శి డాక్టర్ సిహెచ్ రాకేష్ భవాని, డాక్టర్ సుభాష్ రెడ్డి పాల్గొన్నారు.

# కన్నుల పండువగా వ్యవసాయ వర్సిటీ మెగా స్నాతకోత్సవం

### పరిశోధన, విస్తరణ అంశాల్లో చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నాం: విసి ప్రొ. అల్దాస్ జానయ్య

### అంతర్జాతీయ వ్యవసాయ నిపుణుడు ప్రభు పింగళికి గౌరవ డాక్టరేట్ ప్రదానం

**హైదరాబాద్ (అత్తాపూర్), ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పెండింగ్‌లో ఉన్న 56, 57, 58 స్నాతకోత్సవాలు సంయుక్తంగా సోమవారం రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయం క్రీడా మైదానంలో ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అధ్యక్షతన కన్నులపండువగా జరిగింది. ముందుగా ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య స్నాతకోత్సవ నివేదికను సమర్పించారు. బోధన, పరిశోధన, విస్తరణ అంశాల్లో విశ్వవిద్యాలయం అనేక చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తుందని తెలిపారు. తొలిసారిగా వ్యవసాయ కూలీల పిల్లలకు యూజీ కోర్సుల్లో 15 శాతం సీట్లు ప్రత్యేకంగా కేటాయించామన్నారు. అలాగే ప్రత్యేక కోటా సీట్ల ఫీజును 10 లక్షల రూపాయల నుంచి 5 లక్షలకు తగ్గించినట్లు తెలిపారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ద్వారా 1,200 గ్రామాల్లోకి వెళ్లి లక్షా 20 వేలమంది రైతులను నేరుగా కలిసామని జానయ్య వివరించారు. నూతనంగా కొడంగల్, నిజామాబాద్, హుజూర్ నగర్‌లలో వ్యవసాయ కళాశాలలను ప్రారంభించామన్నారు. వెస్టన్ సిడ్ని యూనివర్సిటీ సహా అనేక అంతర్జాతీయ సంస్థలతో కలిసి పని చేస్తున్నామన్నారు. ఈ అన్ని చర్యల వల్ల విశ్వవిద్యాలయం ర్యాంక్ 37 నుంచి 24 కు పెరిగిందని జానయ్య ప్రకటించారు. తన చిరకాల మిత్రుడు, అత్యంత ప్రతిభాశాలి జానయ్య నేతృత్వంలో విశ్వవిద్యాలయం మంచి ప్రగతి సాధిస్తోందని ముఖ్యఅతిథి టాటా కార్నెల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ న్యూట్రిషన్ డైరెక్టర్ ప్రభు ఎల్ పింగళి అభినందించారు. పంటల వైవిధ్యకీరణకు తోడ్పడేలా వ్యవసాయ విధానాలు రూపొందించాలని ప్రభు పింగళి సూచించారు. రవాణా, మార్కెటింగ్ వ్యవస్థ, నిల్వ సదుపాయాలలో ప్రభుత్వ, ప్రయివేటు పెట్టుబడులు అధికం కావాలన్నారు. అనంతరం ఈ మెగా స్నాతకోత్సవంలో 2,135 మంది అండర్ గ్రాడ్యుయేట్స్‌కు, 480 మంది పోస్ట్‌గ్రాడ్యుయేట్స్‌కు, 129 మందికి పిహెచ్‌డి పట్టాలు అందచేశారు. అదేవిధంగా ఆరుగురు పిహెచ్‌డి అభ్యర్థులకు, 26 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్స్‌కు, 64 మంది అండర్‌గ్రాడ్యుయేట్స్‌కు బంగారు పతకాలు అందచేశారు. అదేవిధంగా ముఖ్య అతిధిగా హాజరై స్నాతకోత్సవ ప్రసంగం చేసిన అంతర్జాతీయ వ్యవసాయ రంగ నిపుణులు డాక్టర్ ప్రభు పింగళికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



స్నాతకోత్సవంలో వ్యవసాయ నిపుణుడు ప్రభు పింగళికి డాక్టరేట్ ప్రదానం చేసి అభినందిస్తున్న ఉపకులపతి ప్రొ. అల్దాస్ జానయ్య, ఇతర ప్రొఫెసర్లు

# దుబాయ్ కేంద్రంగా ఆన్‌లైన్ గేమింగ్ కుంభకోణం

### డొల్ల కంపెనీలకు రూ.5 వేల కోట్ల మళ్లింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ఆన్‌లైన్ గేమింగ్‌పై హైదరాబాద్ జీఎస్‌టీ ఇంటెలిజెన్స్ అధికారుల దాడుల్లో సంచలన విషయాలు వెలుగు చూశాయి. ఈ గేమింగ్ స్కాం దుబాయ్ కేంద్రంగా సాగిందని అధికారులు నిగ్గు తేల్చారు. ఈ గేమింగ్ స్కాంను హైదరాబాద్ జీఎస్‌టీ ఇంటెలిజెన్స్ అధికారులు ఆదివారం నాడు రట్టు చేయడం తెలిసిందే. ఈ సందర్భంగా హైదరాబాద్ సహా ముంబయి. ఢిల్లీ నగరాలలో ఏక కాలంలో దాడులు చేసి భారీగా డాక్యుమెంట్లను, కంప్యూటర్లను జప్తు చేయడం తెలిసిందే. ఈ సందర్భంగా భారీగా అక్రమ లావాదేవీలకు సంబంధించిన పత్రాలను అధికారులు గుర్తించారు. ఈ గేమింగ్ వెనుక ముంబాయికి చెందిన విగోఫిన్ డిజిటల్ సోల్యూషన్స్ డైరెక్టర్లు ప్రభుకుమార్, హైదరాబాద్ వాసి రాజశేఖర్ రెడ్డి ప్రధాన సూత్రధారులుగా గుర్తించ చగా వీరు దుబాయ్ నుంచి ఈ దందాలు జరిపినట్లు నిర్ధారణ అయ్యింది. డొల్ల కంపెనీలకు ఐదు వేల కోట్ల రూపాయలను వీరిద్దరు మళ్లించినట్లు తేలింది. ఫిన్‌టెక్ ప్లాట్ ఫాంలు, రెంటెడ్ బ్యాంక్ అకౌంట్ల ద్వారా ఈ అక్రమ లావాదేవీలు నిర్వహించినట్లు అధికారులు తేల్చారు. జీఎస్టీ ఎగవేతకు గానూ ఓస్కో ఖాతాలను దుర్వినియోగం చేసినట్లు అధికారుల విచారణలో తేలింది. పిన్‌టెక్ సంస్థలు, రేస్‌జీ ఈటీ 247 వంటి వెబ్‌సైట్ల ద్వారా అక్రమ దందా సాగినట్లు తేలింది. ఇందుకుగానూ బ్యాంకింగ్ ఏపీఐలను అక్రమంగా ఉపయోగించి, ఆడిట్‌కు చిక్కకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు నిర్ధారణ అయ్యింది. రియల్ మనీ గేమింగ్ ప్లాట్ ఫామ్‌ల ద్వారా భారీ మొత్వాలు షెల్ కంపెనీలకు మళ్లించిన ట్లు అధికారులు నిర్ధారించారు. ఈ స్కాంలో కీలకంగా వున్న విగోఫిన్ డిజిటల్ సోల్యూషన్స్ డైరక్టర్లు వైఎస్ ప్రభుకుమార్, రాజశేఖర్ రెడ్డిలను ఇప్ప టికే అరెస్టు చేయగా వీరిని విచారిస్తున్నారు. వీరి సహచరులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్న జీఎస్‌టీ అధికారులు స్కాంకు సంబంధించిన మ రిన్ని విషయాలను వెలికి తీసేందుకు యత్నిస్తున్నారు. ఈ గోల్‌మాల్‌లో మరింత మంది నిందితులు వుండే వీలుందని తెలిసింది.

# తెలుగు ఒక సంస్కృతి, జీవనశైలి

### విశ్వజనీన అంశాలపై పరిశోధకులు దృష్టి పెట్టాలి

### ఒయులో ఘనంగా లిటరరీ కాంగ్రెస్ మహాసభలు

**హైదరాబాద్ (తార్నాక), ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఉస్మానియా విశ్వవిద్యాలయం, తెలుగు శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆర్ట్స్ కాలేజీ వేదికగా 2వ తెలుగు సాహిత్య మహాసభ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కవి, రచయిత ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ సాహిత్యం లేకపోతే మనిషి మానవీయ గుణాల నుంచి దూరమవుతాడని అన్నారు. చరిత్ర, సామాజిక శాస్త్రాలు స్థల కాలాలను రికార్డు చేస్తాయి కానీ అస్థిత్వం, సంస్కృతి భావోద్వేగాలను ప్రోత్సహించేది సాహిత్యమే అన్నారు. సాహిత్యం చాలా పవర్ ఫుల్ అని, అందె శ్రీ, గద్దర్ లాంటి వారిని గుర్తు చేస్తూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కి వారి సాహిత్యమే ఉపయోగపడిందన్నారు. తెలంగాణ లిటరరీ కాంగ్రెస్ సమాజ మూలాలను కనుగొంటూ, కొత్త దృష్టికి వేదికగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. వైస్‌ఛాన్సలర్ ప్రొ.మొలుగరం కుమార్ మాట్లాడుతూ.. తెలుగు కేవలం సంభాషణ భాష మాత్రమే కాదు, అది ఒక సంస్కృతి, జీవనశైలి అని అన్నారు. టెక్నాలజీని వినియోగించి తెలుగుభాష అభివృద్ధికి కృషి చేయవచ్చని తెలిపారు. నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, స్పీచ్‌టుటెక్స్ట్ వంటి ఏఐ ప్రక్రియల్లో తెలుగు భాషకు విస్తృత స్కోప్ ఉందన్నారు. పీహెచ్‌డీ అప్లికేషన్లు తెలుగు, ఇంగ్లిష్ భాషల్లోనే ఎక్కువగా వస్తున్నాయని, సినిమాలు, జానపదాల్లో మారుతున్న కాలానికి అనుగుణంగా తెలుగును అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహారాష్ట్రలో ఇంజినీరింగ్ విద్య మరాఠీలో పూర్తి చేసి విజయవంతమైన ఉదాహరణలు ఉన్నాయని చెప్పారు. డిజిటల్ కంటెంట్ రూపకల్పన దిశగా ఈ సభ కృషి చేయాలని ఆకాంక్షించారు. యువతకు దేశాన్ని ముందుకు తీసుకెళ్లే శక్తి ఉందని, ఇలాంటి వేదికల ద్వారా వారిని ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. తెలుగు లిటరరీ కాంగ్రెస్ డైరెక్టర్, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతకింది కాశీం మాట్లాడుతూ సైన్స్ కాంగ్రెస్, హిస్టరీ కాంగ్రెస్ జరిగినట్లే తెలుగు లిటరరీ కాంగ్రెస్ కూడా జరపాలనే ఉద్దేశంతో ఈ మహాసభను ప్రారంభించామని చెప్పారు. తెలుగు యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ వెల్దండ నిత్యానంద రావు మాట్లాడుతూ.. అతినాగరికత తోపాటు, నేటి వైజ్ఞానికత దేశాన్ని ధ్వంసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి సమాజంలో తరాల మధ్య అంతరాలు కొనసాగుతూ సంఘర్షణ వాతావరణం ఉందన్నారు. తెలుగు సంపద సలహాదారు.. డాక్టర్ రేమిళ్ల మూర్తి మాట్లాడుతూ.. భాషా సాహిత్యం విస్తరణకు తాము కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం లో ఓయూ తెలుగు శాఖ అధ్యక్షులు, తెలుగు లిటరరీ కాంగ్రెస్ కన్వీనర్ ప్రొఫెసర్ సాగి కమలాకర శర్మ, తెలుగు అధ్యాపకులు డాక్టర్ ఎస్ రఘు, డాక్టర్ చంద్రయ్య, తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న వివిధ యూనివర్సిటీల తెలుగు అధ్యాపకులు, పరిశోదకులు, విద్యార్థులు పాల్గొన్నారు




రెండో తెలుగులిటరరీ కాంగ్రెస్ వేదిక నుంచి మాట్లాడుతున్న విసి ప్రొ. ఎం.కుమార్

# జిల్లాల హద్దులు మారితే హుస్నాబాద్‌ను కరీంనగర్‌లో కలుపుతాం: మంత్రి పొన్నం

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** హుస్నాబాద్‌కు కరీంనగర్‌కు ఉన్న పేగుబంధం వేరని, జిల్లాల హద్దులు మారినప్పుడు హుస్నాబాద్ కరీంనగర్‌లో కలుపుతామని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి చివరిరోజు కావడంతో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీలో పార్టీ అభ్య ర్థులకు మద్దతుగా మంత్రి పొన్నం ప్రభాకర్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డుల్లోని ప్రధాన కూడళ్ల వద్ద కార్నర్ సమావేశాలలో మాట్లాడారు. హుస్నాబాద్ ప్రాంత ప్రజలు వైద్యం కోసం చుట్టూ ఉన్న జిల్లా కేంద్రాలకు వెళ్లకుండా హుస్నాబాద్ ప్రభుత్వ దవాఖానను 6 అంతస్తులతో అన్ని సౌకర్యాలతో నిర్మిస్తున్నామని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ఎవరో హుస్నా బాద్ అభివృద్ధికి పైసలు మేం తెచ్చామని మాట్లాడుతున్నారని, ఇవాళ హుస్నాబాద్‌లో జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక వాళ్లు ఏది పడితే అది మాట్లాడుతున్నరన్నారు. ఇప్పడికే అన్ని రకాలుగా హుస్నాబాద్‌ను అభివృద్ధి చేస్తున్నమని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

# పత్తి కొనుగోళ్లను నిలిపివేసిన సిసిఐ

### కిసాన్ కపాస్ యాప్‌లో స్లాట్ బుకింగ్ బంద్

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పత్తికొనుగోళ్లను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) నిలిపివేసింది. ఈ సీజన్‌లో గడిచిన జనవరి 16తో తెలంగాణ రాష్ట్రంతోపాటు దేశ వ్యాప్తంగా కొనుగోళ్లను నిలిపివేస్తున్నట్టు మహబూబ్‌నగర్ సీసీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ అధికారికంగా ప్రకటించారు. ఈనేపథ్యంలో పత్తిని అమ్ముకునేందుకు ఈ ఏడాది తొలిసారిగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కిసాన్ కపాస్ యాప్‌లో స్లాట్‌లను సీసీఐ నిలిపివేసింది. ఇకపై యాప్‌లో రైతులు స్లాట్‌లను బుక్ చేసుకోలేరు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీల సెక్రటరీలు, డీఎంవోలు, ఆర్‌డీడీఎంలు, ఆర్‌జేడీఎంలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ వ్యవసాయమార్కెట్‌శాఖ ఆదేశాలు జారీ చేసింది.

# పులి ప్రాణాలకు హాని తలపెడితే కఠిన చర్యలు

### ఉచ్చులు, విద్యుత్ వైర్లు ఏర్పాటు చేయొద్దు

### పిసిసిఎఫ్ డాక్టర్ సువర్ణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** తెలంగాణలో పులి సంచారంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని అటవీ దళాల ముఖ్య సంరక్షణాధికారిణి డా.సువర్ణ చెప్పారు. ఈ మేరకు సోమవారం పీసీసీఎఫ్ సువర్ణ అధ్యక్షతన అరణ్యభవన్‌లో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. అనంతరం చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో నిపుణుల కమిటీ సమావేశం కొనసాగింది. ఈ సమావేశంలో పులి ప్రస్తుతం ఎక్కడ తిరుగుతోంది, ప్రజలు ఎలా జాగ్రత్తగా ఉండాలి, రాబోయే రోజుల్లో తీసుకోవాల్సి న చర్యలపై చర్చించారు. ఆదివారం నాటికి పులి సిద్ధిపేట జిల్లా ఆరేపల్లి గ్రామం పరిసరాల్లో ఉన్నట్లు అటవీశాఖ బృందాలు నిర్ధారించాయి. పులి ఉత్తర దిశగా కదులుతున్నట్లు ట్రాకింగ్ ద్వారా తేల్చారు. ఫిబ్రవరి 6, 7 తేదీల్లో పులి అడుగుజాడలు కనిపించడంతోపాటు కొన్ని చోట్ల ప్రత్యక్షంగా కనిపించినట్లు కూడా అటవీశాఖ రికార్డుల్లో నమోదైంది. ఈ నేపథ్యంలో అటు ప్రజలకు,ఇటు పులికి ఎలాంటి హాని కలగకుండా ఉండేందుకు సిద్దిపేట, జనగాం, కరీంనగర్, యాదాద్రి జిల్లాల్లో ప్రత్యేక పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు జాగ్రత్తలు చెబుతూ, పులి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నాయని అటవీశాఖ ఉన్నతాధికారులు తెలిపారు.పుణె నుంచి వచ్చిన టైగర్ రెస్క్యూ నిపుణులు పరిస్థితిని పర్యవేక్షి స్తుండగా స్థానిక వెటర్నరీ డాక్టర్లు సహకారం అందిస్తున్నారు. అవసరమైతే ఎన్టీసీఏ నిబంధనల ప్రకారం పులిని పట్టుకునే చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. పులి పశువులపై దాడి చేసిన ప్రాంతాల వద్ద ప్రజలు గుమిగుడకుండా పోలీసులు అదనపు చర్యలు చేపడుతున్నారు. రైతులు విద్యుత్ వైర్లు పెట్టడం, ఉచ్చులు వేయడం చేయరాదని హెచ్చరించింది. పశువులను రాత్రివేళ తప్పనిసరిగా సురక్షి త షెడ్లలో ఉంచాలని సూచించింది.

# ఉపాధ్యాయులకు తక్షణమే సర్వీస్ రూల్స్‌ను రూపొందించాలి

### మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలి: టీచర్ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయులకి వెంటనే సర్వీస్ రూల్స్‌ను రూపొందించాలని నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిఆర్‌టియు సంఘం ఏర్పడి 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ రెడ్డి సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కార్యాలయంలో సంఘ వ్యవస్థాపకులైన కీర్తిశేషులు సామల యాదగిరి విగ్రహాన్ని సామల యాదగిరి కుటుంబసభ్యుల సమక్షంలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. దేశంలోనే అతి పెద్ద సంఘంగా పిఆర్‌టియు టిఎస్ ఉందని, ఉపాధ్యాయులకు ఎన్నో సదుపాయాలను సాధించిపెట్టిందన్నారు. ఉపాధ్యాయులకు దేశంలోనే మొదటిసారిగా కౌన్సిలింగ్ విధానం ద్వారా బదిలీలను, పోస్టింగ్‌లను పొందే ఉత్తర్వులను సాధిస్తే ఆ తర్వాత రాష్ట్రంలోని ఇతర ఉద్యోగులకు అదేవిధంగా దేశంలో చాలా రాష్ట్రాల్లో ఈ విధానాన్నే ఆచరిస్తున్నారని శ్రీపాల్ రెడ్డి తెలిపారు. సకలజనుల సమ్మెతో సహా ఇతర సమ్మె కాలానికి వేతనం పొందడం భారతదేశంలో కేవలం పిఆర్‌టియు టిఎస్ సంఘానికే సాధ్యమయిందని, మహిళా ఉపాధ్యాయులకు అదనపు సెలవులు దేశంలోనే మొదటిసారిగా సంఘ సమావేశంలో అనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు జి.ఒ. ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సర్వీస్ రూల్స్, పెండింగ్ బిల్స్, పెండింగ్ డి.ఎ.లు, నూతన పి.ఆర్.సి., వివిధ యాజమాన్యాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు కనీస వేతనం, ఎయిడెడ్, మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు, హెల్త్ కార్డులు అందించడంతోపాటు అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు కేర్ టేకర్ల నియామకం సమస్యలపై ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నామని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్, మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి, అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సోమవారం తెలుగు సదస్సులో పాల్గొన్న అధ్యాపకులతో విద్యార్థులు

## తెలుగు భాషకు జవసత్వాలు పెంచాలి

### అంతర్జాతీయ తెలుగు భాషా సమావేశాల్లో వక్తలు

### ఉస్మానియా వర్సిటీలో రెండు రోజులపాటు తెలుగు వేడుకలు

**హైదరాబాద్ (తార్నాక), ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖ, తెలుగు సంపద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా 4వ అంతర్జాతీయ తెలుగు భాషా సమావేశాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా ఫిబ్రవరి నెలలో ఒక్కో విశ్వ విశ్వవిద్యాలయాల్లో నిర్వహిస్తున్న సమా వేశాల్లో నాల్గవది.తెలుగు...2026 సమావేశాలు రెండవ తెలుగు సాహిత్య కాంగ్రెస్ సంయుక్తంగా జరుగుతున్న ఈ సమావేశాలు తెలుగుభాషను దీర్ఘకాలం నిలుపుకోవాల్సిన అవసరం, దాని పరిరక్షణకు ఉన్న మార్గాలను అన్వేషించడమే ఈ సదస్సుల ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. బెంగుళూరు కేంద్రంగా పనిచేస్తున్న తెలుగు సంపద సంస్థ గత మూడు సంవత్సరాలుగా ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల్లో ఇలాంటి అంతర్జాతీయ తెలుగు భాషా సమావేశాలను నిర్వహిస్తూ వస్తోంది.ప్రారంభ సదస్సులో ప్రొఫెసర్ వెలుదండ నిత్యానందరావు తెలుగులో పరిశోధనల అవసరాన్ని, పరిశోధన అంశాల ఎంపికలో తీసుకోవాల్సిన మెళకువలను వివరించారు. అనంతరం ప్రాచార్య శలాక రఘునాథశర్మ తెలుగు భాష మాధుర్యాన్ని, ప్రత్యేకతను వివరించి, దాని పరిరక్షణకు తీసుకోవాల్సిన సులభ మార్గాలను సూచించారు.తెలుగుభాషా మాధుర్యం-పరిరక్షణ మార్గాలు, తెలుగుభాషా పదవ్యాప్తికి అవకాశాలు వంటి అంశాలపై నిర్వహించిన వివిధ సదస్సులో సుమారు 30 మంది పత్రాలను సమర్పించారు. యువ ప్రతినిధులు ఆధునిక సాంకేతికత, ప్రచార-ప్రసార మాధ్యమాల వినియోగంతో తెలుగును ఎలా నేర్చుకోవచ్చో, విస్తరింపజేయవచ్చో వివరించారు.ఈ సమావేశాలు కేవలం ఉపన్యాసాలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రతినిధులుగా పాల్గొనే వారికి కూడా విస్తృత అవగాహన కల్పించేలా రూపొందించారు. తెలుగులో బోధనేతర ఉద్యోగాలు, పత్రికలు, టీవీ ఛానళ్లు, ప్రచురణ రంగంలో ఉన్న అవకాశాలు, భాషా పరిశోధనల్లో డిజిటల్ సాంకేతికత వినియోగం, ప్రవాస దేశాల్లో తెలుగు భాష స్థితిగతులు, నేటి తరానికి ఆటల ద్వారా భాషను నేర్పించే విధానాలపై ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నారు.

# పసికూన కెనడాపై దక్షిణాఫ్రికా విజయం

### 57 పరుగుల తేడాతో

### కెనడా ఓటమి

**అహ్మదాబాద్, ఫిబ్రవరి 9:** దక్షిణాఫ్రికా జట్టు టి20 అంతర్జాతీయ కప్‌సిరీస్ పదో ఎడిషన్‌లో అదిరే బోణీ చేసింది. బ్యాటింగ్ యూనిట్ దండేయగా బౌలింగ్ దళం కెనడాను వణికించింది. లుంగి ఎంగిడి(4-31) సంచలన స్పెల్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను బెంబేలెత్తించాడు. పవర్ ప్లేలోనే మూడు వికెట్లు పడిన నవనీత్ ధలివాల్(64) అర్ధ శతకంతో మెరిసి హర్ష్ ఠాకెర్(33)తో రాణించాడు. సాధించాల్సిన రన్‌రేట్ కొండంత పెరిగిపోవడంతో పెద్ద షాట్లు ఆడబోయి టెయిలెండర్లు సైతం పెవిలియన్ చేరారు. సఫారీ టీమ్ 57 పరుగుల తేడాతో గెలుపొంది ఘనంగా టోర్నీలో అడుగుపెట్టింది. పొట్టి ప్రపంచకప్ ఆరంభ పోరులో దక్షిణాఫ్రికా అలవోక విజయంతో బోణీ కొట్టింది. అహ్మదాబాద్‌లో కెప్టెన్ ఎడెన్ మర్క్‌రమ్(54), ట్రిస్టన్ స్టబ్స్(34 నాటౌట్), డేవిడ్ మిల్లర్(39 నాటౌట్)ల మెరుపులతో 214 పరుగుల భారీ స్కోర్ బాదిన ప్రొటీస్ జట్టు ఆతర్వాత ప్రత్యర్థిని 156కే కట్టడి చేసింది. పేసర్ లుంగి ఎంగిడి(4-31) నిప్పులు చెరగగా కెనాడా బ్యాటర్లు చేతులెత్తేశారు. నవనీత్ ధలివాల్(64) హాఫ్ సెంచరీతో చెలరేగినా సహచరుల నుంచి స్పందన కరువవ్వడంతో సఫారీ జట్టు 57 పరుగులతో జయభేరి మోగించింది. భారీ ఛేదనలో కెనడా తొలి ఓవర్ మొదటి బంతికే వికెట్ కోల్పోయింది. ఎంగిడి(4-31) సంధించిన బంతిని ఆడాలా సందేహంతో టచ్ చేసిన కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా(0) వికెట్ కీపర్ డికాక్ చేతికి చిక్కాడు. ఆ తర్వాతి ఓవర్లో యువరాజ్ సమ్ర(12), నికోలస్ కిర్టన్(4)లను ఔట్ చేసిన ఎంగిడి కెనడాను కష్టాల్లోకి నెట్టాడు. పవర్ ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయిన ప్రత్యర్థిని ఈసారి రబాడ దెబ్బకొట్టాడు. భారీ షాట్లు ఆడుతున్న శ్రేయాస్ మొవ్వ(9) ను బౌల్డ్ చేసి నాలుగో వికెట్ అందించాడు. టాపార్డర్ కుప్పకూలిన వేళ నవనీత్ ధలివాల్(64), హర్ష్ ఠాకెర్(33)లు జాగ్రత్తగా ఆడుతూ వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలు బాది స్కోర్ వంద దాటించారు. కవర్స్‌పై బౌండరీ బాదిన హర్ష్ ఆ తర్వాత బంతికే బిగ్ షాట్ ఆడి ఔటవ్వగా ఏడో వికెట్ 69 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అర్ధ శతకం తర్వాత ధలివాల్ దూకుడుగా ఆడే క్రమంలో బాష్చ్ ఓవర్లో వెనుదిరిగాడు. ఆ తర్వాత ఆడేవాళ్లెవరూ లేకపోవడంతో కెనడా 156కే పరిమితమైంది. 57 పరుగులతో గెలిచిన ప్రొటీస్ జట్టు వరల్డ్‌కప్ వేటను ఘనంగా ఆరంభించింది. టాస్ గెలిచిన కెనడా బ్యాటింగ్ బదులు బౌలింగ్ ఎంచుకొని అందర్నీ ఆశ్చర్యపరిచింది. బలమైన బ్యాటింగ్ లైనప్ కలిగిన దక్షిణాఫ్రికాను తక్కువకే కట్టడి చేయాలనుకున్న ఆ జట్టు ఆశలు ఆడియాశలయ్యాయి. ఓపెనర్ ఎడెన్ మర్క్‌రమ్ (59) క్వింటన్ డికాక్(25)లు కెనడా బౌలర్లను అలవోకగా ఎదుర్కొంటూ ధనాధన్ ఆడారు. డికాక్‌ను బౌల్డ్ చేసిన దిల్‌ప్రీత్ బజ్వా తొలి వికెట్‌కు 70 పరుగులు జోడించి పునాది వేసిన ఈ ద్వయాన్ని విడదీశాడు.




మర్క్‌రమ్ దూకుడుగా ఆడి 28 బంతుల్లోనే అర్ధ శతకం అందుకున్నా కాసేపటికే అతడు అన్ష్ పటేల్ ఓవర్లో ఔటయ్యాడు. అనంతరం డెవాల్డ్ బ్రవిస్(6) విఫలమైనా రియాన్ రికెల్టన్(33) 3 ఫోర్లుఒక సిక్సర్‌తో చెలరేగాడు. ట్రిస్టన్ స్టబ్స్(34 నాటౌట్), డేవిడ్ మిల్లర్(39 నాటౌట్)లు డెత్ ఓవర్లలో బౌండరీలతో చెలరేగి స్కోర్ బోర్డును ఉరికించారు. ఫలితంగా సఫారీ జట్టు నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా లుంగి ఎంగిడి ఎంపికయ్యాడు. 31 పరుగులిచ్చి 4 వికెట్లు తీసాడు.

# రాష్ట్రంలో యేటేటా తగ్గుతున్న ఉపాధిహామీ పనులు

### ఉపాధి పనులపై కూలీల అనాసక్తి

### సోషల్ ఆడిట్‌లో సంచలన

### విషయాలు వెలుగులోకి

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఉపాధిహామీ పథకం కింద కూలీలకు పనిదినాల కల్పనలో రాష్ట్రం క్రమంగా వెనకబడిపోతోందని కేంద్ర ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ముఖ్యంగా 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి పనుల సంఖ్య ఏటేటా గణనీయంగా తగ్గుతూ వస్తున్నట్టు తేలింది. 2021-22లో 7.40 లక్షల పనులు పూర్తి కాగా, 2024-25 నాటికి ఆ సంఖ్య 1.91 లక్షలకు పడిపోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఇప్పటివరకు కేవలం 1.04 లక్షల పనులు మాత్రమే పూర్తయ్యాయి. గతంలో పోలిస్తే ఉపాధి హామీ పని అడిగే కూలీల సంఖ్య కూడా తగ్గింది. 2020-21లో 54.29 లక్షల మంది ఉపాధి పొందగా, 2025-26 నాటికి ఆ సంఖ్య 30.83 లక్షలకు చేరింది. గ్రామాల్లో ఉపాధిహామీ పనులకు వెళ్లేవారి సంఖ్య ఎక్కువగా ఉండేది. అయితే యువతలో ఆసక్తి చూపకపోవడం, ఉన్నవారు సైతం పనులకు వెళ్లడం లేదని జాబ్ కార్డుల తగ్గుదల స్పష్టం చేస్తోంది. మరోవైపు జాబ్ కార్డులకు ఆధార్ అనుసంధానంతోనే సంఖ్య తగ్గుతోందా, ఉపాధి నిధులు పక్కదారి పట్టకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటుండటం కూడా కారణమా అన్న ప్రచారం సైతం సాగుతోంది. రాష్ట్రంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో క్షేత్రస్థాయి సిబ్బంది చేతివాటం సోషల్ ఆడిట్‌లో వెలుగులోకి వచ్చింది. గత పదేళ్లలో జరిగిన ఉపాధిహామీ సోషల్ ఆడిట్ లెక్కలు విడుదలయ్యాయి. 2015-16 నుంచి 2026 ఫిబ్రవరి వరకు రాష్ట్రంలో ఉపాధి హామీలో జరిగిన లొసుగులు బహిర్గతమయ్యాయి. చిన్న చిన్న తప్పులు మొదలు కొని నిధుల రికవరీ వరకు రాష్ట్రంలో 2.90 లక్షల మంది సిబ్బందిపై చర్యలు తీసుకున్నట్లు సోషల్ ఆడిట్ తేల్చింది.

అయితే తప్పు చేసిన సిబ్బందిని కఠినంగా శిక్షించకుండా కేవలం హెచ్చరించి ఇచ్చి వదిలేయడంలో తెలంగాణ దేశంలోనే ప్రథమస్థానంలో నిలవడం గమనార్హం. రికార్డుల నిర్వహణ సరిగ్గా లేకపోవడం, విధుల్లో నిర్లక్ష్యం వంటి కారణాలతో ఏకంగా 2,68,581 మంది ఉద్యోగులకు అధికారులు కేవలం వార్నింగ్ ఇచ్చి సరిపెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి అక్రమాలపై 13 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి.



## డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

### అధికారులకు సిఎస్ రామకృష్ణారావు ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఫిబ్రవరి9:** రాష్ట్రంలో డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ సలహాదారుడు, అగ్రిస్టాక్ చీఫ్ నాలెడ్జ్ ఆఫీసర్ రాజీవ్ చావ్లా (రిటైర్డ్ ఐఎఎస్) అధ్యక్షతన సమావేశం జరిగింది. రెవెన్యూ కార్యదర్శి లోకేశ్‌కుమార్, వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ స్పెషల్ సెక్రెటరి రాజీవ్‌గాంధీ హన్మంతు,ఇతర సీనియర్ అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ మార్చి 15వ తేదీలోగా డిసిఎస్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, ఎన్ ఐసి అధికారుల సహకారంతో సర్వేను పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రంలో 10, 877 గ్రామాల్లో డిసిఎస్ సర్వే చేపట్టడం జరిగిందని అధికారులు తెలిపారు. సీజినల్ డిజిటల్ క్రాప్ సర్వే వలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలకు ఉపకరిస్తుందని, అదేవిధంగా స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి(జిఎస్‌డిపి) గణాంకాలకు ఈ సర్వే ఉపయుక్తంగా ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు. దేశంలోని యుపి, బీహార్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్నాటక, ఒడిశా తదితర రాష్ట్రాల్లో డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియ పూర్తి అయిందని కేంద్ర ప్రభుత్వ సలహాదారుడు రాజీవ్ చావ్లా తెలిపారు. అదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వ్యవసాయశాఖ సంచాలకులు గోపి ఇప్పటి వరకు చేపట్టిన డిజిటల్ క్రాప్ సర్వే వివరాలను ఉన్నతాధికారులకు వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సంచాలకులు గోపి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## హెచ్‌సియులో దొంగలు పడ్డారు..

### కిటికీ గ్రిల్ తొలగించి 50 ల్యాప్‌టాప్‌లు చోరీ

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో దొంగలు పడ్డారు. బయటి నుంచి వచ్చే ఇతర వ్యక్తులెవరికీ కనీస అనుమతి లేకుండా పటిష్ట సెక్యూరిటీ వ్యవస్థ ఉండే హెచ్‌సియులో చోరీ జరుగడం సంచలనంగా మారింది. వర్సిటీలోని సిఆర్ రావు ఇనిస్టిట్యూట్ విభాగంలో కిటికీ గ్రిల్స్ తొలగించిన గుర్తు తెలియని దుండగులు ఏకంగా 50 ల్యాప్‌టాప్‌లను చోరీ చేశారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో గల సిఆర్‌రావు ఇనిస్టిట్యూట్ విభాగం క్లాస్ రూమ్‌లోకి ఆదివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు కిటికీ గ్రిల్స్ తొలగించి ప్రవేశించారు. క్లాస్ రూమ్‌లో ఉన్న 50 ల్యాప్‌టాప్‌లను దుండగులు చోరీ చేసి అక్కడి నుంచి ఉడాయించారు. సోమవారం ఉదయం తరగతి గదిలో ల్యాప్‌టాప్‌లు మాయం కావడంతో వర్సిటీ యాజమాన్యం గచ్చిబౌలి పోలీసులకు పిర్యాదు చేసింది. విచారించిన పోలీసులు తరగతి గది కిటికీ గ్రిల్స్ తొలగించి ఉండడం, కారు టైర్ గురుతులు ఉన్నట్లుగా గుర్తించారు. వివరాల కోసం హెచ్‌సియులోని సిసి కెమెరాలను మొత్తం పరిశీలిస్తున్నారు.

# ఓట్ల కోసం ముస్లిం సమాజాన్ని రెచ్చగొడుతున్న కాంగ్రెస్, ఎంఐఎం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు

### ఎన్. రాంచందర్‌రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఓటుబ్యాంకు రాజకీయాల కోసమే కాంగ్రెస్, ఎంఐఎం కలిసి ముస్లిం సమాజాన్ని రెచ్చగొడుతూ, సమాజంలో విభేదాలు, విధ్వంసానికి కారణమవుతున్నాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు అన్నారు. సోమవారం నిర్మల్ జిల్లాలో కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. ప్రజల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలన్నదే వారి లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీతో మజ్లిస్ పార్టీ కాపురం చేస్తుందని, గతంలో ఇదే మజ్లిస్ పార్టీ బిఆర్ఎస్‌తో కాపురం చేసిందన్నారు. ప్రజాసమస్యలు, అభివృద్ధిపై వారికి ధ్యాసలేదని, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య మధ్యవర్తిగా ఎంఐఎం వ్యవహరిస్తుందన్నారు. ఈ మూడు పార్టీలు అంతర్గతంగా కుమ్మక్కై పనిచేస్తున్నాయని, ప్రజలు ఈ మూడు పార్టీల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు తమ భవిష్యత్తు కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం, దేశ భవిష్యత్తు కోసం భారతీయ జనతా పార్టీని గెలిపించాలన్నారు. బిజెపిని గెలిపించడం అంటే తెలంగాణను రక్షించడం, దేశాన్ని రక్షించడం, ధర్మాన్ని రక్షించడం. తెలంగాణలో మున్సిలిటీల్లో, మున్సిపల్ కార్పొరేషన్లలో నిజమైన అభివృద్ధి కావాలంటే బిజెపి గెలవాల్సిందే అన్నారు. అభివృద్ధికి ప్రత్యామ్నాయం బిజెపి మాత్రమేనని,



మున్సిపాలిటీల్లో రోడ్ల నిర్మాణం, పేదలకు 5 కిలోల ఉచిత రేషన్, స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీల నిర్మాణం, శ్మశానవాటికల అభివృద్ధి వంటి అనేక కీలక అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయన్నాయన్నారు. బిజెపి అధికారంలో ఉంటేనే అవినీతి రహిత పాలన అందుతుందని, నిర్మల్ ప్రజల సమస్యలను పరిష్కరించి, ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. అందుకే నిర్మల్‌లో బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి, మున్సిపల్ చైర్మన్‌గా గెలిపించాలని కోరుతున్నాను. సేవ్ తెలంగాణ ఓట్ ఫర్ బిజెపి. ఎందుకంటే ధనిక తెలం గాణను అప్పుల రాష్ట్రంగా మార్చింది బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే అన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన కారణంగా తెలంగాణ విద్యార్థులకు ఫీజు రీ యింబర్స్‌మెంట్ లేదన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వడం లేదన్నారు. రైతులకు రైతుబంధు లేదన్నారు. రెండు పార్టీలు తెలంగాణను దోచుకుని, ప్రజలను మోసం చేశాయన్నారు. అందుకే ఇప్పుడు సుపరిపాలన అందించే బిజెపికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. అవినీతిరహిత నగర పాలన, సమగ్ర అభివృద్ధి కావాలంటే నిర్మల్‌లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.



## కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలనలో జీవన ప్రమాణాలు మెరుగుపడలేదు

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎన్. గౌతంరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రం బిఆర్ఎస్ పాలనలోనూ, ప్రస్తుత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలోనూ ప్రజలకు చేసిందేమీ లేదని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడలేదని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎన్. గౌతంరావు అన్నారు. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తాము ఏం చేశారో, గెలిస్తే ఏం చేస్తారో చెప్పకుండా, తిట్ల దండకాలు, తప్పుడు హామీలు, కుమ్మక్కు రాజకీయాలతో ప్రజలను మరోసారి మోసం చేయడానికి ప్రయత్నించా రన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పారు. దేవుళ్ల మీద ఒట్లు పెట్టి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు అడిగారు. 420 హామీలు చివరికి 420గా మారాయన్నారు. ఈ రోజు ప్రజలు హామీల అమలు గురించి ప్రశ్నిస్తే, ప్రతిపక్షాలపై బూతుల వర్షం కురిపిస్తున్నారు. ఇదేనా హార్వర్డ్ యూనివర్సిటీలో నేర్చుకుని వచ్చిన లీడర్‌షిప్? బిజెపి స్పష్టమైన ఎజెండాతో ముందు కెళ్తుందన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు సంబంధించి కీలక హామీలు, బిజెపి గెలిచాక చేపట్టబోయే అభివృద్ధి కార్యాచరణను స్పష్టంగా మేనిఫెస్టో రూపంలో ప్రజల ముందుకు తీసుకొచ్చామన్నారు.

## పార్లమెంట్‌లో తీవ్రంగా దెబ్బతింటున్న

# ప్రజాస్వామ్య విలువలు

### నాగర్‌కర్నూల్ ఎంపి

### డా. మల్లు రవి

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో ప్రజాస్వామ్య విలువలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని నాగర్‌కర్నూల్ ఎంపి డా. మల్లు రవి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఎంపి డా. మల్లు రవి న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు నిర్ణయం తీసుకున్నాయని తెలిపారు. ఈ అవిశ్వాస తీర్మానానికి తనతో పాటు పలువురు ఎంపిల ఇప్పటికే సంతకాలు చేశారని, మంగళవారం ఈ మేరకు లోక్‌సభ స్పీకర్‌కు అధికారికంగా లేఖ సమర్పించనున్నట్లు వెల్లడించారు. మాజీ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ ఎం.ఎం.నరవణే తన పుస్తకంలో చైనా భారత్ భూభాగంలోకి ఏ విధంగా చొరబడిందనే అంశాలను స్పష్టంగా ప్రస్తావించారని గుర్తు చేశారు. ఆ అంశాలను లోక్‌సభలో ప్రస్తావించేందుకు ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రయత్నిస్తే, బిజెపి సభ్యులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. లోక్‌సభ స్పీకర్ పార్లమెంట్‌లో ప్రజాస్వామ్యాన్ని పక్కనపెట్టి బిజెపి అజెండాను ముందుకు నడిపిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు.

సభను తరచూ వాయిదా వేస్తూ, పార్లమెంటరీ నియమ నిబంధనలను పాటించడం లేదని అన్నారు. సోమవారం సభలో రాహుల్ గాంధీ మాట్లాడేందుకు ప్రయత్నించినప్పటికీ స్పీకర్ అవకాశం ఇవ్వలేదని తెలిపారు.ప్రధానిని మహిళా కాంగ్రెస్ ఎంపిలు అడ్డుకుంటున్నారంటూ స్పీకర్ వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందని మల్లు రవి అన్నారు. ప్రధాని పట్ల అలాంటి ఆలోచనను మహిళా ఎంపిలు ఎప్పుడూ చేయలేదని స్పష్టం చేశారు. అలాగే యూఎస్-భారత్ వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ మాట్లాడతారనే కారణంతో మైక్ ఇవ్వడం లేదని ఆరోపించారు. ఇప్పటికే కాంగ్రెస్‌కు చెందిన ఎనిమిది మంది ఎంపిలను సస్పెండ్ చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్షాలు సభను అడ్డుకుంటున్నాయనడం సిగ్గుచేటని అన్నారు.

పార్లమెంట్ నడపడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వ అసమర్థత వల్లే సభలు సజావుగా జరగడం లేదని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసమే బిజెపి పార్లమెంట్‌ను నడపడం లేదని మల్లు రవి తీవ్రంగా దుయ్యబట్టారు.

దేశ ప్రజలు ఇచ్చిన మాండేట్‌ను గౌరవిస్తూ, పార్లమెంట్‌ను చర్చల వేదికగా మార్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసం సభను పక్షపాతంగా నడపడం దేశ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు.

## బంగ్లాదేశ్ చొరబాట్లను ఉద్దేశించి చేసిన పోస్ట్‌కు కట్టుబడి ఉన్నా


### అసదుద్దీన్ ఓవైసి ఫిర్యాదుకు స్పందించిన అసోం సిఎం బిశ్వశర్మ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఫిబ్రవరి9:** మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తనపై హైదరాబాద్ నగర సీపీకి ఫిర్యాదు చేయడంపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ స్పందించారు. తాను బంగ్లాదేశ్ చొరబాట్లను ఉద్దేశించి చేసిన పోస్టుకు కట్టుబడి ఉన్నానని, తనపై ఫిర్యాదు చేస్తే అరెస్టుకు కూడా సిద్ధంగా ఉన్నానని వ్యాఖ్యానించారు.తాను చేసిన పోస్టుకు తనపై చట్టపరమైన చర్యలు తీసుకున్నా ఎటువంటి అభ్యంతరం లేదని అన్నారు. 'నేను జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాను. నేనేం చేయగలను. నాకు ఏ వీడియో గురించి తెలియదు. అతను (అసదుద్దీన్ ఒవైసీ) నాపై కేసు నమోదు చేసి ఉంటే నన్ను అరెస్టు చేయవచ్చు. నాకేమీ అభ్యంతరం లేదు' అని హిమంత బిశ్వ శర్మ అన్నారు.తాను చొరబాటు అంశం గురించి స్పందించానని, ఆ విషయంలో తన వైఖరి మారదని స్పష్టం చేశారు. నేను నా మాటకు కట్టుబడి ఉన్నానని అన్నారు. బంగ్లాదేశ్ చొరబాటులను తాను వ్యతిరేకిస్తున్నానని స్పష్టం చేశారు. నేను చొరబాట్లకు వ్యతిరేకంగానే ఉంటానని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో హిమంత బిశ్వ శర్మ చేసిన పోస్టుపై అసదుద్దీన్ ఒవైసీ హైదరాబాద్ సీపీకి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

## మద్యం సేవించి బస్సు నడిపిన ఆర్టీసీ డ్రైవర్

### కంటోన్మెంట్ ఎమ్మెల్యేకు తప్పిన ప్రమాదం

**హైదరాబాద్ (కంటోన్మెంట్), ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్‌కు పెను ప్రమాదం తప్పింది. మంచి ర్యాల్ మున్సిపాల్టీలో జరుగుతున్న ఎన్నికల్లో ఆయా వార్డుల కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు ప్రచారానికి వెళ్ళారు. సోమవారం కోరుట్ల డిపోకు చెందిన టీజి09జెడ్ 0410 నెంబర్ గల అర్టీసీ బస్సు మంచిర్యాల్‌కు వస్తుండగా బస్టాండ్ సమీపంలోని రోడ్డు నుంచి ఎమ్మెల్యే కాన్వయ్‌పైకి ఆర్టీసీ బస్సు ఒక్కసారిగా దూసుకు వచ్చింది. ఈ విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే డ్రైవర్ అప్రమత్తమై చాకచాక్యంగా వ్యహరించడంతో ఆయనకు పెను ప్రమాదం తప్పింది. విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే శ్రీగణేష్, డ్రైవర్, పీఏలు విచారించగా విధి నిర్వాహనలో ఉన్న ఆర్టీసీ డ్రైవర్ జక్కుల మల్లేశ్ మద్యం సేవించినట్లు నిర్ధారించారు. వెంటనే స్థానిక పోలీసులకు, ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదు చేశారు.



కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

## కెటిఆర్ మానసిక పరిస్థితి సరిగా లేదు

### ఆయనకు మెడిసిన్ పంపిన సామ రామ్మోహన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మాజీ మంత్రి కెటిఆర్‌కి మానసిక పరిస్థితి సరిగా లేదని, అందుకే మెడిసిన్ పంపించినట్లు పిసిసి మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి అన్నారు. కెటిఆర్ సైకలాజికల్‌గా ఇబ్బంది పడుతున్నాడని, తప్పుడు మెడిసిన్ తీసుకోవడం వల్లే అలా మాట్లాడుతున్నారని డాక్టర్లు చెబుతున్నారన్నారు. రాజకీయాల్లో పిచ్చోళ్ళు ఉంటే ఎలా ఉంటుందో చెప్పడానికి ఉదాహరణ అన్నారు. బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టేదాక కెటిఆర్ ఆగేలా లేదని, బిఆర్ఎస్ పార్టీ నాశనం కావడానికి కారణం అవుతాడన్నారు. కెటిఆర్ పక్కనున్న అనేక నాయకులు పొట్టిగా ఉన్నారని, ఛత్రపతి శివాజీ మహారాజ్ పొట్టిగానే ఉంటాడన్నారు. బిజెపి, బిఆర్ఎస్ వ్యక్తిగత దూషణలు చేసుకుంటున్నారని, కెటిఆర్ పిచ్చిగా వాగుతున్నాడు అన్నారు.

# ఎఫ్ఎస్ఎల్ అగ్ని ప్రమాదంపై కొనసాగుతున్న మూడు విభాగాల విచారణ

### మంటలు వ్యాపించిన మొదటి అంతస్తులో కీలక ఆధారాలు సేకరించిన క్లూస్ బృందం

### ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలం నమోదు




**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** నగరంలోని నాంపల్లిలో గల ఫోరెన్సిక్ ల్యాబ్ (ఎఫ్ఎస్ఎల్)లో శని వారం సంభవించిన అగ్ని ప్రమాదంపై పోలీసు శాఖతో పాటు ఫైర్ సర్వీస్, ఎఫ్ఎస్ఎల్ విభాగాలు వేరు వేరుగా విచారణ చేబట్టాయి. ఇందులో పోలీసు శాఖ చేబట్టిన విచారణ కోర్టుకు స ంబంధించినది కాగా మిగతా రెండు విభాగాల విచారణ ఎఫ్ఎస్ఎల్‌లో వున్న వైఫల్యాలను ఎత్తిచూపనున్నాయి. ఈ ప్రమాదంలో ఎఫ్ఎస్ఎల్‌లోని మొదటి అంతస్తులో ఐదు గదుల్లో గల కీలకమైన ఫైళ్లతో పాటు హార్డ్ డిస్కులు, కంప్యూటర్లు, ఇతర వస్తువులు పూర్తిగా కాలిపోవడం తెలిసిందే. శనివారం ఉదయం పది గంటల సమయంలో సంభవించిన ఈ అగ్ని ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే ఫైర్ సర్వీస్ విభాగం అధికారులు రంగ ంలో దిగి మధ్యాహ్నం 1.30 గంటలకు పూర్తిగా ఆర్పివేయడం విదితమే. వాస్తవానికి ఈ మంటలను ఆర్పేందుకు ఫైర్ సర్వీస్ అధికారులు చాలా క ష్టపడాల్సి వచ్చింది. ఒక అంతస్తులో చిన్నపాటివిగా వున్న ఐదు గదుల్లో చెలరేగిన మంటలను అదుపు చేసేందుకు ఫైర్ సర్వీస్ అధికారులు ఐదు ఫై ర్ ఇంజన్లను వాడినా మూడున్నర గంటల పాటు శ్రమించాల్సి వచ్చింది. మంటలను ఆర్పేందుకు ఇంత సమయం తీసుకోవడం వెనుక ఈ అంత స్తులో హత్య, అత్యాచారం సహా కీలక కేసుల్లో పరీక్షల నిమిత్తం వచ్చే మానవ అవశేషాల నిర్ధారణకు రసాయనాలు వుండగా వీటి కారణంగా మంట లు ఎగసిపడ్డాయి. ఇందువల్లే మంటలు అదుపులోకి రావడానికి మూడున్నర గంటల సమయం పట్టిందని ఫైర్ సర్వీస్ అధికారులు తెలిపారు. ప్రమా దం జరిగిన మొదటి అంతస్తులో రాష్ట్రంలో సంచలనం రేపిన ఓటుకు నోటు కేసుతో పాటు ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించిన కీలక ఆధారాలు కాలిపోయాయని వార్తలు రాగా అవన్నీ అవాస్తవాలని ఎఫ్ఎస్ఎల్ డిజి శిఖా గోయల్ మీడియాకు వెల్లడించారు.

ఓటుకు నోటు కేసుకు సంబంధించి న ఆధారాలను కోర్టుకు ఇవ్వగా ఫోన్ ట్యాపింగ్ కేసులోని కీలక ఫైళ్లను కూడా కోర్టుకు ఇవ్వడం జరిగిందని, ఎఫ్ఎస్ఎల్‌లో జరిగిన అగ్ని ప్రమాదం లో కాలిపోయిన వస్తువులకు వీటితో సంబంధం లేదని ఆమె తెలిపారు. ఎఫ్ఎస్ఎల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంపై బిఆర్ఎస్‌తో పాటు బిజెపి సహా పలు పార్టీల నాయకులు అనుమానాలు వ్యక్తం చేసి విచారణ చేయాలని డిమాండ్ చేయడంతో దీనిపై రాద్ధాంతం జరగకుండా వుండేందుకు పోలీ సు శాఖతో పాటు ఫైర్ సర్వీస్, ఎఫ్ఎస్ఎల్ విభాగాలు వేరు వేరుగా విచారణ చేబట్టాయి. ఇందులో పోలీసు శాఖ చేబట్టిన విచారణకు సంబంధి చిన సాక్ష్యాలు, ఆధారాలు మొదట కోర్టుకు అందనుండగా ఆ తరువాత ఫైర్ సర్వీస్, ఎఫ్ఎస్ఎల్ విభాగాలు తమకు సంబంధించిన ఆధారాలను కో ర్టుకు అందించే వీలుంది. ఈ ఘటనపై ఎఫ్ఎస్ఎల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు మేరకు నాంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చే బట్టారు. ప్రమాదం జరిగిన మొదటి అంతస్తులోని ఐదు గదుల్లో ఫైల్స్ కాలిపోయినట్లు ఆయన తన ఫిర్యాదులో తెలిపారు. కంప్యూటర్ ఫోరెన్సిక్ ల్యాబ్, ప్రాపర్టీ రూంతో పాటు కేసుల వెరిఫికేషన్ చాంబర్, అనాలసిస్ చాంబర్ మంటల్లో కాలిపోయాయని, దీంతో పాటు సర్వర్ రూంలో ఫైళ్లు దహనమయ్యాయని ఆయన తన పిర్యాదులో తెలిపారు. ఈ ప్రమాదంపై విచారణ చేసేందుకు ఓవైపు నాంపల్లి పోలీసులతో పాటు క్లూస్ బృందం రంగంలో దిగింది.

# స్పీకర్‌పై 'అవిశ్వాసా'నికి విపక్షాల యత్నం



## లోక్‌సభలో ఆగని రగడ - రాహుల్‌కు మాట్లాడే అవకాశం కల్పించాలని డిమాండ్ - సభా కార్యకలాపాలను అడ్డుకున్న కాంగ్రెస్ సభ్యులు - బడ్జెట్‌పై చర్చలో అందరికీ అవకాశమిస్తాం: స్పీకర్ - పలుమార్లు వాయిదా - స్పీకర్‌కు మహిళా ఎంపీలు లేఖ - అటు రాజ్యసభ ఆరంభంలో రభస... ఆ తర్వాత బడ్జెట్‌పై చర్చ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** లోక్‌సభలో రభస సోమవారంనాడూ కొనసాగింది. రాహుల్‌గాంధీకి మాట్లాడే అవకాశం కల్పించాలని కోరుతూ సభ ప్రారంభం నుంచి కాంగ్రెస్ సభ్యులు ఆందోళన చేశారు. ప్రశ్నోత్తరాల సమయం తర్వాత నిబంధనల ప్రకారం సభ్యులందరికీ మాట్లాడే అవకాశం కల్పిస్తామని స్పీకర్ ప్రతిస్పందించారు. కేంద్ర బడ్జెట్‌పై రాబోయే చర్చ సమయంలో కూడా గాంధీ తన ఆందోళనలను లేవనెత్తవచ్చని సూచించారు. అయినా పలితం లేకపోవడంతో సభను కొద్దిసేపు వాయిదా వేశారు. అనంతరం తిరిగి ప్రారంభమైనప్పటికీ పరిస్థితిలో మార్పులేదు. సభాధ్యక్షస్థానంలో కూర్చున్న కృష్ణ ప్రసాద్ తెన్నేటి, ప్రతిపక్ష ఎంపీలను వారి స్థానాల్లో కూర్చోమని, సభను కొనసాగించనివ్వమని కోరారు. అయితే, నాయకులు నినాదాలు చేస్తూ గందరగోళం సృష్టించడం కొనసాగించారు. రాహుల్ గాంధీ ప్రసంగం చేయనివ్వాలని చైర్‌ను కోరగా, తెన్నేటి నిరాకరించారు, సభ వ్యవహారాల జాబితాను అనుసరిస్తుందని, దాని ప్రకారం పార్టీ ఎంపీ శశి థరూర్ కేంద్ర బడ్జెట్ చర్చలో మొదటి స్పీకర్‌గా ఉంటారని పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌పై గాంధీ మాట్లాడాలనుకుంటున్నారా అని ఆయన అడిగినప్పుడు, ప్రతిపక్ష ఎంపీలు తిరస్కరించారు. కాంగ్రెస్ ఎంపీ తన ప్రసంగాన్ని కొనసాగించమని తెన్నేటి కోరారు, దానికి థరూర్ "దాన్ని లోక్‌సభకే వదిలివేస్తాను" అని బదులిచ్చారు. ఆ గందరగోళం తగ్గకపోవడంతో, తెన్నేటి సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. మళ్లీ అదే సీను కొనసాగడంతో సభను స్పీకర్ రేపటికి వాయిదా వేశారు. అటు రాజ్యసభలో ఉదయం అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగినా, ఆ తర్వాత బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైంది. బడ్జెట్‌పై విపక్ష సభ్యులు పెదవి విరవగా, అధికార పక్షం సానుకూలంగా స్పందించింది.

**చర్చకు ఎన్‌డియే ప్రభుత్వం భయపడుతోంది: రాహుల్‌గాంధీ**

ఎన్‌డియే ప్రభుత్వం చర్చకు భయపడుతున్నదని, సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి హాని కలిగించడానికి కుట్ర పన్నారని "నిరాధారమైన, అసమర్థమైన" వాదనలను ఆశ్రయిస్తున్నారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. లోక్‌సభ వాయిదా పడిన తర్వాత రాహుల్ గాంధీ విలేకరులతో మాట్లాడుతూ, "నరేంద్ర మోడీ ప్రభుత్వం, స్పీకర్ ఓం బిర్లాపై అనేక ఆరోపణలు లేవనెత్తారు, ప్రతిపక్షాలను నోరు నొక్కాలనే ఉద్దేశ్యంతో సభ్యులకు వేర్వేరు కొలమానాలను ఉపయోగిస్తున్నారు" అని ఆరోపించారు. మాజీ ఆర్మీ చీఫ్ ఎం.ఎం. నరవణే రాసిన పుస్తకంలో ప్రస్తావించిన అంశాలనే తాను లేవనెత్తుతున్నానని, ఆ అంశాలకు తాను లిఖితపూర్వకంగా లేఖ ఇస్తానని చెప్పినప్పటికి లోక్‌సభలో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని రాహుల్గాంధీ మండిపడ్డారు. ఆ అంశాలను ప్రస్తావిస్తుంటే సభలో అధికార పక్షం తనను అడ్డుకుంటోందని ఆరోపించారు.

**స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాసానికి విపక్షాల ప్లాన్**

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. పార్లమెంట్ సమావేశాల్లో చోటుచేసుకుంటున్న వరుస పరిణామాలు, ఇరుపక్షాల మధ్య అపనమ్మకం ముదరడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గత గురువారం ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగించాల్సి ఉండగా, విపక్షాల తీవ్ర నిరసనల మధ్య సభను స్పీకర్ అర్థాంతరంగా వాయిదా వేశారు. ప్రధానిని లక్ష్యంగా చేసుకుని ప్రతిపక్ష ఎంపీలు ఏదో అనుకోనిది చేయొచ్చని సమాచారం అందింది అని ఓం బిర్లా చెప్పడం వివాదానికి దారితీసింది. ఈ అవిశ్వాస తీర్మానంలో స్పీకర్‌కు వ్యతిరేకంగా మూడు ప్రధాన అంశాలను ప్రతిపక్షాలు ప్రస్తావించనున్నాయి. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణే రాసిన పుస్తకంలోని కొన్ని భాగాలను చదివేందుకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి అనుమతి నిరాకరించడం మొదటిది. అదే సమయంలో కాంగ్రెస్‌ను, గాంధీ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్న పుస్తకాల నుంచి చదివేందుకు బిజెపి ఎంపి నిషికాంత్ దూబేకు అనుమతి ఇవ్వడంపై విపక్షాలు మండిపడుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘించిన దూబేపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నిస్తున్నాయి.

### బిజెపి విజయాలకు ఆర్ఎస్ఎస్

# విధానాలే ప్రధానం

## సంఘ్ వల్లే బిజెపికి అచ్ఛేదిన్..

### ఆర్ఎస్ఎస్-చీఫ్ మోహన్ భగవత్



**ముంబయి, ఫిబ్రవరి 9:** దేశంలో బీజేపీ అప్రతిహత విజయాలకు ఆర్ఎస్ఎస్ విధానాలే కారణమని, సంఘ్ వల్లే బీజేపీకి అచ్ఛే దిన్ వచ్చాయని మోహన్ భగవత్ వ్యాఖ్యానించారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముంబైలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండడంతో ఆర్ఎస్ఎస్ కు అచ్ఛే దిన్ వచ్చాయన్న వ్యాఖ్యలపై భగవత్ స్పందించారు. నిజానికి బిజెపి అధికారంలోకి రావడానికి, ఆ పార్టీకి మంచి రోజులు రావడానికి కారణం ఆర్ఎస్ఎస్ అని చెప్పారు. అయోధ్యలో రామాలయం నిర్మాణం విషయంలో సంఘ్ పట్టుదలగా వ్యవహరించడం, ఈ ఉద్యమానికి సహకరించిన పార్టీలకు ప్రయోజనం కలిగిందని పేర్కొన్నారు. దీంతోపాటు స్వయంసేవకుల కఠోర శ్రమ కూడా ఉందని భగవత్ స్పష్టం చేశారు. హిందుత్వ సిద్ధాంతకర్త వీర్ సావర్కర్‌కు భారతరత్న ఇవ్వాలనే డిమాండ్‌పై భగవత్ స్పందించారు. అవార్డు కమిటీలో తాను లేనని చెబుతూ ఆ కమిటీలో ఉన్న వారిని కలిస్తే ఈ విషయం తప్పకుండా ప్రస్తావిస్తానని చెప్పారు. నిజానికి సావర్కర్ కు భారతరత్న ఇస్తే ఆ అవార్డుకే ఖ్యాతి పెరుగుతుందని చెప్పారు. ఎలాంటి పురస్కారాలు పొందకున్నా కూడా సావర్కర్ కోట్లాది భారతీయుల హృదయాల్లో చక్రవర్తిగా నిలిచారని భగవత్ కొనియాడారు. భారత ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడానికి మాస్ ప్రొడక్షన్ (భారీ ఉత్పత్తి) కంటే ప్రొడక్షన్ బై మాసెస్ (ప్రజల భాగస్వామ్యంతో ఉత్పత్తి) జరగాలని భగవత్ పిలుపునిచ్చారు. ఒకేచోట భారీగా ఉత్పత్తి చేయడం కంటే ఎక్కువ చోట్ల చిన్న తరహా ఉత్పత్తి జరిపితే వస్తువుల ధరలు తగ్గుతాయని చెప్పారు. అప్పుడు కంపెనీల మధ్య పోటీ ధరలపై కాకుండా వస్తువుల నాణ్యతపైకి మారుతుందని వివరించారు. నాణ్యత బాగుండేలా జాగ్రత్త పడితే మన వస్తువులకు విదేశాల్లోనూ డిమాండ్ పెరుగుతుందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతలను స్వాగతించాల్సిన అవసరం ఉందని మోహన్ భగవత్ చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి వాటిపై పట్టు సాధించాలని సూచించారు. టెక్నాలజీ అనేది ఉద్యోగాలను హరించేదిగా ఉండకూడదని, ఉపాధికి భంగం కలగకుండా ఏఐని ఎలా ఉపయోగించుకోవాలో మనం నేర్చుకోవాలని ఆయన హితవు పలికారు.

# ఫీజులు పెంచినా విదేశీ టాలెంట్ వైపేచూపు!

## ఎఐతో 'హెచ్-1బి'కి డిమాండ్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 9:** టెక్ కంపెనీల విదేశీ నియామకాలను తగ్గించేందుకు హెచ్-1బి వీసా ప్రోగ్రామ్‌ను ట్రంప్ సర్కారు కఠినతరం చేసింది. ఈ వీసాలకు ఏకంగా లక్ష డాలర్ల ఫీజును నిర్ణయించింది. అయినప్పటికీ.. టెక్ కంపెనీలు మాత్రం ఈ వీసాదారుల వైపే మొగ్గుచూపుతున్నాయి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌పై భారీగా పెట్టుబడులు పెడుతున్న కంపెనీలు.. ఆ లక్ష్యాల సాధన కోసం పెద్ద సంఖ్యలో విదేశీ టాలెంట్‌ను నమ్ముకుంటున్నాయి. ఈ క్రమంలోనే 'హెచ్-1బి' వీసాలకు డిమాండ్ పెరుగుతున్నట్లు నేషనల్ ఫౌండేషన్ ఫర్ అమెరికన్ పాలసీ (ఎన్ఎఫ్ఎపి) నివేదిక వెల్లడించింది. ఇమిగ్రేషన్ డేటాను అధ్యయనం చేసి ఎన్ఎఫ్ఎపి ఈ నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం.. 2025 ఆర్థిక సంవత్సరంలో కొత్త హెచ్-1బి వీసాల జారీ కోసం టెక్ కంపెనీలు సమర్పించిన లేబర్ కండీషన్స్ అప్లికేషన్స్‌లో 80 శాతానికి పైగా ఎఐ సంబంధిత నియామకాలవేనని నివేదిక తెలిపింది. అత్యధికంగా అమెజాన్, మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్, యాపిల్ వంటి కంపెనీలు ఈ నియామకాలు చేపట్టినట్లు పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరంలో అమెజాన్ అత్యధికంగా 4,644 మంది హెచ్-1బి వీసాదారులను నియమించుకుంది. సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, కంప్యూటర్ అండ్ ఇన్ఫర్మేషన్ రీసెర్చ్ సైంటిస్టులు, డేటా సైంటిస్టుల విధుల కోసం కంపెనీలు ఈ వీసాదారులను ఉద్యోగంలోకి తీసుకుంటున్నాయి. అధునాత ఎఐ సాంకేతికతతో అమెరికన్లకు నైపుణ్యాల కొరత వల్లే కంపెనీలు విదేశీ టాలెంట్‌పై ఆధారపడుతున్నట్లు ఎన్ఎఫ్ఎపి నివేదిక తెలిపింది. అమెరికా వర్సిటీల్లో కంప్యూటర్ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సెస్ చదువుతున్న విద్యార్థుల్లో 80 శాతం మంది విదేశీయులే. ఇక, ఎలక్ట్రికల్ అండ్ కంప్యూటర్ ఇంజినీరింగ్ విభాగంలో 75 శాతం మంది విదేశీ విద్యార్థులున్నారు. చదువు పూర్తయిన తర్వాత ఈ గ్రాడ్యుయేట్లు కొంతకాలం పాటు ఒపిటి కింద పనిచేయవచ్చు. ఆ వ్యవధి తర్వాత వారిని కంపెనీలు తీసుకోవాలంటే హెచ్-1బి వీసా ఒక్కటే మార్గం. అమెజాన్, మెటా, మైక్రోసాఫ్ట్, గూగుల్, యాపిల్ కంపెనీలు ప్రస్తుతం కృత్రిమ మేధపై భారీ పెట్టుబడులు పెడుతున్నాయి. 2025లో ఈ ఐదు కంపెనీలు 380 బిలియన్ డాలర్లకు పైగా ఎఐపై వెచ్చించాయి. రానున్న కాలంలోనూ ఈ రంగంపై భారీగా ఖర్చు చేసేందుకు సిద్ధమవుతున్నాయి.







## రూ. 54 వేల కోట్లు కొల్లగొట్టారు.. ఇది భారీ దోపిడీ

### డిజిటల్ మోసాలపై సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** దేశంలో డిజిటల్ అరెస్టు మోసాలు పెరిగిపోవడంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసుల్లో సైబర్ నేరగాళ్లు రూ. 54 వేల కోట్లు కొల్లగొట్టారని, ఇది భారీ దోపిడీ అంటూ ఆందోళన వ్యక్తం చేసింది. దోచుకున్న సొమ్ము చిన్న రాష్ట్రాల బడ్జెట్ కంటే ఎక్కువగా ఉందని పేర్కొంది. ఈ మోసాలపై అత్యున్నత న్యాయస్థానంలో తాజాగా విచారణ జరిగింది. వాటికి చెక్ పెట్టేందుకు ఆర్‌బిఐ, బ్యాంకులు, టెలికమ్యూనికేషన్ విభాగం సంప్రదింపులతో నిర్ణీత ప్రమాణాల కార్యాచరణ (ఎస్‌ఒపి)ను రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది. అందుకు నాలుగు వారాల గడువు ఇచ్చింది. ఈ నేరాలకు కొందరు బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం, కుట్ర కూడా కారణం కావొచ్చని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఆర్‌బిఐ, బ్యాంకుల నుంచి సకాలంలో చర్యలు ఉండాలని ఆదేశించింది. డిజిటల్ అరెస్టు కేసుల్లో పరిహారం విషయమై ఆర్‌బిఐ, టెలికమ్యూనికేషన్ విభాగం, ఇతర విభాగాలు సంయుక్తంగా సమావేశం కావాలని సూచించింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. డిజిటల్ ఆర్థిక మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో, బ్యాంకింగ్ వినియోగదార్లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఉపశమనాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒక మోసపూరిత లావాదేవీకి రూ. 25,000 వరకు పరిహారాన్ని అందివ్వనుంది. మోసగాళ్లకు వన్‌టైం పాస్‌వర్డ్ (ఒటిపి) ఇవ్వడం ద్వారా, డబ్బులు పోగొట్టుకున్న వారికీ ఈ పరిహారం అందుతుందని ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. అయితే ఆ లావాదేవీలు దురుద్దేశంతో కూడుకున్నవి కాకుండా ఉండాలన్నారు.

## అణుశుద్ధి కార్యాచరణ వదిలే ప్రసక్తేలేదు.. బెదరింపులకు భయపడం.. ఇరాన్ స్పష్టీకరణ



**టెహ్రాన్, ఫిబ్రవరి 9:** అణు కార్యక్రమం విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఇరాన్ మరోసారి స్పష్టం చేసింది. యురేనియం శుద్ధి చేసే తమ హక్కును ఎట్టిపరిస్థితుల్లోనూ వదులుకోబోమని, తమ విధానాలను నిర్దేశించే హక్కు ఏ దేశానికీ లేదని తేల్చి చెప్పింది. అమెరికాతో చర్చలు జరుగుతున్నప్పటికీ, తమపై ఒత్తిడి తెచ్చి లొంగదీసుకోవాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించింది. టెహ్రాన్‌లో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. మాపై యుద్ధం రుద్దినా సరే, యురేనియం శుద్ధిని ఎందుకు వదులుకోమంటే మా ప్రవర్తనను శాసించే హక్కు ఎవరికీ లేదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. అమెరికాతో అణు ఒప్పందంపై ఒమన్‌లో పరోక్ష చర్చలు ఇటీవల తిరిగి ప్రారంభమైన నేపథ్యంలో అబ్బాస్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అమెరికా ఉద్దేశాలపై తమకు తీవ్ర అనుమానాలు ఉన్నాయని అరఘ్చీ పేర్కొన్నారు. తమను భయపెట్టేందుకే ఈ ప్రాంతంలో యూఎస్ఎస్ అబ్రహం లింకన్ విమానవాహక నౌకను మోహరించారని, ఇలాంటి సైనిక చర్యలకు తాము భయపడబోమని స్పష్టం చేశారు. శాంతియుత ప్రయోజనాల కోసం యురేనియం శుద్ధి చేసే తమ హక్కును గుర్తిస్తేనే ఒప్పందం సాధ్యమవుతుందని తెలిపారు. క్షిపణి కార్యక్రమం వంటి ఇతర అంశాలపై చర్చించే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. ప్రస్తుతం ఇరు దేశాలు ఒమన్ చర్చల ఫలితాలను సమీక్షిస్తున్నాయి. త్వరలోనే మరో విడత చర్చలు జరిగే అవకాశం ఉందని అబ్బాస్ అంచనా వేశారు. ఇదే అంశంపై చర్చించేందుకు అమెరికా అధ్యక్షుడు ఫిబ్రవరి 11న సమావేశం కానున్నారు.

# ఎయిర్‌ఫోర్స్ కమాండర్ల మీట్‌కు ఖమేనీ గైర్హాజర్

**టెహ్రాన్, ఫిబ్రవరి 9:** అమెరికాతో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఇరాన్‌లో ఒక అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. దేశ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ 37 ఏళ్లుగా పాటిస్తున్న ఒక కీలక సంప్రదాయాన్ని తొలిసారిగా పక్కనపెట్టారు. ప్రతి ఏటా ఫిబ్రవరి 8న జరిగే వైమానిక దళ కమాండర్ల సమావేశానికి ఆయన గైర్హాజరయ్యారు. 1989లో నాయకత్వ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ఖమేనీ ప్రతి సంవత్సరం ఈ సమావేశానికి హాజరవుతూ వస్తున్నారు. ఇరాన్ ఇంటర్నేషనల్ కథనం ప్రకారం కరోనా మహమ్మారి విజృంభణ సమయంలో కూడా ఆయన ఈ సమావేశాన్ని నిర్వహించారు. 1979 ఫిబ్రవరి 8న ఇరాన్ ఎయిర్‌ఫోర్స్ అధికారులు పహ్లావి రాజవంశాన్ని కూలదోసి, ఇస్లామిక్ రిపబ్లిక్ వ్యవస్థాపకుడు అయతొల్లా రుహుల్లా ఖమేనీకి మద్దతు ప్రకటించారు. ఆ చారిత్రక ఘటనకు గుర్తుగా ఏటా ఈ తేదీన వైమానిక దళ ఉన్నతాధికారులు సుప్రీం లీడర్‌తో భేటీ అవుతారు. ఈ ఏడాది ఖొమేనీకి బదులుగా ఆర్మీ చీఫ్ అబ్దొల్‌రహీం మోసవి కమాండర్లతో సమావేశమయ్యారు. ఖమేనీ గైర్హాజరు వెనుక అమెరికాతో పెరుగుతున్న ఉద్రిక్తతలే కారణమని అంతర్జాతీయ ప్రచారం ఊపందుకుంది. గల్ఫ్ ప్రాంతంలో అమెరికా తన సైనిక ఉనికిని భారీగా విస్తరిస్తోంది. తమపై అమెరికా దాడి చేస్తే, ఈసారి యుద్ధం మధ్యప్రాచ్యం మొత్తం విస్తరిస్తుందని ఇరాన్ ఇప్పటికే హెచ్చరించింది. గతేడాది జూన్‌లో ఇరాన్ఇజ్రాయెల్ మధ్య 12 రోజుల పాటు జరిగిన యుద్ధాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నారు. ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా తన యూఎస్ఎస్ అబ్రహం లింకన్ విమాన వాహక నౌకను అరేబియా సముద్రానికి పంపింది. డజను ఎఫ్ 15 ఫైటర్ జెట్లు, ఎంక్యూ9 రీపర్ డ్రోన్లు, ఇతర యుద్ధ విమానాలు జోర్డాన్‌లోని వైమానిక స్థావరానికి చేరుకున్నాయి.

యూఎస్ఎస్ డెల్బర్ట్ డి బ్లాక్ యుద్ధనౌక సూయజ్ కాలువ ద్వారా ఎర్ర సముద్రంలోకి ప్రవేశించినట్టు శాటిలైట్ చిత్రాలను విశ్లేషించి వెల్లడించింది. గల్ఫ్ ప్రాంతంలో నిఘా కోసం పలు డ్రోన్లు, నిఘా విమానాలు కూడా తిరుగుతున్నట్టు సమాచారం. ఇరాన్ క్షిపణి వ్యవస్థపై చర్చ జరగాలని అమెరికా పట్టుబట్టడం, తాము కేవలం అణు కార్యక్రమంపైనే చర్చిస్తామని ఇరాన్ స్పష్టం చేయడంతో ఇరు దేశాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతోంది.

## సంక్షిప్తంగా..

### ఆసుపత్రిలో చేరిన శరద్ పవార్



**ముంబయి, ఫిబ్రవరి 9:** నేషనల్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్‌పవార్ అస్వస్థతకు గురయ్యారు. తీవ్రమైన దగ్గు, గొంతునొప్పితో బాధపడుతున్న ఆయనను పుణెలోని రుబీహాల్ ఆసుపత్రికి తరలించినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. శరద్ పవార్ ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలియాల్సి ఉంది. కొన్ని రోజులుగా పవార్ ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని ఆయన కుమార్తె, ఎంపి సుప్రియా సూలె తెలిపారు. మెరుగైన చికిత్స నిమిత్తం పుణెకు తరలించామన్నారు. ఇటీవల శరద్‌పవార్ సోదరుడి కుమారుడు అజిత్ పవార్ విమాన ప్రమాదంలో కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే అజిత్ కుటుంబం నిర్వహించిన కర్మకాండలకు కూడా శరద్ పవార్ హాజరుకాలేదు. గతంలో ఆయన నోటి క్యాన్సర్ బారిన పడ్డారు. పలుశస్త్రచికిత్సల అనంతరం దాన్నుంచి కోలుకున్నారు.

### వీర్‌సావర్కర్‌కు భారతరత్న సముచితమే!




**సిమ్లా, ఫిబ్రవరి 9:** వీర్ సావర్కర్‌కు భారతరత్న ఇవ్వాలన్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) సర్ సంఘ్‌చాలక్ మోహన్ భగవత్ వ్యాఖ్యలను బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ సమర్థించారు. వీర్ సావర్కర్‌కు భారత అత్యున్నత పురస్కారం లభించాలని ఆమె అన్నారు. దేశానికి సావర్కర్ చేసిన సేవలు ఆ పురస్కారం కంటే గొప్పవేనని అన్నారు. పార్లమెంటు సమావేశాలకు హాజరైన ఆమె విలేకరులతో మాట్లాడారు. సావర్కర్ విషయంలో మోహన్ భగవత్ వ్యక్తపరిచిన అభిప్రాయం ప్రతి భారతీయుడి మదిలో ఉందని ఆమె అన్నారు. సావర్కర్‌కు భారతరత్న లభిస్తే అది ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు.

### నోబెల్ శాంతి పురస్కార గ్రహీతకు ఆరేళ్ల జైలు



**టెహ్రాన్, ఫిబ్రవరి 9:** ఇరాన్‌లో మహిళల హక్కులు, మానవ హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ప్రముఖ కార్యకర్త, 2023 నోబెల్ శాంతి బహుమతి గ్రహీత నర్గిస్ మొహమ్మదీకి మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. అక్కడి న్యాయస్థానం ఆమెకు 6 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేశారన్న ఆరోపణలపై ఈ తీర్పు వెలువరించింది. ఆమె న్యాయవాది మొస్తఫా నిలి ఈ వివరాలు వెల్లడించారు. నేరాలు చేయడానికి సమూహంగా ఏర్పడ్డారన్న అభియోగంపై ఆరేళ్ల జైలు శిక్ష విధించారని తెలిపారు. దీనితో పాటు ప్రభుత్వ వ్యతిరేక ప్రచార కార్యకలాపాలకు సంబంధించి మరో ఒకటిన్నర సంవత్సరాల శిక్ష కూడా పడింది.

### డల్లాస్‌లో పెరుగుతున్న ఇస్లామీకరణ



**డల్లాస్, ఫిబ్రవరి 9:** అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రానికి చెందిన రిపబ్లికన్ కాంగ్రెస్ సభ్యుడు బ్రాండన్ గిల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. డల్లాస్‌లోని కొన్ని ప్రాంతాలు భారీ ఇస్లామిక్ వలసల కారణంగా ఇస్లామీకరణ చెందుతున్నాయని, అక్కడి మాల్స్‌కు వెళ్తే పాకిస్థాన్‌లో ఉన్న అనుభూతి కలుగుతోందని ఆయన ఆరోపించారు. రియల్ అమెరికాస్ వాయిస్ అనే మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో గిల్ ఈ వ్యాఖ్యలు చేశారు. తన నియోజకవర్గ ప్రజలు డల్లాస్ ప్రాంతంలో పెరుగుతున్న ఇస్లామీకరణపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. తరతరాలుగా తమ కుటుంబాలకు చెందిన భూముల సమీపంలో కొత్తగా మసీదులు వెలుస్తున్నాయని, కొన్ని వర్గాల ప్రజలతో మొత్తం కమ్యూనిటీలే మారిపోతున్నాయని ని గిల్ వివరించారు.

## తరగతి గదిలోనే లా విద్యార్థిని కాల్చి చంపిన ప్రియుడు



**తరన్‌తరన్(పంజాబ్), ఫిబ్రవరి 9:** పంజాబ్‌లోని తర్న్ తరన్ జిల్లాలోని ఉస్మా గ్రామంలోని ఒక కళాశాలలో ప్రేమికుల దినోత్సవం వేళ ఒక యువకుడు తన తోటి విద్యార్థినిని కాల్చి చంపాడు. ఆ తర్వాత ఆ యువకుడు కూడా తనను తాను కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మరణించిన విద్యార్థిని నౌషేరా పనువా గ్రామానికి చెందిన సందీప్ కౌర్‌గా గుర్తించారు. ఆత్మహత్య చేసుకున్న యువకుడిని మాలియా గ్రామానికి చెందిన ప్రిన్స్‌రాజ్ సింగ్‌గా గుర్తించారు. ప్రాథమిక దర్యాప్తులో ఈ కేసు ప్రేమకు సంబంధించిందని తేలింది. నివేదికల ప్రకారం, సోమవారం ఉదయం తరగతులు ప్రారంభమయ్యాయి. ఆ విద్యార్థిని తన తరగతి గదికి చేరుకున్న సమయంలో ఒక యువకుడు ఆమె తలపై కాల్చి చంపాడు. తుపాకీ గాయంతో ఆ విద్యార్థిని అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. ఆ వెంటనే, ఆ యువకుడు అదే గన్ తో తనను తాను కాల్చుకున్నాడు. ఈ సంఘటన గురించి వార్త క్యాంపస్‌లో వ్యాపించిన వెంటనే, కళాశాల యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించింది. పోలీసు బృందాలు అక్కడికి చేరుకుని, మృతదేహాలను స్వాధీనం చేసుకుని, దర్యాప్తు ప్రారంభించాయి. ప్రిన్స్ రాజ్ సింగ్ కాల్పులు జరిపిన యువతి లా చదువుతోంది. ఇంకా, ప్రిన్స్ రాజ్ స్వయంగా లా విద్యార్థి.

## నరవణె బుక్ లీక్‌పై ఢిల్లీ పోలీసులు కేసునమోదు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** భారత సైన్య మాజీ అధిపతి జనరల్ ఎంఎం నరవణె రాసిన పుస్తకం ప్రచురణకు ముందే ఆన్‌లైన్‌లో లీక్ కావడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పేరుతో జనరల్ నరవణె తన ఆత్మకథను రాశారు. ఈ పుస్తకం ప్రచురణకు ఇంకా సంబంధిత అధికారుల నుంచి అవసరమైన అనుమతులు రాలేదని తెలిసింది. ఇంతలోనే ఈ పుస్తకం ప్రీ ప్రింట్ కాపీ సోషల్ మీడియా, ఆన్‌లైన్ న్యూస్ ఫోరమ్‌లలో సర్క్యులేట్ అవుతున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. దీనిపై ప్రాథమిక విచారణ జరపగా, కొన్ని వెబ్‌సైట్లలో ఈ పుస్తకం పీడీఎఫ్ కాపీ అందుబాటులో ఉన్నట్లు గుర్తించారు. ప్రముఖ ప్రచురణ సంస్థ పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా తయారు చేసినట్లుగా ఈ పీడీఎఫ్ ఉంది. మరికొన్ని ఆన్‌లైన్ మార్కెటింగ్ వేదికలు పుస్తకం ముఖచిత్రాన్ని ప్రదర్శిస్తున్నారు.

## ఎప్‌స్టీన్ ఫైళ్ల కలకలం..

# నార్వే దౌత్యవేత్త రాజీనామా

**వాషింగ్టన్, ఫిబ్రవరి 9:** ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో నార్వే దౌత్యవేత్తపేరు కూడా 33 పర్యాయాలు వెలుగులోకి రావడంతో నార్వే దౌత్యవేత్త మోనా జూల్ రాజీనామా చేసారు. అలాగే నార్వే విదేశాంగశాఖ కూడా ఆమెను ఆ పదవినుంచి తాత్కాలికంగా తప్పించింది. ఎప్ స్టీన్ తన వీలునామాలో మోనా ఇద్దరు పిల్లలకు 10 మిలియన్ డాలర్లు రాయడం మరింత సంచలనం సృష్టించింది. ఈ విషయం వెలుగులోకి రావడంతో నార్వే విదేశాంగ శాఖ ఆమెను పదవి నుంచి తాత్కాలికంగా తప్పించింది. మోనాపై విచారణకు ఆదేశించింది. ఈ పరిణామంతో మోనా తన పదవికి రాజీనామా చేసింది. నార్వే క్రౌన్ ప్రిన్స్ మెట్టే మారిట్, మాజీ ప్రధాని థోర్బ్ జార్న్ జాగ్లాండ్ పేర్లు కూడా ఎప్ స్టీన్ ఫైల్స్ లో ప్రస్తావనకు వచ్చాయి. 2008 లో ఓ మైనర్ బాలికతో ప్రాస్టిట్యూషన్ చేయించాడని ఎప్ స్టీన్ పై కేసు నమోదైంది. ఓవైపు ఈ కేసు విచారణ జరుగుతుండగానే నార్వే క్రౌన్ ప్రిన్స్ మెట్టె మారిట్ ఎప్‌స్టీన్ తో స్నేహం నెరిపింది.

## మౌత్‌వాష్ ఆరోగ్యకరంగా..!



మన నోట్లో మంచి బ్యాక్టీరియానే కాదు చెడు బ్యాక్టీరియా కూడా ఉంటుంది. ఈ చెడు బ్యాక్టీరియాను తొలగించడానికి చాలామంది మౌత్‌వాష్‌లు ఉపయోగిస్తుంటారు. అయితే మార్కెట్లో లభించే మోత్వాష్లలో రసాయనాలు నిండి ఉంటాయి. కాబట్టి, వీలైతే ఇంట్లోనే దీన్ని సహజసిద్ధంగా తయారు చేసుకోవడం మేలంటున్నారు నిపుణులు.

**కావాల్సిన పదార్థాలు:** .. మరిగించిన నీళ్లు రెండు కప్పులు, పెద్ద దాల్చిన చెక్క ముక్క ఒకటి లవంగాలు ఒక టేబుల్ స్పూన్ అనస పువ్వులు మూడు

**తయారీ:** మరిగించిన నీటిలో దాల్చిన చెక్క, లవంగాలు, అనాస పువ్వులు వేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని గాలి చొరబడని సీసాలో నింపి.. రెండు రోజుల పాటు గది ఉష్ణోగ్రత వద్ద ఉంచాలి. ఆ తర్వాత వడకట్టుకుని మరో గాలి చొరబడని సీసాలో నిల్వ చేసుకోవాలి. ఇలా తయారు చేసుకున్న మోత్వాష్ రోజుకోసారి 30 నుంచి 40 సెకన్ల పాటు పుక్కిలిస్తే ప్రయోజనం ఉంటుందంటున్నారు నిపుణులు, సహజసిద్ధమైన పదార్థాలతో తయారుచేసిన ఈ మోత్వాష్ పంటి నొప్పిని, నోటి దుర్వాసనను దూరం చేసి.. నోటిని శుభ్రపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇతర దంత, చిగుళ్ల సమస్యలతో దీర్ఘకాలం పాటు బాధపడే వారు దంత వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

## గడువు దాటితే వాడవద్దు..



అందంగా కనిపించడం కోసం మేకప్ వేసుకుంటాం. మళ్లీ రాత్రికి దాన్ని తొలగించి నిద్ర పోతాం. ఇలా అలంకరణ ఒక్కటే ఉంటే సరిపోదు. దానికోసం ఉపయోగించే సాధనాల గడువు తేదీలూ గమనిస్తుండాలి. అందమైన కలువలాంటి కళ్ల కోసం వాడే ఐలైనర్, మస్కారా, కాజల్ వంటివి గడువులోగా వాడేయాలి. ఎందుకంటే వీటి గడువు మూడు నెలల మాత్రమే. గడువు దాటితే ఇన్ ఫెక్షన్లు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మేకప్ కోసం వాడే బ్లష్, ఐ షాడో వంటివి ఏడాదికి మించి వాడకూడదు. పెదాలు అందంగా కనిపించడం కోసం రంగురంగుల లిప్‌స్టిక్, లిప్‌గ్లాస్‌లు వాడుతుంటాం కదా! వీటి గడువు కూడా ఒకటిన్నర సంవత్స రాలే. వీటిని చల్లని పొడి ప్రదేశంలో నిల్వ చేయాలి. లేకపోతే వేడికి బ్యాక్టీరియా వాటిపై చేరే అవకాశం ఉంది. దీంతో చర్మంపై దురద, మొటిమలు వస్తుం టాయి. ఫౌండేషన్, క్లెన్సర్, మాయిశ్చ రైజర్‌లు క్రీమ్ ఆధారితమైనవి. కాబట్టి వాటిని కనీసం 12 నుంచి 18 నెలల వరకూ ఉపయోగించు కోవచ్చు. వీటి గడువు ముగిస్తే పారేయాలే అన్న బెంగ వద్దు. పాదాలు, చేతులకు రాసుకుంటే సరి.

## జాతీయస్థాయిలో రాణిస్తూ..


ఇద్దరు వ్యవసాయ విద్యార్థినులు. తమ ప్రతిభతో జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు. ఒకరు గణ తంత్ర వేడుకల్లో పరేడ్‌లో పాల్గొనే అవకాశాన్ని దక్కించుకోగా.. మరొకరు వికసిత్ భారత్ యంగ్ లీడర్ ఛాంపియన్‌షిప్‌లో సత్తా చాటుతున్నారు. ఆ విశేషాలను చెప్పుకొచ్చారిలా..

**గమ్య, 'రాష్ట్రపతి మెడల్' : శ్రావణం కావ్యశ్రీ**



మాది సూర్యాపేటలోని రామాపురం. నాన్న శ్రావణం సైదయ్య, అమ్మ నాగజ్యోతి, మాది వ్యవసాయాధారిత కుటుంబం. కాబట్టే, నాకూ ఆ రంగంపై ఆసక్తి. అశ్వారావుపేటలోని వ్యవసాయ కళాశాలలో అగ్రికల్చర్ బీఎస్‌సీ ఫైనల్ ఇయర్ చదువుతోంది. స్కూల్లో ఉన్నప్పుడు పీపుల్ లీడర్ జెండా పట్టుకుంటే పోలీసులు, విద్యార్థుల వెనక పరేడ్‌లో రావడం చాలా బాగుండేది. 9, 10 తరగతుల్లో లీడర్‌గా నేనూ ఉన్నా. ఆ తరవాత అవకాశం రాలేదు. డిగ్రీలో ఎన్ఎస్ఎస్లో ద వాలంటీర్గా చేరా. మా ప్రోగ్రామ్ ఆఫీసర్ స్రవంతి సలహాతో 'రిపబ్లిక్ పరేడ్' పోటీల్లో పాల్గొన్న, కాలేజీ, యూనివర్సిటీ, రీజనల్, జోనల్, ఫైనల్... ఇలా అయిదు స్థాయుల్లో పోటీలుంటాయి. పరేడ్, కల్చరల్ అంశాలను పరీక్షించడంతోపాటు ఇంటర్వ్యూనీ నిర్వహించారు. వీటితోపాటు ఫిజికల్ ఫిట్నెస్ లోనూ అర్హత సాధించాలి. వెస్ట్ జోన్ నుంచి తుది పోటీలో 200 మందిని పరీక్షించి, చివరగా 40 మందిని ఎంపిక చేశారు. అందులో నేనూ ఒకరిని. ప్రస్తుతం ఢిల్లీలో గణతంత్ర దినోత్సవం పరేడ్ కోసం శిక్షణ తీసుకుంటున్నా, రాష్ట్రపతి ముందు పరేడ్‌లో పాలొన్న అనుభూతి మాటల్లో చెప్పలేనిది. చిన్న గ్రామాల నుంచి వచ్చాం, అందరికంటే వెనక ఉన్నాం అనుకుంటాం చాలాసార్లు. మన ఆశయం పెద్దదైతే, సాధించాలన్న పట్టుదల ఉంటే ఎవరూ మనల్ని ఆపలేరు నమ్ముతా. నా వరకూ అమ్మానాన్నలు, గురువుల ప్రోత్సాహం, స్నేహితుల తోడ్పాటు ఉండటం అదృష్టం.

**ఊహించని అవకాశం సాత్విక:** సోమసాని సాత్విక యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మా సొంతూరు. నేను ప్రస్తుతం అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాను. ఇటీవల కాలేజ్ గ్రూప్‌లో క్విజ్ ఉంది. ఆసక్తి ఉన్నవారు పాల్గొనొచ్చు అంటే ప్రయత్నించా. అప్పటికి అది వికసిత్ భారత్ యంగ్ లీడర్ చాంపియన్ షిప్ అని తెలియదు. యువత మేదస్సు, వారి ఆలోచనలతోనే వికసిత్ భారత్ సాధ్యమన్న ఉద్దేశంతో జాతీయ స్థాయిలో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. క్విజ్‌లో ఎంపికయ్యాక ఒక వ్యాసం రాయమని అడుగుతూ మెయిల్ వచ్చింది. పది టాపిక్‌లు ఇస్తే నేను స్మార్ట్ అండ్ సస్టెనబుల్ అగ్రికల్చర్‌ని ఎంపిక చేసుకుంటాను. ఇక్కడ ఎంపికయ్యాక హైదరాబాద్‌లో పీపీటీ ప్రెజెంటేషన్ ఇచ్చా. పంటలు పండిస్తూనే సౌరశక్తి ఉత్పాదన, దాని వల్ల ఎలా ఖర్చు తగ్గించొచ్చో చెప్పా. అలా ఈ రాష్ట్ర స్థాయి పోటీలోనూ ఎంపికయ్యాక ఢిల్లీలో జరిగే నేషనల్స్‌కు ఎంపికైనట్లు మెయిల్ వచ్చింది. వ్యవసాయ విద్య వైపు వచ్చా. పోటీలో భాగంగా వ్యవసాయం మీద రిసెర్చ్ చేయడం మొదలుపెట్టాక నా ఆలోచన తీరే మారింది. టెక్నాలజీల గురించీ తెలుసుకున్నా. వ్యవసాయమంటే నష్టమన్న అభిప్రాయమే చాలామంది. ఇంకా పాత విద్యనే అనుసరిసునతండటం వల్లే ఇలా! టెక్నాలజీల



గురించీ తెలుసుకున్నా. వ్యవసాయమంటే నష్టమన్న అభిప్రాయమే చాలామందిది. ఇంకా పాత పద్ధతులనే అనుసరిస్తుండటం వల్లే ఇలా! టెక్నాలజీ వాడకం, సరికొత్త విధానాలను అవలంబించడం ద్వారా లాభాలు సాధించొచ్చు. యువతకీ ఉపాధి చూపించొచ్చు. భవిష్యత్తులో దానిపై పనిచేస్తా.

## దైవకృప



ముఖ్యంగా చేసిన పని విజయవంతమైన ప్పుడు అది తన కృషితోనే సాధ్యమైంది అనడం పరిపాటి. కానీ దైవకృప లేనిదే ఏదీ పూర్తికాదని, మనం నిమిత్తమాత్రులమే అని మహనీ యులు ఉద్ఘాటించారు. అర్జునుడు మత్స్య యంత్ర పరీక్షలో నెగ్గి ద్రౌపదిని వివా హం చేసుకున్నాడు. ఆ సందర్భంలో స్వయంవర మేడుకకు విచ్చేసిన రాజులు, పెద్దలు అందరూ అర్జునుణ్ణి అభినందించారు. కృష్ణుడు మాత్రం నోరు మెదపక పోవడంతో బాబా, నువ్వొక్కడివే నన్ను ప్రశంసించ లేదు. ఎందుకో తెలుసుకోవచ్చా? అనడిగాడు అర్జునుడు. అప్పుడు కృష్ణుడు ఇందులో నీ గొప్పతనం ఏముంది అర్జునా? అన్నాడు. అదేంటి విలువిద్యలో అన్ని మెలకువలూ ఉపయోగించి ఏకాగ్రతతో మత్స్యయంత్రంలో ఉన్న చేపకన్నును, కింద జలాశయంలో దాని నీడను చూసి బాణం ప్రయోగించడం చిన్న విషయమా? తక్కిన రాజులు చేయలేని పనిని నేను చేశాను కదా' అన్నాడు అర్జునుడు. కృష్ణుడు నవ్వి అర్జునా! నీకంటే ముందు వాళ్లకి జలాశయంలో నీళ్ల గాలికి అలలుగా కదలడం వల్ల చేప నీడను సరిగా చూడలేక పోయుంటారు. అలా గురి తప్పి ఉంటుంది. నువ్వు బాణం ఎక్కు పెట్టినప్పుడు వాయుదేవుడు సహకరించి నందున అలలులేక చేప కన్నును స్పష్టంగా చూసి గురిపెట్టగలిగావు. అంతే అనాననడు. కనుక నేను అనే అహం లేకుండా ప్రయత్నించాలి. దానికి దైవకృప తోడైతేనే పనిలో విజయం సాధ్యమౌతుంది.

## మునగాకు పొడి

**కావాల్సినవి.** మునగాకు కప్పు, కరివేపాకు రెబ్బ, పల్లీలు అర కప్పు, సెనగపప్పు చెంచా, మినపప్పు చెంచా, జీలకర్ర అరచెంచా, ఎండుమిర్చి ఆరు, ఉప్పు తగినంత, ఆమ్చూర్పొడిఅరచెంచ

**తయారీ** అడుగుమందంగా ఉండే పాన్ తీసుకుని అందులో మునగ, కరివేపాకు వేసుకుని బాగా గలగలమనేలా వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. ఆ తర్వాత పల్లీలను దొరగా వేయించుకోవాలి. వాటికే సెనగపప్పు, మినపప్పు, జీలకర్ర, ఎండుమిర్చి కూడా వేసి వేయించుకోవాలి. చల్లారాక మునగాకు కూడా వేసుకుని పొడిచేసుకోవాలి. ఆమ్‌చూర్ పొడి అంటే



ఎండు మామిడి పొడిని కూడా చేర్చుకుని మిక్సీ పట్టుకోవచ్చు. ఆరోగ్యానికి మంచిది. ఈ పొడి రక్తహీనత రాకుండా చూస్తుంది. వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది.

## పిల్లలు పాలు తాగట్లేదా ?



**పిల్లలకు పాలు బలవర్ధకమైన ఆహారం అన్న సంగతి తెలిసిందే. ఇంకా చెప్పాలంటే పుట్టగానే వారికి మొట్టమొదట అంటే ఆహారం కూడా అదే.** అయితే పిల్లలు పసి తనంలో తాగే తల్లిపాల ద్వారా వారి ఎదుగుదలకు కావాల్సిన పోషకాలన్నీ అందడంతో పాటు అవి వారికి ఎంతో రుచిగానూ ఉంటాయి. కానీ పెరిగే ఇచ్చే సాధారణ పాలు అంతగా రుచించిక చాలామంది పిల్లలు పాలు తాగడానికి.. తల్లిని పదే పదే సతాయిస్తారు. ఫలితంగా పాల ద్వారా వారి శరీర ఎదుగుదలకు అందాల్సిన పోష కాలు అందకుండాపోతాయి. అలాగని వారిని పట్టించు కోకుండా వదిలేయలేం. కాబట్టి రోజూ పిల్లలు తాగే పాలు మరింత రుచికరంగా తయారు చేయాలి.

**తయారు చేయండిలా!** పిల్లల ఎదుగుదలకు ఎంతగానో పాలు అందించే వారు ఇష్టంగా తాగాలంటే రకరకాల పండ్లతో స్మూతీలు, మిల్క్ షేక్స్‌గా తయారు చేసి వారికి అందించాలి. అయితే వీటి తయారీలో పండ్ల పరిమాణం కాస్త తక్కువగా, పాల పరిమాణం ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఎక్కువ మొత్తంలో పాలు వారికి అందించవచ్చు. అలాగే ఎక్కువ తియ్యగా ఉంటే త్వరగా తాగుతారు కదా.. అని చక్కెర అధికంగా వేయకూడదు. ఎందుకంటే మొదట వారికి ఎక్కువ తీపితో అందించి.. తర్వాత క్రమంగా తీపి తగ్గిస్తే వారు ఇవి కూడా తాగలేరు. అలాగే అధిక చక్కెర వినియోగించడం వల్ల ఇతరత్రా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం కూడా ఉంటుంది. చాలామంది పిల్లలు కేవలం పాలు మాత్రమే ఇస్తే తాగరు. అందులో బాదం, పిస్తా, కుంకుమపువ్వు, చాక్లెట్.. వంటి ఫ్లేవర్లతో కూడిన శక్తిమంతమైన, రుచి కరమైన పదార్థాలను కలిపితే గానీ వాటి మొహం కూడా చూడరు. అయితే కొంతమంది తల్లులు మాత్రం వీటిని పాలలో కలపడం వల్ల పాల నాణ్యత దెబ్బతింటుందని భావిస్తున్నారు. కానీ రుచి కోసం పిల్లల పాలలో కలపడానికి ప్రత్యేకంగా తయారు చేసిన కొన్ని ఉత్పత్తులు ప్రస్తుతం మార్కెట్లో లభిస్తు న్నాయి. వాటిని ఉప యోగించ వచ్చు. అలాగే పోషకాహార నిపుణులలో సలహా తీసుకుని కూడా రుచి కోసం కలిపే పదార్థాల్ని ఎంచు కోవచ్చు. ఫలితంగా పిల్లలకు పాలు రుచిగా మారడంతో పాటు పాలలో ఉండే క్యాల్షియం, విటమిన్ డి. వంటి పోషకాలు పిల్లలకు సమృద్ధిగా అందు తాయి.

**వెన్నతో పాటే..** వెన్నతో కూడిన పాలు చాలా రుచిగా ఉంటాయి. అయితే కొంతమంది తల్లులు పిల్లలకు వీటిని నేరుగా ఇస్తే.. అందులోని కొవ్వులు శరీరంలోకి చేరి.. లేనిపోని సమస్యలకు దారితీస్తాయన్న సందేహంతో వెన్నుపోటు పొడిచి అందిస్తారు. కానీ ఇలాంటి పాలు పిల్లలకు అస్సలు రుచించవు. అందుకే పాలు ఇవ్వడం ప్రారంభించిన ప్పుడు వెన్నతోనే ఇస్తూ.. క్రమంగా అందులోని వెన్న శాతాన్ని తగ్గిస్తే మంచిది. ఫలితంగా వారికి పాలు రుచించడంతో పాటు కొన్ని రోజుల తర్వాత వెన్న తొలగించిన పాలను తాగడానికి కూడా పిల్లలు అలవాటు పడే అవకాశం ఉంటుంది. ఇవి కల పొచ్చు. పిల్లలు ఉదయం బ్రేక్ ఫాస్ట్‌గా తినడానికి ఇష్టపడే కార్న్ ఫ్లెక్స్, చాకోస్.. నేరుగా అందించకుండా.. పాలలో కలిపి ఇవ్వడం శ్రేయస్కరం.

## 'అమరావతికి ఆహ్వానం' డుం డుం డియ్యాల పాట విడుదల



లుంబిని పార్క్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సాంగ్ రిలీజ్ చేసిన చిత్ర యూనిట్ శివ కంఠంనేని, ధన్య బాలకృష్ణ, ఎస్తేర్, సుప్రిత, హరీష్ ప్రధాన తారాగణంగా తెరకెక్కిన సినిమా "అమరావతికి ఆహ్వానం'. ఈ మూవీలో సీనియర్ నటులు అశోక్ కుమార్, భద్రమ్, జెమిని సురేష్, నాగేంద్ర ప్రసాద్ ఇతర కీలక పాత్రలు పోషించారు. డైరెక్టర్ జీవీకే ఈ మూవీని తెరకెక్కించారు. ప్రముఖ నిర్మాత ముప్పా వెంకయ్య చౌదరి నిర్మాణ సారథ్యంలో జి.రాంబాబు యాదవ్ సమర్పణలో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బేనర్‌పై కేఎస్ శంకర్‌రావు, ఆర్ వెంకటేశ్వర రావు ఈ సినిమాను నిర్మించారు. "అమరావతికి ఆహ్వానం' సినిమా ఫిబ్రవరి 13న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల Exactly రాబోతుంది. జెమినీ సురేష్ మాట్లాడుతూ 'అమరావతికి ఆహ్వానం' మూవీలో ఫస్ట్ టైమ్ ఒక డిఫరెంట్ క్యారెక్టర్ చేశాను. ఈ సినిమాలో ఒక పిచ్చివాడి పాత్రలో నేను కనిపిస్తాను..మ్యూజిక్ డైరెక్టర్ పద్మనాబ్ భరద్వాజ్ మాట్లాడుతూ ఈ సినిమాలో డుం డుం డియ్యాల సాంగ్ ఒక సెలబ్రేషన్ మోడ్‌లో వచ్చే పాట...లిరిసిస్ట్ ఉమా వంగూరి గయాఎస్‌లో ఉంటారు. నటుడు శివ హరీష్ మాట్లాడుతూ..ఈ సినిమాలో దర్శకుడు జీవీకేగారు నాకు మంచి పాత్ర ఇచ్చారు.. హీరోయిన్ ఎస్తేర్ మాట్లాడుతూ దర్శకుడు జీవీకే గారు ఈ సినిమా స్క్రిప్ట్ నరేట్ చేసినప్పుడే ఆయనకు సినిమా మీద ఉన్న ప్యాషన్ తెలిసింది.. హీరోయిన్ సుప్రిత మాట్లాడుతూ ఈ సినిమాలో దయ్యాలు లేవు అని చెప్పే యూట్యూబర్ పాత్రలో నేను కనిపిస్తాను. డైరెక్టర్ జీవీకే వ రాట్లాడుతూ మరావతికి ఆహ్వానం..ఈ జర్నీ మా టీమ్ అందరికీ ఎప్పటికీ గుర్తుండిపోతుంది. అన్నారు.

## 'వాట్స్ అప్ నరేష్' ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్



యూత్ ఫుల్, కామెడీ, లవ్ ఎంటర్టైనర్ చిత్రాలు ఇప్పుడు థియేటర్లో ఎక్కువగా విజయాన్ని సాధిస్తున్నాయి. యూత్‌ని టార్గెట్ చేసే చిత్రాలకు ఫుల్ డిమాండ్ ఉన్న క్రమంలో తాజాగా అలాంటి ఓ చిత్రమే రూపుదిద్దుకుంటోంది. 'బలగం' తర్వాత కావ్య కళ్యాణ్‌రామ్..'కొత్తపోరడు' తర్వాత అన్వేష్ మైఖేల్ జంటగా రాబోతోన్న చిత్రం 'వాట్స్ అప్ నరేష్'. సివివి సినిమా బ్యానర్ మీద భాగ్యలక్ష్మి చింత నిర్మించిన ఈ చిత్రానికి సివి విశాల్ దర్శకత్వం వహించారు. యూత్ ఫుల్, లవ్ ఎంటర్టైనర్‌గా రానున్న ఈ మూవీకి సంబంధించిన గ్లింప్స్‌ను రిలీజ్ చేసి ఒక్కసారిగా అందరి దృష్టిని తమ వైపుకు తిప్పుకున్నారు.'వాట్స్ అప్ నరేష్ గ్లింప్స్‌ని గమనిస్తే నరేష్ పాత్రలో అన్వేష్ మైఖేల్ చిల్ గాయ్‌లా కనిపిస్తున్నాడు. ఎనిమిది కోట్లు కట్నం ఇస్తే ఎన్ని కాలాలు అయినా వెయిట్ చేస్తా అనే డైలాగ్‌తో అతని పాత్రని పరిచయం చేశాడు. ఇక సాఫ్ట్ వేర్ లైఫ్, ప్రేమ, ఫ్యామిలీ ఇలా అన్ని రకాల అంశాల్ని జోడించి ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్టుగా కనిపిస్తోంది. ఇక చివర్లో సింపుల్‌గా హాయ్ అంటూ హీరో, హీరోయిన్ల పాత్రల పరిచయం కూడా కొత్తగా, ఫ్రెష్‌గా అనిపిస్తోంది. ఇక గ్లింప్స్ బ్యాక్ గ్రౌండ్‌లో వినిపించిన 'లోకం తీరింతే.. నువ్వే మారాలంతే.. లొల్లె ఒద్దంటే.. తెలివిని కప్పెట్టంతే' అనే లిరిక్స్ సినిమా కథని, హీరో పాత్రను తెలియజేసేలా ఉన్నాయి. రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా రాబోతోన్న ఈ చిత్రానికి స్మరణ్ సాయి సంగీతాన్ని అందిస్తున్నారు. విప్లవ్ నైషదం ఎడిటర్‌గా పని చేస్తున్నారు.

# తెర

## 'ఫంకీ' చిత్ర ట్రైలర్ విడుదల



'ఫంకీ' ట్రైలర్‌తో నవ్వుల మోత మోగించిన విశ్వక్ సేన్ – కె.వి. అనుదీప్ వైవిధ్యమైన చిత్రాలతో తన కంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కథానాయకుడు మాస్ కా దాస్ విశ్వక్ సేన్, హాస్య చిత్రాలకు చిరునామాగా మారిన దర్శకుడు కె.వి. అనుదీప్ కలయికలో వస్తున్న చిత్రం 'ఫంకీ'. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో కయాదు లోహర్ కథానాయిక. ప్రేమికుల దినోత్సవం కానుకగా ఫిబ్రవరి 13న థియేటర్లలో అడుగు పెట్టనున్న 'ఫంకీ' చిత్రంపై ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు, 'ధీరే ధీరే' రట్టాటటావ్ పాటలకు అద్భుతమైన స్పందన లభించింది. తాజాగా ఈ చిత్రం నుంచి ట్రైలర్ విడుదలైంది. శనివారం సాయంత్రం హైదరాబాద్ లోని శ్రీరాములు థియేటర్ లో ట్రైలర్ ఆవిష్కరణ వేడుక ఘనంగా జరిగింది.

## 'వేలంటైన్స్ డే స్పెషల్‌గా మనసంతా నువ్వే'

'వేలంటైన్స్ డే స్పెషల్‌గా ఉదయ్ కిరణ్



'మనసంతా నువ్వే'ప్రముఖ నిర్మాత శ్రీ ఎమ్.ఎస్.రాజు తన సుమంత్ ఆర్ట్ ప్రొడక్షన్ పై ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ' మనసంతా నువ్వే " చిత్రం 2001 లో విడుదలై, అశేష తెలుగు ప్రేక్షకుల ఆదరణ పొంది, రెండొందల యాభై రోజులు దిగ్విజయంగా ప్రదర్శించబడింది. ఉదయ్ కిరణ్, రీమాసేన్, తనూరాయ్, ప్రధాన పాత్రలు పోషించిన ఈ సున్నితమైన ప్రేమకథా చిత్రానికి వీ.ఎన్.ఆదిత్య తొలిసారి దర్శకత్వం వహించారు. పాతికేళ్ల తర్వాత ప్రైమ్ షో నిరంజన్ రెడ్డి, చైతన్యారెడ్డి, శ్రీ మాత క్రియేషన్స్ పై రఘురామ్ రెడ్డి, రవికాంత్ రెడ్డి సంయుక్తంగా ఈ చిత్రాన్ని ఈ నెల 14 వ తేదీన, వేలంటైన్స్ డే సందర్భంగా మరలా థియేటర్లలో రీ రిలీజ్ చేయబోతున్నారు. ఈ జెనరేషన్ యూత్ కూడా ఈ చిత్రాన్ని బాగా ఆదరిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆర్పీ పట్నాయక్ సంగీత దర్శకత్వం చేసిన ఈ మ్యూజికల్ హిట్ చిత్రానికి సిరివెన్నెల గీత రచన, పరుచూరి బ్రదర్స్ రచన, సుచిత్రా చంద్రబోస్ కొరియోగ్రఫీ, ఎస్.గోపాల్ రెడ్డి ఛాయా గ్రహణం, రాజేష్ టచ్ రివర్ కళ అదనపు ఆకర్షణలు.తెరమీద సునీల్, చంద్రమోహన్, తనికెళ్ల భరణి, పరుచూరి వేంకటేశ్వరరావు, సిరివెన్నెల సీతారామశాస్త్రీ శివపార్వతి, సుధ, రజిత, శిరీష , కౌశల్, మాస్టర్ ఆనందవర్ధన్, బేబీ సుహానీ లిఖిత తమ పాత్రలకు జీవం పోశారు.

## మార్చి రెండో వారంలో 'ఆర్ కె దీక్ష' మూవీ



ఆర్ కె ఫిలిమ్స్, సిగ్ధ క్రియేషన్స్ బ్యానర్‌లో డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ దర్శక నిర్మాతగా బిఎస్ రెడ్డి సమర్పణలో ఢీ, జోడి ఫేమ్ అక్స ఖాన్, అలేఖ్య రెడ్డి హీరోయిన్స్‌గా, కిరణ్ హీరోగా నటిస్తున్న చిత్రం "ఆర్ కే దీక్ష". ఈ చిత్రంలో తులసి, అనూష,కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ ఇతర కీలక పాత్రలు పోషించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న "ఆర్ కే దీక్ష" సినిమాను మార్చి రెండో వారంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తు న్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ..దర్శకనిర్మాత ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ .. మా "ఆర్ కే దీక్ష" సినిమాను మార్చి రెండో వారంలో రిలీజ్ చేయాలని నిర్ణయిం చాం. రోహిత్ శర్మ అనే విలన్‌ను పరిచ యం చేస్తున్నాం. 118 దేశాల్లో నాన్ చాక్ లో మెడల్స్ గెల్చుకున్న రవి మాస్టర్ మా మూవీకి స్టంట్స్ కంపోజ్ చేశారు. హీరో కిరణ్‌కు ఈ సినిమా మంచి పేరుతీసు కొస్తుంది.

## 'ఆకాశంలో ఒక తార' క్లైమాక్స్ షూటింగ్



వరుస బ్లాక్‌బస్టర్‌లు, పాన్‌ఇండియా స్టార్‌డమ్‌తో దూసుకుపోతున్న వెర్సటైల్ హీరో దుల్కర్ సల్మాన్, ఇప్పుడు మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ 'ఆకాశంలో ఒక తార'తో అలరించబోతున్నారు. విలక్షణ కథలతో ఆకట్టుకునే పవన్ సాదినేని ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా సమర్పణలో, ఈ చిత్రాన్ని సందీప్ గున్నం, రమ్య గున్నం నిర్మిస్తున్నారు. దుల్కర్ సరసన కొత్త హీరోయిన్ సాత్విక వీరవల్లి కథానాయికగా నటిస్తోంది. ఇంతకు ముందు విడుదలైన ప్రోమోలు సినిమాపై అంచనాలను పెంచాయి.ఈ సినిమా క్లైమాక్స్ షూటింగు రేపట్నుంచి రాజమండ్రిలో ప్రారంభం కానుంది. హీరో హీరోయిన్ పై క్లైమాక్స్ షూట్ చేయబోతున్నారు. డైరెక్టర్ పవన్ సాదినేని ఈ సినిమా కోసం అద్భుతమైన స్క్రిప్ట్‌ని రెడీ చేశారు. బలమైన కథ , పర్ఫార్మెన్స్‌లు ఉన్న క్రేజీ ప్రాజెక్టు ఇది. శృతి హాసన్ ఈ చిత్రంలో ఒక కీలక పాత్ర చేస్తున్నారు. ఆమె ఫస్ట్ లుక్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.ఈ సినిమా సాంకేతికంగా ఉన్నత ప్రమాణాలతో ఉండబోతుంది.

## 'విప్లవ వీరుడు' మూవీ షూటింగ్ ప్రారంభం



భారత స్వాతంత్ర సంగ్రామంలో సామాన్యులే వీరులై పోరాడిన చరిత్రను తెరకెక్కిస్తున్న మూవీ'విప్లవ వీరుడు. ప్రముఖ నటి ఇంద్రజ కీలక పాత్రలో జైశ్వర్ సోనాలి జంటగా ఎస్ నాగరాజ్ రావు దర్శకత్వంలో ఏవీ జయరాం నిర్మిస్తున్న ఈ సినిమా ఫిలింనగర్ దైవ సన్నిధానంలో పూజా కార్యక్రమాలతో షూటింగ్ ప్రారంభించుకుంది. ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్న ఇంద్రజ మాట్లాడుతూ, స్వాతంత్ర కాలం నాటి కథను చాలా సహజంగా తెరకెక్కిస్తున్నారు. సామాన్య ప్రజలు కూడా స్వాతంత్ర పోరాటంలో ఎలా పాల్గొన్నారు అనే అంశాన్ని ఈ సినిమాలో చూపించబోతున్నాం. హీరో జైశ్వర్ మాట్లాడుతూ,'విప్లవ వీరుడు పాత్రలో ప్రేక్షకుల ముందుకు రానున్నాను. ఈ పాత్ర నాకు ఎంతో ప్రత్యేకం. సినిమా చరిత్రలో నిలిచిపోతుంది." అని చెప్పారు. హీరోయిన్ సోనాలి మాట్లాడుతూ,"నాకు ఇంత అద్భుతమైన అవకాశం ఇచ్చినందుకు ఎంతో కృతజ్ఞుతలు.ఇది నా మొదటి సినిమా. మీ అందరి ఆశీర్వాదం కావాలి" అని అన్నారు.



# టీ20 వరల్డ్ కప్.. స్కాట్లాండ్ ఘన విజయం - 73 పరుగుల తేడాతో ఇటలీ చిత్తు

**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచ కప్-2026 లో భాగంగా ఇటలీతో జరిగిన మ్యాచ్‌లో స్కాట్లాండ్ 73 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. సోమవారం ముందుగా బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 207 పరుగులు చేసింది. 208 పరుగుల లక్ష్య ఛేదనలో ఇటలీ 16.4 ఓవర్లలో 134 పరుగులకు ఆలౌటైంది. బెన్ మానెంటి (52), హెన్రీ మానెంటి (37), స్మట్స్ (22) మాత్రమే రాణించారు. స్కాట్లాండ్ బౌలర్లలో స్కాట్లాండ్ బౌలర్లలో లీస్క్ 4 వికెట్లు తీసి ఇటలీ పతనాన్ని శాసించారు. అలాగే మార్క్ వాట్ 2, బ్రాడ్ క్యూరీ, బ్రాడ్ వీల్, డేవిడ్సన్ ఒక్కో వికెట్ తీశారు. అంతకుముందు తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కి దిగిన స్కాట్లాండ్ జట్టు చెలరేగి ఆడింది. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 207 పరుగులు చేసింది. ఓపెనర్ జార్జ్ మున్సే(84) ఇటలీ బౌలర్లపై విరుచుపడ్డాడు. ఓపెనర్ జార్జ్ మున్సే (84) అద్భుతమైన హాఫ్ సెంచరీ చేశాడు. మరో ఓపెనర్ మైకేల్ జోన్స్ (37) పరుగులు రాబట్టాడు. ఈ జోడీ తొలి వికెట్‌కు 126 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. తర్వాత వచ్చిన బ్రాండన్ మెక్‌మిలన్ (41 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. రిచీ బెరింగ్టన్ (15) పరుగులు చేశాడు. ఇన్నింగ్స్ చివరి ఓవర్లో మైకేల్ లీస్క్ (22) వరుసగా 4, 2, 4, 6, 6 బాదడంతో స్కోరు 200 దాటింది. ఇటలీ బౌలర్లలో అలీ హసన్, గ్రాంట్ స్టీవర్ట్, థామస్ డ్రాకా, స్మట్స్ తలో వికెట్ తీశారు. కాగా వెస్టిండీస్‌పై ఓడిన స్కాట్లాండ్ ఇటలీపై గెలిచి తమ తొలి విజయాన్ని ఖాతాలో వేసుకుంది.

## షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో.. ఈషాకు కాంస్యం - మనుభాకర్ ఓటమి



**న్యూఢిల్లీ:** ఆసియా ఛాంపియన్‌షిప్ 2026 రైఫిల్ మరియు పిస్టల్ ఈవెంట్లలో వియత్నాంకు చెందిన థుయ్ ట్రాంగ్ చేతిలో భారత్‌కు చెందిన ఒలింపిక్స్ డబుల్ పతక విజేత మనుభాకర్ 25 మీటర్ల పిస్టల్ విభాగంలో బంగారు పతకాన్ని కోల్పోగా, ఈషా కాంస్యం సాధించింది. సోమవారం న్యూఢిల్లీలో జరిగిన ఈ ఈవెంట్‌లో మను ఐదు షాట్‌ల 10 సిరీస్‌లలో రెగ్యులేషన్ 50 షాట్‌లు వేసిన తర్వాత 35-35తో తుయ్ ట్రాంగ్‌తో సమం చేసింది. నాల్గవ సిరీస్ తర్వాత మను ట్రాంగ్ కంటే మూడు షాట్ల వెనుకబడిపోయింది. అయితే, టైబ్రేకింగ్ షూటాఫ్‌లో మను విఫలమైంది. మొదటి రౌండ్‌ను 2-2తో ముగించిన తర్వాత, ప్రత్యర్థి ట్రాంగ్ రెండవ రౌండ్‌ను 3-2తో కైవసం చేసుకుని స్వర్ణం గెలుచుకుంది. ఈ సంవత్సరం 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో మను భాకర్ నిరాశపరిచడంతో ఆమె వ్యక్తిగత విభాగంలో ఏడవ స్థానంలో నిలిచింది. మరోపక్క ఈ పోటీలో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మహిళల ఆసియా ఛాంపియన్‌గా నిలిచిన ఒలింపియన్ ఇషా సింగ్ 25 మీటర్ల ఈవెంట్‌లో 3-0 స్కోరుతో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. మరో భారతీయుడు రిథమ్ సంగ్వాన్ 27 పాయింట్లతో నాల్గవ స్థానంలో నిలిచాడు.

## జింబాబ్వే సూపర్ విక్టరీ - 8 వికెట్ల తేడాతో ఒమన్ ఓటమి

**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా జరిగిన తొలి పోరులో ఒమన్‌పై 8 వికెట్ల తేడాతో జింబాబ్వే అఖండ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో జింబాబ్వే బౌలర్లు చెలరేగిపోయారు. ఒమన్ 19.5 ఓవర్లలో 103 పరుగుల లక్ష్యాన్ని జింబాబ్వే ముందుంచగా, 13.3 ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయి 106 పరుగులతో గెలుపొందింది. కొలంబోలో సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఒమన్ బ్యాటర్లను వణికిస్తూ బ్లెస్సింగ్ ముజరబని(316), బ్రాడ్ ఎవాన్స్(3 18), రిచర్డ్ ఎగర్వ(317)లు వికెట్ల పండుగ చేసుకున్నారు. ముజరబని, ఎన్వగరలు టాపార్డర్‌ను పడగొట్టగా, డెత్ ఓవర్లలో ఎవాన్స్ రెచ్చిపోయాడు.




శుభారంభం లభించక పోవడంతో ఒమన్ ఆటగాళ్లు క్రీజులో నిలిచేందుకు అపసోపాలు పడ్డారు. సూఫియన్ మొహమూద్(25), వినాయక్ శుక్లా(28)ల పోరాటంతో వంద రన్స్ చేసిన ఒమన్ మరో బంతి మిగిలి ఉండగానే ఆలౌటయ్యింది. వరల్డ్‌కప్‌లో చిన్న జట్లు సంచలన ప్రదర్శన చేస్తుండగా ఒమన్ బ్యాటర్లు మాత్రం తేలిపోయారు. ఆరంభ పోరులో జింబాబ్వే బౌలర్ల ధాటికి క్రీజులో నిలువలేక పెవిలియన్ చేరారు. ఓపెనర్లు అమీర్ ఖలీమ్(5), జతిందర్ సింగ్(5)లను ఔట్ చేసి షాకిచ్చిన ముజరబని అదే ఊపులో కరన్ సొనవాలే(0)ను సాగనంపాడు. అసలేం జరుగుతుందో తెలుసుకునేలోపే హమ్మద్ మిర్జా(0)ను డకౌట్‌గా నగరవ వెనక్కి పంపాడు. కాసేపటికే సికిందర్ రజా ఓవర్లో వసీమ్ అలీ(3) సైతం ఔటవ్వగా 27 పరుగులకే సగం వికెట్లు పడ్డాయి. జింబాబ్వే బౌలర్లు పోటీపడి వికెట్లు తీయగా ఒమన్ 60/70లోపే కుప్పకూలేలా కనిపించింది. నిప్పులు చెరుగుతున్న జింబాబ్వే పేసర్లను కాచుకొని క్రీజులో నిలిచిన సూఫియాన్ మెహమూద్(25), వినాయక్ శుక్లా(28)లు కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. ఆరో వికెట్‌కు 42 పరుగులు జోడించిన ఈ ద్వయాన్ని నగరవ విడదీయగా, లోయర్ ఆర్డర్‌లో నదీమ్ ఖాన్(20) బ్యాట్ ఝులిపించాడు. కానీ, ఎవాన్స్ ఓవర్లో షకీల్ అహ్మద్ బౌల్డ్ కావడంతో 103కే ఒమన్ ఆలౌటయ్యింది.

## విశ్వవిజేత రేసులో.. నిప్పులు చెరుగుతున్న జట్లు ఇండియాకు మూడు దేశాల ముప్పు

**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచకప్ 2026 అసలైన మజా మొదలైంది. భారత్, శ్రీలంక సంయుక్త ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో ఈసారి ఆట కంటే ఎక్కువగా మైదానం బయట జరుగుతున్న రాజకీయ పరిణామాలే హాట్ టాపిక్‌గా మారాయి. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టును ఢీకొట్టడం ఏ జట్టుకైనా సవాలే. కానీ, టైటిల్ రేసులో భారత్‌కు చెక్ పెట్టేందుకు మరో మూడు, నాలుగు జట్లు కూడా అంతే బలంగా కనిపిస్తున్నాయి. ఈ ప్రపంచకప్‌లో భారత జట్టు అత్యంత పటిష్టంగా కనిపిస్తోంది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో టీమిండియా బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమతూకంగా ఉంది. ముఖ్యంగా భారత్, శ్రీలంక పిచ్‌లపై టీమిండియా స్పిన్నర్లు మాయ చేసే అవకాశం ఉంది. పాకిస్థాన్ వంటి జట్లు చిన్న జట్ల మీద గెలవడానికే ఆపసోపాలు పడుతున్న తరుణంలో, టీమిండియా మాత్రం ప్రయోగాలు చేస్తూనే విజయాలు సాధిస్తోంది. ఫిబ్రవరి 7న కొలంబోలో నెదర్లాండ్స్‌పై పాక్ అతి కష్టమ్మీద గెలిచిందంటేనే వారి ఫామ్ ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. భారత్ తర్వాత అత్యుత్తమ బౌలింగ్ దళం ఎవరి దగ్గరైనా ఉందంటే అది దక్షిణాఫ్రికా దగ్గరే. కగిసో రబాడ, అన్రిచ్ నోర్కియా, మార్కో యాన్సెన్ వంటి బుల్లెట్ వేగంతో బంతులు విసిరే బౌలర్లకు తోడు, కేశవ్ మహరాజ్ వంటి స్పిన్నర్ ఉన్నాడు. ఇక క్వింటన్ డికాక్, క్లాసెన్, మిల్లర్ వంటి పవర్‌ఫుల్ బ్యాటర్లు ఏ క్షణమైనా మ్యాచ్‌ను మలుపు తిప్పగలరు. మరోవైపు న్యూజిలాండ్ జట్టు గత నెల రోజులుగా




భారత్‌లోనే పర్యటిస్తుండటం వారికి కలిసి వచ్చే అంశం. ఫిన్ అలెన్, డారిల్ మిచెల్ వంటి వారు మన పిచ్‌లపై పట్టు సాధించారు. సాంట్నర్ మరియు లోకీ ఫెర్గూసన్ కివీస్ జట్టుకు ప్రధాన బలంగా మారారు. ఆస్ట్రేలియా జట్టులో ఈసారి పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్ వంటి ప్రధాన బౌలర్లు గాయాల కారణంగా లేకపోయినా, వారిని తక్కువ అంచనా వేయలేం. నాథన్ ఎల్లిస్, జేవియర్ బార్ట్లెట్ వంటి యువ బౌలర్లు టీ20ల్లో అద్భుతంగా రాణిస్తున్నారు. ట్రావిస్ హెడ్, గ్లెన్ మాక్స్‌వెల్ వంటి హిట్టర్లు చెలరేగితే ఆపడం కష్టం. ఇక శ్రీలంక జట్టుకు హోమ్ అడ్వాంటేజ్ పెద్ద ప్లస్ పాయింట్. వానిందు హసరంగా, మహీష్ తీక్షణ వంటి స్పిన్నర్లు మన పిచ్‌లపై బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టగలరు.

## డేవిస్ కప్.. భారత్ గెలుపు నెదర్లాండ్స్ 3-2 తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** ఉత్కంఠభరితమైన టైలో నెదర్లాండ్స్‌ను 3-2 తేడాతో ఓడించి, డేవిస్ కప్ 2026 క్వాలిఫయర్స్‌లో భారత్ విజయం సాధించింది. నిర్ణయాత్మక పాత్ర పోషించిన దక్షిణేశ్వర్ సురేష్ అద్భుతమైన ప్రదర్శన భారత్ విజయానికి దారితీసింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి 1-1తో టై సమంగా ఉండటంతో, డబుల్స్‌లో భారత్ తొలి గోల్ చేసింది.



సురేష్-యుకీ భాంబ్రీల జంట డచ్ ద్వయం సాండర్ అరెండ్స్-డేవిడ్ పెల్‌లను ఓడించి, 7-6, 3-6, 7-6 తేడాతో విజయం సాధించింది. అలాగే డేవిస్ కప్ స్టాండింగ్స్‌లో ఆరో స్థానంలో ఉన్న నెదర్లాండ్స్ ప్లేయర్ జాస్పర్ డి జోంగ్ మొదటి రివర్స్ సింగిల్స్‌లో సుమిత్ నాగల్‌ను ఓడించి టైను 2-2తో సమం చేశాడు. ఇది నిర్ణయాత్మక చివరి సింగిల్స్ మ్యాచ్‌కు దారితీసింది. ప్రారంభంలో దాదాపు మూడు గంటలు కోర్టులో గడిపినప్పటికీ, 25 ఏళ్ల సురేష్ అద్భుతమైన ప్రదర్శించాడు. అతను గై డెన్ ఔడెన్‌ను 6-4, 6-4, 7-6తో వరుస సెట్లలో ఓడించి, భారత్ తదుపరి రౌండ్‌కు చేరుకునేలా చేశాడు. టై ముందు, సురేష్ ప్రారంభ రోజు సింగిల్స్‌లో ప్రపంచ టాప్ 100లో ఉన్న డి జోంగ్‌ను ఓడించాడు. ఈ విజయంతో, భారతదేశం డేవిస్ కప్ 2026 క్వాలిఫయర్స్‌లో రెండవ రౌండ్‌కు చేరుకుంది.



## రెక్కలు విచ్చుకున్న పసిడి, వెండి!

**ముంబయి, ఫిబ్రవరి 9:** బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1.60 లక్షలు, వెండి కిలో ధర రూ.2.70లక్షలవద్దకొనసాగాయి. ఖరీదైన ఈ లోహాల ధరలు ఇటీవల భారీ దిద్దుబాటుకు గురయ్యాయి. బంగారం ధరలు రూ.1.80 లక్షలనుంచి భారీగా పతనమై తర్వాత కాస్త కోలుకుంది. వెండి ధర అయితే దాదాపు సగం పతనమైంది. దీంతో కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతు లభిస్తోందని బులియన్ మార్కెట్ నిపుణులు అంటున్నారు. దీనికి ఇటీవల డాలర్ పతనం కావడం కూడా కారణమని చెబుతున్నారు. చైనా సెంట్రల్ బ్యాంకు వరుసగా 15వ నెల కూడా పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేయడంతో డిమాండ్ బాగా పెరిగిందని అంటున్నారు. ఈ వారం వెలువడనున్న అమెరికా ఉద్యోగ, ద్రవ్యోల్బణ గణాంకాలు బంగారం, వెండి ధరలను ప్రభావితం చేస్తాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి. వెండి దాదాపు 5 శాతం పెరిగింది. ఎంసీఎక్స్‌లో కిలో వెండి మార్చి కాంట్రాక్ట్ రూ.11,000 పెరిగి రూ.2,61,745 పలికింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.2 వేలు పెరిగి రూ.1,57,540 పలికింది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ బంగారం రూ.5 వేల మార్కు దాటింది. అయితే దేశీయ కమోడిటీ మార్కెట్‌లో గందరగోళం నెలకొంది. సోమవారం మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసిఎక్స్)లో బులియన్ ట్రేడింగ్‌లో తీవ్ర ఒడిదొడుకులు కనిపించాయి. అయితే, వివిధ ఫైనాన్షియల్ వెబ్‌సైట్లు, డేటా ప్రొవైడర్లు చూపిస్తున్న ధరల్లో భారీ వ్యత్యాసాలు ఉండటంతో ఇన్వెస్టర్లు అయోమయానికి గురవుతున్నారు. ఒకే కమోడిటీకి వేర్వేరు ప్లాట్‌ఫామ్‌లపై భిన్నమైన ధరలు కనిపించడం ఈ గందరగోళానికి కారణమవుతోంది. ఉదయం ట్రేడింగ్‌లో వెండి ధర కిలోకు రూ. 2.50 లక్షల మార్కును దాటినట్లు చూపించాయి. అదే సమయంలో ఇతర విశ్వసనీయ డేటా సోర్స్‌లు గత ట్రేడింగ్ సెషన్ ముగింపు ధరను కిలోకు రూ. 2.29 లక్షలుగా పేర్కొన్నాయి. బంగారం ధర 10 గ్రాములకు రూ. 1.53 లక్షల నుంచి రూ. 1.55 లక్షల మధ్య ఉన్నట్లు వేర్వేరు వెబ్‌సైట్లు చూపిస్తున్నాయి.

## ఈక్విటీ సూచీలకు ఇన్వెస్టర్ల మద్దతు! లాభాల్లో ముగిసిన సెన్సెక్స్ నిఫ్టీ




**ముంబయి, ఫిబ్రవరి 9:** బెంచ్‌మార్క్ ఈక్విటీసూచీలు రెండోరోజు వరుసగా లాభాల్లోముగిసాయి. ఇండో యుఎస్‌ట్రేడ్ డీల్‌తోపాటు విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడులు పెరగడంతో మార్కెట్లు లాభాల్లోకి దూకాయి. దీనికితోడు ఇండో నేసియా భారత్‌ల మధ్య జరిగిన ఒప్పందాలు కూడా కీలకంగా మారాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 485.35 పాయింట్లుపెరిగి 84,065.75 పాయింట్లవద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ కూడా 173.60 పాయింట్లు పెరిగి 25,867.30 పాయింట్లవద్ద స్థిరపడింది. రెండుట్రేడింగ్‌లలోనేసెన్సెక్స్, నిఫ్టీలు 0.90శాతం,0.88శాతంచొప్పున పెరిగాయి.ఎస్‌బిఐ 7.63శాతం, శ్రీరామ్ ఫైనాన్స్6.03శాతం, టైటాన్ కంపెనీ 3.04శాతంచొప్పున పెరిగాయి. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్‌సూచీ కూడా 1.66శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 2.45శాతం చొప్పున పెరిగాయి.మార్కెట్లపరంగా 3110 షేర్లుపెరిగితే 1254 కంపెనీలు క్షీణించాయి. 173 కంపెనీలు స్థిరంగా కొనసాగాయి. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 90.74వద్ద కదలాడాయి. గోల్డ్ ఫ్యూచర్లు ఏప్రిల్ నాటికి 0.77శాతంపెరిగాయి.

### వాణిజ్యం

## భారతీయ భాషల్లో అత్యుత్తమ స్టార్టప్ 'సర్వమ్ ఎఐ'

**ముంబయి, ఫిబ్రవరి 9:** టెక్నాలజీ రంగంలో భారతీయ స్టార్టప్ సర్వమ్ ఏఐ సంస్థ, తాము అభివృద్ధి చేసిన కొన్ని ఏఐ మోడళ్లు భారతీయ భాషల విషయంలో గూగుల్ జెమిని, ఓపెన్‌ఏఐ చాట్‌జీపీటీ వంటి గ్లోబల్ దిగ్గజాలను మించి అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్నాయని ప్రకటించింది. ఈ మేరకు సర్వమ్ విజన్, బుల్ బుల్ 3 పేరుతో రెండు కొత్త ఏఐ మోడళ్లను




ఆవిష్కరించింది. సర్వమ్ విజన్ అనేది భారతీయ భాషల్లోని డాక్యుమెంట్లను చదివి, విశ్లేషించగల ఒక శక్తిమంతమైన ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిషన్ మోడల్. ఇది హిందీ, తెలుగు, తమిళం సహా 22 అధికారిక భాషల్లోని పత్రాలను అధిక కచ్చితత్వంతో అర్థం చేసుకోగలదని సంస్థ తెలిపింది.

బుల్ బుల్3 అనేది టెక్స్‌ను అత్యంత సహజమైన మానవ స్వరంలోకి మార్చే టెక్స్ట్‌టు స్పీచ్ మోడల్. ప్రస్తుతం ఉన్న గ్లోబల్ ఏఐ మోడళ్లు ఆంగ్ల భాషకే అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో, భారతీయ భాషల్లో వాటి పనితీరు తక్కువగా ఉంటోందని, ఆ లోటును భర్తీ చేయడానికే ఈ మోడళ్లను రూపొందించినట్లు సర్వమ్ ఏఐ సహ వ్యవస్థాపకులు డాక్టర్ వివేక్ రాఘవన్, డాక్టర్ ప్రత్యూష్ కుమార్ తెలిపారు.

స్వతంత్ర సర్వేలో సర్వమ్ ఎఐ 84.3 శాతం కచ్చితత్వం సాధించిందని పేర్కొన్నారు. టెలిఫోనీ ఆడియో నాణ్యతలో బుల్ బుల్ ఇతర పోటీ మోడళ్ల కన్నా మెరుగైన ఫలితాలు ఇచ్చిందని అధ్యయనంలో తేలిందన్నారు.

ఈ డాక్యుమెంట్ ఇంటెలిజెన్స్ ఏపీఐలు, విజన్ అనుభవాన్ని ఫిబ్రవరి చివరి వరకు ఉచితంగా అందిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది.

ప్రస్తుతం 11 భాషల్లో అందుబాటులో ఉన్న బుల్ బుల్‌ను త్వరలో 22 భాషలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## ఇకపై పిఎఫ్ యుపిఐ సాయంతో విత్‌డ్రా!




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) తన సేవలను మరింత వేగవంతం, సులభతరం చేస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 8 కోట్ల మంది పీఎఫ్ ఖాతాదారులకు ప్రయోజనం చేకూర్చేలా సరికొత్త మొబైల్ అప్లికేషన్‌ను తీసుకురానుంది. ఈ ఏడాది ఏప్రిల్ నాటికి అందుబాటులోకి రానున్న ఈ యాప్ ద్వారా, సభ్యులు తమ పీఎఫ్ ఖాతాలోని అర్హతగల మొత్తాన్ని యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా తక్షణమే విత్‌డ్రా చేసుకునే సౌకర్యం కలగనుంది. ఈపీఎఫ్ఓ 3.0 అప్‌గ్రేడ్‌లో భాగంగా ఈ కొత్త డిజిటల్ వ్యవస్థను ప్రవేశపెడుతున్నారు. ప్రస్తుతం పీఎఫ్ డబ్బుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే, ప్రక్రియ పూర్తి కావడానికి కొన్ని రోజులు పడుతోంది. కాగా, కొత్త ఆటోసెటిల్‌మెంట్ విధానంలో ఎలాంటి మానవ ప్రమేయం లేకుండా మూడు రోజుల్లోనే క్లెయిమ్‌లు పరిష్కారమై, డబ్బు నేరుగా బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. ఇప్పటికే ఈపీఎఫ్ఓ ఆటోసెటిల్‌మెంట్ పరిమితిని రూ.1 లక్ష నుంచి రూ.5 లక్షలకు పెంచింది. ఏటా 5 కోట్లకు పైగా క్లెయిమ్‌లను పరిష్కరించే ఈపీఎఫ్ఓపై భారాన్ని తగ్గించి, బ్యాంకుల తరహాలో వేగవంతమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ కొత్త యూపీఐ విత్‌డ్రా వ్యవస్థలో పలు కీలక ఫీచర్లు ఉండనున్నాయి. సభ్యులు తమ యూపీఐ పిన్ ఉపయోగించి, అర్హత ఉన్న నిధులను దాదాపు తక్షణమే తమ బ్యాంక్ ఖాతాకు బదిలీ చేసుకోవచ్చు. వివాహం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం వంటి అత్యవసరాలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రాథమికంగా ఒక్కో లావాదేవీకి గరిష్ఠంగా రూ.25 వేల వరకు విత్‌డ్రా చేసుకునే పరిమితిని ప్రతిపాదించారు. యాప్‌లో విత్‌డ్రాకు అందుబాటులో ఉన్న అర్హతగల బ్యాలెన్స్ స్పష్టంగా కనిపిస్తుంది. పదవీ విరమణ భద్రత కోసం మొత్తం బ్యాలెన్స్‌లో కనీసం 25 శాతం లాక్ చేసి ఉంచుతారు. ప్రస్తుతం కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ 100 డమ్మీ ఖాతాలతో ఈ యాప్‌పై ట్రయల్ రన్స్ నిర్వహిస్తోంది. ఏవైనా సాంకేతిక సమస్యలుంటే గుర్తించి, పరిష్కరించిన తర్వాతే దీన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ కొత్త యాప్ యూపీఐ విత్‌డ్రాయల్స్‌కు ప్రధాన వేదికగా మారినప్పటికీ, ఈపీఎఫ్ఓ యూనిఫైడ్ మెంబర్ పోర్టల్, ఉమాంగ్ యాప్ వంటి పాత ప్లాట్‌ఫామ్‌లు ఇతర సేవల కోసం యథావిధిగా పనిచేస్తాయని అధికారులు తెలిపారు.

## ఐటి కంపెనీలకు ఎఐ ఫీవర్!

### మూడు సెషన్లలోనే రూ.2.50 లక్షలకోట్లు ఆవిరి

**ముంబయి, ఫిబ్రవరి 9:** దేశీయ ఐటీ కంపెనీలైన ఇన్ఫోసిస్, విప్రో, టీసీఎస్ వంటి వాటి స్టాక్స్ భారీగా నష్టపోతున్నాయి. గత మూడు ట్రేడింగ్ సెషన్లలో ఈ ఐటీ స్టాక్స్ భారీగా పడడంతో నిఫ్టీ ఐటీ ఇండెక్స్ దాదాపు 8 శాతం మేర నష్టపోయింది. దీంతో ఇన్వెస్టర్ల సంపద మూడు రోజుల్లోనే ఏకంగా రూ. 2.50 లక్షల కోట్లు కరిగిపోయింది. భారతీయ ఐటీ స్టాక్స్‌లో భారీ అమ్మకాల ఒత్తిడి కనిపిస్తోంది. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ మూడు సెషన్లలోనే ఏకంగా 8 శాతం మేర పడిపోయింది. దీంతో ఈ మూడు రోజుల్లోనే ఇన్వెస్టర్లకు ఏకంగా రూ.2.50 లక్షల కోట్లు నష్టం వచ్చింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ఆటోమేషన్ కారణంగా సంప్రదాయ ఔసోర్సింగ్ మోడల్ దెబ్బతింటుందన్న భయాలతో ఇన్వెస్టర్లు ఐటీ కంపెనీల స్టాక్స్‌ను భారీగా విక్రయిస్తున్నారు. ఇన్ఫోసిస్, విప్రో వంటి షేర్లు వరుసగా నాలుగో సెషన్‌లోనూ నష్టపోగా, టీసీఎస్, హెచ్‌సీఎల్ వంటి షేర్లు స్వల్పంగా లాభపడ్డాయి. ప్రముఖ ఏఐ సంస్థ ఆంత్రోపిక్ కొత్త ఆటోమేషన్ టూల్స్ లాంచ్ చేసింది. తమ ఏఐ ప్లాట్ ఫారం ఇకపై ఎఐ మైగ్రేషన్‌ను కేవలం కొన్ని వారాల్లోనే పూర్తి చేస్తుందని ప్రకటించింది. ఈఆర్‌పీ అమలు అనేది ఏఐతో వచ్చే సమస్యలను అడ్డుకుంటుందని ఇప్పటి వరకు భావించడం, అదే సమయంలో ఆంత్రోపిక్ కొత్త టూల్స్ లాంచ్ చేయడంతో ఇన్వెస్టర్లలో ఆందోళన నెలకొంది. ఏఐ కారణంగా ఐటీ సర్వీసు కంపెనీల ఆదాయం 30-40 శాతం మేర తగ్గిపోతుందని పలాంటిర్ అంచనా వేశారు. కొత్త ఏఐ ప్రభావం యాప్ డెవలప్మెంట్, నిర్వహణ, టెస్టింగ్‌పై చూపుతుందన్నారు. ఆయా ప్రాంతాల్లో 30-50 శాతం ఉత్పాదకతపై ఈ ప్రభావం ఉంటుందని, 9-12 శాతం మేర ఐటీ సర్వీసెస్ రెవెన్యూ పూర్తిగా ఆగిపోతుందని అంచనా వేశారు. ప్రముఖ ఐటీ కంపెనీ విప్రో లిమిటెడ్ షేరు ధర వరుసగా నాలుగో సెషన్‌లోనూ నష్టాల్లో ముగిసింది. సోమవారం ఈ స్టాక్ 0.27 శాతం మేర తగ్గి రూ.230.10 వద్ద ముగిసింది. గత 5 సెషన్లలో ఈ స్టాక్ 7.48 శాతం మేర నష్టపోయింది. దేశీయ రెండో అతిపెద్ద ఐటీ కంపెనీగా ఉన్న ఇన్ఫోసిస్ షేరు మళ్లీ నష్టపోయింది. 0.67 శాతం నష్టంతో రూ.1497 వద్ద ముగిసింది. అయితే గత 5 సెషన్లలో ఈ స్టాక్ దాదాపు 11 శాతం పడిపోయింది. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేరు ధర గత 5 సెషన్లలో 7 శాతం మేర నష్టపోయింది. ఈరోజు స్వల్ప లాభాల్లో ముగిసింది. ఇక దేశంలోని అతిపెద్ద ఐటీ కంపెనీగా పేరుగాంచిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ షేరు గత 5 రోజుల్లో 8.40 శాతం మేర నష్టపోయింది. కానీ సోమవారం 0.32 శాతం లాభంతో రూ.2951 వద్ద స్థిరపడింది.




## రిలయన్స్‌నుంచి కొత్తగా స్మార్ట్ ఇన్వర్టర్లు!

**ముంబయి, ఫిబ్రవరి 9:** రిలయన్స్ సంస్థ ఏది చేసినా సెన్సేషనల్ గానే ఉంటుంది. ఇండియాలో సామాన్యుడి చెంతకు కూడా మొబైల్ ఫోన్లను తీసుకెళ్లిన ఘనత రిలయన్స్‌దే. ఆ తర్వాత రిలయన్స్ జియో పేరుతో నెట్ వర్క్ సేవలను ప్రారంభించిన జియో ముందుగా ఉచితం పేరుతో జనాల్లోకి వచ్చింది. ఆ తర్వాత క్రమంగా ధరలను పెంచుకుంటూ వెళ్లింది. నాణ్యమైన సేవలను అందిస్తున్న నెట్వర్క్ గా రిలయన్స్ దూసుకుపోతోంది. తాజాగా గృహ విద్యుత్ అవసరాల కోసం కొత్త ఉత్పత్తిని తీసుకొచ్చేందుకు రిలయన్స్ సిద్ధమవుతోంది. జియో స్మార్ట్ ఇన్వర్టర్ హోమ్ సిస్టం, సోలార్ ప్యానల్ సొల్యూషన్స్ పేరుతో కొత్తగా జియో ఇన్వర్టర్లు రాబోతున్నాయి. దేశంలోని అనేక ప్రాంతాల్లో విద్యుత్ కోతలు ఉంటున్న సంగతి తెలిసిందే. వేసవిలో కోతలు మరింత ఎక్కువవుతాయి. విద్యుత్ కోతలను ఎదుర్కొంటున్న వినియోగదారులే టార్గెట్ గా జియో ఇన్వర్టర్లను రిలయన్స్ తీసుకురాబోతోంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.